హడలెత్తించిన హర్మన్

- శతకంతో మెరిసిన కెప్టెన్
- ఇంగ్లండ్ మహిళలపై 13 పరుగుల తేడాతో గెలుపు
- సిరీస్ 2-1తో కైవసం

8

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 352 | విజయవాడ, బుధవారం 23 జులై 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 23 July 2025 | Rs

అటవీశాఖలో 100 పోస్టులకు నోటిఫికేషన్

- ఈ నెల 28 నుంచి దరఖాస్తులకు అవకాశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అటవీశాఖలో 100 పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపిపిఎస్‌సి) నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు కమిషన్ కార్యదర్శి రాజబాబు మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇందులో బ్యాక్‌లాగ్ పోస్టులు 30 ఉండగా, కొత్తగా 70 పోస్టులు ఉన్నాయి. అభ్యర్థులు ఈ నెల 28 నుంచి ఆగస్టు 17 వరకు పోస్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కమిషన్ కల్పించింది. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహిస్తున్న రోజే ఈ పోస్టులకు కూడా స్క్రీనింగ్ పరీక్ష సెప్టెంబరు 7న నిర్వహించనున్నట్లు వెల్లడించింది.

ఎస్ఐఆర్‌పై దద్దరిల్లిన పార్లమెంట్

వివరణ ఇవ్వాల్సిందేనని ప్రతిపక్షాల డిమాండ్ • ఉభయ సభల వాయిదా • పార్లమెంట్ ఆవరణలో ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాల నేతలు మంగళవారం పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేపట్టారు. సభా ప్రారంభానికి ముందు పార్లమెంట్ మకర ద్వారం వద్ద 'ఇండియా బ్లాక్' నేతలు ప్లకార్డులు చేబూని ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్ఐఆర్ వెనుక ప్రభుత్వ ఉద్దేశమేమిటో వివరించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎస్‌పి నేత అఖిలేష్ యాదవ్, సిపిఎం ఎంపిలు జాన్ బ్రిట్టాస్, రాధాకృష్ణన్, డిఎంకె నేతలు కనిమొళి, టిఆర్ బాలు, ఎ.రాజా, ఆర్‌జెడి ఎంపిలు మీసా భారతి, మనోజ్ కుమార్ ఝా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష ఎంపిలు మాట్లాడుతూ, బీహార్‌లో అధికారం కోసం కేంద్రంలోని బిజెపి సర్కార్ అనైతిక పద్ధతులను అనుసరిస్తోందని, అందుకే ఎస్ఐఆర్‌ను తీసుకువచ్చిందని విమర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం తెచ్చిన ఎస్ఐఆర్ సరైనదే అయితే, లోక్‌సభ ఎన్నికల ముందు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. దేశంలో నియంతృత్వ పాలన సాగుతోందన్నారు. బిజెపికి ఓటు వేసే వారిని ఈ ఓటర్ల జాబితాలో ఉంచి, వ్యతిరేకంగా ఉన్న వారిని జాబితా నుంచి తొలగించేందుకు ఈ కుట్ర అని విమర్శించారు. ఆధార్, ఇతర గుర్తింపు పత్రాలు చాలని సర్వోన్నత న్యాయ స్థానం చెప్పినా..ఎస్ఐఆర్ విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

అంతకు ముందు రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన 'ఇండియా బ్లాక్' నేతల సమావేశం జరిగింది. సభలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

పార్లమెంట్ ఎదుట ఆందోళన చేస్తున్న ప్రతిపక్ష పార్టీల సభ్యులు

ఉభయసభల్లోనూ గందరగోళ పరిస్థితులు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా రెండోరోజూ ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకు పోయాయి. బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ మంగళవారం లోక్‌సభలో, రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపిలు ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ సింగ్ సభ్యుల డిమాండ్‌ను అంగీకరించకపోవడంతో వారు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఉభయ సభల్లో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతిపక్షాల సభ్యుల ఆందోళనతో ఉభయ సభలు తొలుత మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. ఆ తరువాత ఉభయసభలు తిరిగి ప్రారంభమైనప్పటికీ పరిస్థితుల్లో మార్పు రాలేదు. దాంతో తిరిగి మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడ్డాయి. మళ్లీ ప్రారంభమైన సభల్లోనూ ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో ఉభయసభలను బుధవారానికి వాయిదా పడ్డాయి.తొలుత లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా సభను ప్రారంభించారు. ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించగా, ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల్లోంచి లేని, ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేపట్టారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రారంభమైన 3 నిమిషాలకే మధ్యాహ్నం 12 గంటల వరకు సభ వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్షాల ఆందోళన కొనసాగడంతో మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. అనంతరం ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్షాలు ఆందోళనలను కొనసాగించడంతో సభ ఐదు నిమిషాల్లోనే బుధవారానికి వాయిదా పడింది. ఇటు రాజ్యసభలోనూ అదే సీనూ నెలకొంది. దీంతో ఉభయ సభలు బుధవారానికి వాయిదా పడ్డాయి.

గాజాలో మారణహోమం ఆగాల్సిందే

- ఇజ్రాయిల్ చర్యలు ఆమోదయోగ్యం కావు
- 28 దేశాల సంయుక్త ప్రకటన

గాజా : గాజాపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఆపాల్సిందేనని బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్, యూరోపియన్ యూనియన్ సహా 28 దేశాలు స్పష్టం చేశాయి. తాగునీరు, ఆహారం కోసం సహాయ కేంద్రాల వద్ద బారులు తీరిన చిన్నారులు సహా అమాయక ప్రజలను అమానుషంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు అవి ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. గాజాలోని ప్రజలకు అత్యవసర మానవతా సాయాన్ని అందించేందుకు ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ నిరాకరించడం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నాయి. సంయుక్త ప్రకటనపై సంతకాలు చేసిన దేశాలలో బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్, ఆస్ట్రేలియా, ఇటలీ, కెనడా, స్పెయిన్, స్వీడన్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, ఆస్ట్రియా, బెల్జియం, సైప్రస్, డెన్మార్క్, ఎస్టోనియా, ఫిన్లాండ్, గ్రీస్, ఐస్లాండ్, ఐర్లాండ్, లాట్వియా, లిథువేనియా, లగ్జంబర్గ్, మాల్టా, నార్వే, పోలాండ్, పోర్చుగల్, స్లొవేనియా విదేశాంగ మంత్రులు ఉన్నారు. ఇటీవలి కాలంలో సాయం కోసం వేచి ఉన్న 800 మంది పాలస్తీనియన్లు ఇజ్రాయిల్ దాడులలో ప్రాణాలు కోల్పోవడం భయానకంగా ఉన్నదని వారు వ్యాఖ్యానించారు. 'బాధితులకు సాయం అందించే పేరిట ఇజ్రాయిల్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం చాలా ప్రమాదకరమైనది. ఇది అస్థిరతను పెంచుతోంది. ప్రజల గౌరవాన్ని హరిస్తోంది. ప్రజలకు అత్యవసర మానవతా సాయం అందకుండా నిరోధించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇజ్రాయిల్ అంతర్జాతీయ మానవతా చట్టాలను గౌరవించి వాటికి అనుగుణంగా వ్యవహరించాలి' అని ఆ ప్రకటన కోరింది. సంయుక్త ప్రకటనపై జర్మనీ సంతకం చేయకపోవడం గమనార్హం. గాజాలో మానవతాసాయాన్ని అనుమతించాలని ఇజ్రాయిల్‌ను కోరామని, కాల్పుల విరమణకు, మధ్య ప్రాచ్యంలో శాంతి స్థాపన కోసం రాజకీయ పరిష్కారానికి తాము మద్దతు ఇస్తామని జర్మనీ విదేశాంగ మంత్రి జొహాన్ వాడేఫల్ చెప్పారు.

శాటిలైట్ సర్వేతో సాగు వివరాలు

- రీ సర్వే అనంతరం వ్యవసాయ రికార్డుల నవీకరణ
- ఆగస్టు 20కి పొగాకు కొనుగోళ్లు పూర్తి
- వ్యవసాయ శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఏ సర్వే నంబరు భూమిలో ఏ పంటలు పండిస్తున్నారనే వివరాలు శాటిలైట్ సర్వేతో సేకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో వ్యవసాయ శాఖపై మంగళవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. పంటల ప్రణాళిక, ఉత్పత్తులకు విలువ జోడింపు, రైతులకు సహకారం అందించేందుకు ఏఐ చాట్ బోట్ వినియోగం తదితర అంశాలపై ఈ సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం భలభద్రాపురంలో చేపట్టిన శాటిలైట్ సర్వేతో సమగ్ర సమాచారం వెల్లడైందన్నారు. రీ సర్వే అనంతరం రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన చేసి వ్యవసాయ రికార్డులు నవీకరించాలని ఆదేశించారు. 'ఇ-పంట'తో అర్హులను గుర్తించాలని, రాష్ట్రంలో ప్రతి రైతుకు 'అన్నదాతా..సుఖీభవ' పథకంలో ఆర్థిక సాయం అందాలని సిఎం సూచించారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు, త్వరలో సాగునీటి సంఘాలతో వర్చువల్ సమావేశం సైతం నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల వినియోగం అవసరానికి మించి జరుగుతోందని, ఈ కారణంతో భూ సారం తగ్గిపోతోందని సిఎం అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రకృతి సేద్యం దిశగా రైతులను ప్రోత్సహించాలన్నారు. ఆర్గానిక్, బయోఫెర్టిలైజర్ల వినియోగంపై అవగాహన పెంచాలని కోరారు. ఇంటిగ్రెటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్ విధానం అమల్లోకి తీసుకురావాలని సూచించారు. క్యాన్సర్ కారక కలుపు మందులపై రైతులకు

అవగాహన కల్పిచడంతోపాటు కేసులు అధికంగా ఉన్న చోట్ల గుర్తించాలని సూచించారు. ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇస్తే అధిక డిమాండ్ ఉంటుందన్నారు. ఇందుకు టాటా సంస్థతో త్వరలో ఒప్పందం చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు. దేశీయంగా డిమాండ్ లేని ఉత్పత్తులను సర్టిఫికేషన్‌తో విదేశాలకు ఎగుమతి చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు

ఆగస్టు 20లోగా హెచ్‌డి బర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి

హెచ్‌డి బర్లీ పొగాకు కొనుగోళ్ల ప్రక్రియ ఆగస్టు 20వ తేదీ నాటికి పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మార్క్‌ఫెడ్ నుంచి రెండు విడతల్లో బకాయిలు చెల్లించాలన్నారు. రైతుల నుంచి పంటలను కొనుగోళ్లు జరపని సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 16.17 లక్షల హెక్టార్లలో ప్రస్తుతం సూక్ష్మ సేద్యం జరుగుతుందని, దీనిని మరింత విస్తరించాలన్నారు. గుంటూరు ప్రాంతానికి సాగర్ కుడి కాల్వ నుంచి సాగునీరందించాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించే ఆక్వా రైతులకే సబ్సిడీ విద్యుత్ అందించే అంశాన్ని పరిశీలించాలన్నారు.

అభిమాన యోధకు అశేష జన నీరాజనం

కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ విఎస్ అచ్యుతానందన్ భౌతికకాయాన్ని తిరువనంతపురం నుంచి అలప్పుజకు తరలిస్తున్న సమయంలో దారి పొడువునా ప్రజానీకం లక్షలాదిగా తరలివచ్చి తమ ప్రియతమ నేతకు అశృనయనాలతో ఘన నివాళులర్పించారు. . వార్త 7వ పేజీలో

ఉప రాష్ట్రపతి ధన్‌ఖర్ రాజీనామా ఆమోదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా ఆమోదం పొందింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. జగదీప్ ధన్‌ఖర్ రాజీనామాకు మంగళవారం ఆమోదం తెలిపినట్లు రాష్ట్రపతి కార్యాలయం హోంమంత్రిత్వశాఖకు తెలిపింది. ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖర్ దేశానికి సేవలు అందించారన్నారు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. హరివంశ్ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపింది. సోమవారం సాయంత్రం జగదీప్ ధన్‌ఖర్ ఉప రాష్ట్రపతిగా రాజీనామా చేసిన నేపథ్యంలో ఆయన రాష్ట్రపతిని కలవడం చర్చనీయాంశంగా మారింది. రాజ్యసభలో మంగళవారం ఉదయం హరివంశ్ సభకు అధ్యక్షత వహించారు. వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ కార్యకలాపాలు మొత్తం డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ చూసుకోనున్నారు.

జిల్లాలు, మండలాల పేర్లు మార్పులు

- జిల్లాల సరిహద్దులపై అధ్యయనం
- మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పరిపాలనా సౌలభ్యంతో ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వస్తున్న నేపథ్యంలో జిల్లాలు, మండలాల పేర్లు మార్పులు చేయడంతోపాటు జిల్లా, రెవెన్యూ డివిజన్ సరిహద్దులు సవరించేందుకు వీలుగా అధ్యయనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జిఓ ఆర్‌టి నెంబరు 1378ని మంగళవారం విడుదల చేసింది. ఈ ప్రక్రియ ముందుకు సాగేందుకు వీలుగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో ఏడుగురు మంత్రులను సభ్యులుగా నియమించింది. మంత్రుల్లో అనగాని సత్యప్రసాద్, పొంగూరు నారాయణ, వంగలపూడి అనిత, బిసి జనార్ధన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ ఉన్నారు. కన్వీనరుగా రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని పేర్కొంది. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండలాల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని మంత్రివర్గ ఉపసంఘానికి ప్రభుత్వం సూచించింది. మంత్రి వర్గ ఉపసంఘం అధ్యయనం తర్వాత ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంది. ఎప్పటిలోగా నివేదిక ఇవ్వాలనే విషయం జిఓలో ఎక్కడా పేర్కొనలేదు.

పవన్ వ్యాఖ్యలపై పిటిషన్‌కు నెంబర్

- రిజిస్ట్రీకి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

వారాహి యాత్ర సమయంలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్.. వలంటీర్లపై వ్యాఖ్యల కేసులో పాసిక్యూషన్ ఉపసంహరణకు గుంటూరు కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌కు హైకోర్టు నెంబర్ కేటాయించింది. క్రిమినల్ రివిజన్ పిటిషన్‌కు నెంబర్ కేటాయించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. వారాహి యాత్రలో పవన్‌కల్యాణ్.. వలంటీర్లు సేకరించిన సమాచారం అసాంఘిక శక్తుల చేతుల్లోకి వెళుతోందని, మహిళల కిడ్నాప్ అవుతున్నారని చెప్పారు. దీనిపై గతంలోని వైసిపి ప్రభుత్వం ఐపిసి సెక్షన్ 499, 500 కింద గుంటూరు కోర్టులో పవన్‌కల్యాణ్‌పై క్రిమినల్ కేసు దాఖలు చేసింది. ఐదుగురు వలంటీర్లు న్యాయాధికారి ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. టిడిపి ప్రభుత్వం రావడంతో పవన్‌కల్యాణ్‌పై ప్రాసిక్యూషన్ ఉపసంహరణకు అనుమతించాలని అదే గుంటూరు కోర్టులో పిటిషన్ వేశారు. ఇందుకు కింది కోర్టు అనుమతినిస్తూ గత నవంబర్‌లో ఉత్తర్వులిచ్చింది. దీనిని సవాల్ చేస్తూ సరళ సహా నలుగురు హైకోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనికి రిజిస్ట్రీ నెంబర్ కేటాయింపు ఇవ్వకపోవడంపై వాదనలు జరిగాయి. నెంబర్ కేటాయించాలని రిజిస్ట్రీకి న్యాయమూర్తి ఆదేశించారు.

'నెల్లూరు కుబేర'లో బ్యాంకు సిబ్బంది హస్తం?

వందల కోట్ల రూపాయలకు చేరిన స్కామ్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'నెల్లూరు కుబేర' స్కామ్‌లో దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బ్యాంకు సిబ్బంది పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుబేర సినిమా తరహాలో యాక్సిస్ బ్యాంకు కేంద్రంగా చోటుచేసుకున్న ఈ కుంభకోణం లో 20 నుండి 30 కోట్ల రూపాయలను అమాయకులను మోసం చేసి కాజేసి ఉంటారని తొలుత భావించారు. ఇప్పుడు ఆ మొత్తం వందల కోట్ల రూపాయలకు చేరి ఉంటుందని భావిస్తున్నారు. మంగళవారం బ్యాంకు వద్దకు వచ్చిన బాధితులు సిబ్బందిని నిలదీశారు. బాధితుల ప్రశ్నలకు సిబ్బంది స్పష్టమైన సమాధానాలు ఇవ్వలేకపోవడంతో వారిపాత్రపై అనుమానాలు బలపడుతున్నాయి. నెల్లూరు యాక్సిస్‌బ్యాంకులో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ వ్యవహారాన్ని మూడు రోజుల క్రితం ప్రజాశక్తి వెలుగులోకి తీసుకువచ్చిన తరువాత కలకలం రేగింది. ఏడు నెలల క్రితమే ఫిర్యాదు అందినా స్పందిచని పోలీస్ యంత్రాంగం కదిలింది. నెల్లూరుజిల్లాకే స్కామ్ బాధితులు పరిమితమై ఉంటారని తొలుత భావించగా, పోలీస్ విచారణలో ఇప్పుడు రాష్ట్రంతో పాటు, పొరుగు రాష్ట్రాల్లోనూ బాధితులున్నారని తెలుతోంది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై సిట్‌తో విచారణ జరిపించాలన్న డిమాండ్ వ్యక్తమవుతోంది.

నిందితుల వద్దకే పొమ్మనారా...?

తమకు సంబంధం లేకుండానే తమ పేరుతో అప్పులు తీసుకుంటున్నారన్న విషయాన్ని గుర్తించిన బాధితులు పలువురు కొన్ని నెలల క్రితమే బ్యాంకు అధికారుల దృష్టికి దానిని తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించాల్సిన బ్యాంకు అధికారులు దానికి భిన్నంగా వ్యవహరించారని బాధితులు చెబుతున్నారు. కేసులో నిందితులుగా ఉన్న వ్యక్తుల దగ్గరకే వెళ్లి మాట్లాడుకోవాలని చెప్పారని అంటున్నారు. ఇదే విషయమై మంగళవారం బాధితులు బ్యాంకు సిబ్బందిని నిలదీశారు. 'మీ కేమి సంబంధం లేకపోతే వారి దగ్గరకు ఎందుకు వెళ్లమన్నారు' అంటూ వారు వేసిన ప్రశ్నలకు బ్యాంకు మేనేజర్‌తో సహా సిబ్బంది సూటిగా సమాధానం ఇవ్వలేపోయారు. ఈ కేసులో కీలక నిందితుడిగా భావిస్తున్న వాసుదేవ నాయుడును కలిసి మాట్లాడుకోవాలని బ్యాంకు సిబ్బంది గతంలో చెప్పారని బాధితులు అంటున్నారు. శ్రీనివాస్ అనే బాధితుడు తన భార్య సాఫ్ట్ వేర్ ఉద్యోగి కాదని ఆమె పేరుతో రుణాలు ఇయ్యవద్దని వేడుకోగా, అన్ని విషయాలు 'వారి'తోనే మాట్లాడుకోవాలని బ్యాంకు సిబ్బంది అన్నట్లు చెబుతున్నారు. ఈ విషయమై మంగళవారం నిలదీయగా బ్యాంకు సిబ్బంది మౌనం వహించారు. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే బ్యాంకు మేనేజర్ ఏడు నెలల క్రితం ఇచ్చిన ఫిర్యాదులో వాసుదేవనాయుడు పేరే కీలకంగా ఉంది. దీంతో నిందితులకు, బ్యాంకు సిబ్బందికి మధ్య ఏదైనా వివాదం వచ్చో, లేదా భవిష్యత్‌లో ఎప్పటికైనా ఈ వ్యవహారం వెలుగులోకి రాకతప్పదనో ఫిర్యాదు ఇచ్చి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఏటా జరిగే బ్యాంకు అంతర్గత ఆడిట్‌లోనూ వందల కోట్ల రూపాయల ఈ స్కామ్‌ను గుర్తించక పోవడం కూడా చర్చనీయాంశంగా మారింది. బ్యాంకు సిబ్బందని నిలదీసిన బాధితులు అదనపు ఎస్‌పి సౌజన్యను కూడా మంగళవారం కలిశారు. తమ గోడు వినిపించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని విచారించిన ఆమె విస్మయాన్ని వ్యక్తం చేశారు.

ఏడేళ్ల నుండి.... భారీ వ్యవస్థ ఏర్పాటు

బాధితులు చెబుతున్న సమాచారం ప్రకారం ఈ స్కామ్ కనీసం ఏడు సంవత్సరాల నుండి సాగుతోంది. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న జాలే వాసుదేవనాయుడు ఆయన బృందం ఒక పథకం ప్రకారం ఈ మోసానికి మిగతా 7లో

బ్యాంకు వద్ద ఆందోళన చేస్తున్న బాధితులు

రైతులకు ఒరిగేదేమీ లేదు

- ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మామిడి సీజన్ ముగింపు దశలో కేంద్ర ప్రభుత్వం కిలోకు రూ.14 చెల్లించి కొనేందుకు ముందుకు వచ్చినంత మాత్రాన రైతులకు ప్రయోజనం ఉండదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పేర్కొంది. మామిడి రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని, మామిడి గుజ్జు పరిశ్రమ యాజమాన్యాలు సిండికేట్‌గా ఏర్పడి రైతులను మోసం చేసినా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయాయని సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రైతు సేవా కేంద్రాల్లో ఉన్న సమాచారం ఆధారంగా రైతులు పండించిన మామిడి పంటకు ప్రభుత్వం ప్రకటించిన ధర అమలు చేయాలని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

త్వరలో 1,264 మంది మిడ్‌వైవ్స్ నియామకం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో సహజ ప్రసవాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాస్పత్రుల్లో త్వరలోనే ప్రసూతి సహాయకులు (మిడ్‌వైవ్స్)ను నియమించేందుకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఆ శాఖ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. తొలి విడతలో..ఏడాదికి 600 నుంచి 6 వేలకు పైగా ప్రసవాలు జరుగుతున్న 86 ప్రభుత్వాస్పత్రుల్లో 1,264 మంది మిడ్‌వైవ్స్‌ని నియమిస్తారని పేర్కొంది. ప్రస్తుతం స్టాఫ్ నర్సులే ఈ సేవలను అందిస్తున్నారని తెలిపింది.

వీరికి వివిధ అంశాలపై తగిన పరిజ్ఞానం, శిక్షణ కొరవడడంతో సిజేరియన్ ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నాయని వెల్లడించింది. ఈ లోటును తీర్చేందుకు ఎంపిక చేసిన స్టాఫ్ నర్సులకు 18 నెలల పాటు సంబంధిత అంశాలపై సమగ్ర శిక్షణ అందించేందుకు ప్రత్యేక పథకాన్ని కూడా రూపొందించినట్లు తెలిపింది.

సీజన్ తర్వాత ధర పెంపు మోసమే

- వైసిపి రైతు విభాగం
- అధ్యక్షులు ఎంవిఎస్ నాగిరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సీజన్ ముగిసిన తరువాత మామిడి కాయలు కిలో రూ.14.90కు కొనుగోలు చేసేందుకు కేంద్రం నుంచి అనుమతి తెచ్చుకోవడం రైతులను మోసం చేయడమేనని వైసిపి రైతు విభాగం అధ్యక్షులు ఎంవిఎస్ నాగిరెడ్డి తెలిపారు. సీజన్ మొదట్లోనే కర్ణాటక కిలో రూ.16 చొప్పున కొనుగోలు చేసేందుకు కేంద్రాన్ని ఒప్పించి జూన్ 12వ తేదీనే లేఖ తెచ్చుకుందని పేర్కొన్నారు. పంటలేనప్పుడు అరకొరసాయం ఎవరికి చేస్తారని ప్రశ్నించారు. ఇలాంటి ప్రకటనలు రాజకీయ లబ్ధి కోసం తప్ప మరొకటి కాదని తెలిపారు.

'అచ్చెన్న' వ్యాఖ్యలు హాస్యాస్పదం

- వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహాశక్తి పథకంపై వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అచ్చెన్న వ్యాఖ్యలు చూస్తుంటే మహాశక్తి పథకంపై కూటమి ప్రభుత్వం ఇక చేతులెత్తేసినట్లేనన్నారు. సూపర్ సిక్స్‌లో ఒక సిక్స్‌కు పంగనామాలు పెట్టినట్లే ఆయన వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. మంచి ప్రభుత్వం అని చెప్పుకునే కూటమి ప్రభుత్వానికి నిజంగా సిగ్గుచేటన్నారు. సూపర్ సిక్స్ ఎక్కడ అని అడిగితే నాలుక మందం అని అంటున్నారని, తాజాగా మహాశక్తి అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని అచ్చెన్న అంటున్నారని, డబ్బు ఎక్కడ నుంచి తేవాలో తెలియకుండానే ఎన్నికల్లో హామీలిచ్చారా? అని షర్మిల ప్రశ్నించారు.

మచ్చలేని మహానాయకుడు

- అచ్యుతానందన్‌కు నివాళిలో వి.శ్రీనివాసరావు
- యువతకు ఆయన ఆదర్శం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం వ్యవస్థాపకుల్లో ఒకరైన వి.ఎస్.అచ్యుతానందన్ మచ్చలేని రాజకీయ ఆణిముత్యమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. అచ్యుతానందన్ సంతాపసభ మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. విఎస్ చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఒక నిముషం మౌనం పాటించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎనిమిది దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో విఎస్ మచ్చలేని, ఆదర్శ రాజకీయ నాయకుడని అన్నారు. 1964లో సిపిఎం ఏర్పడిన సమయంలో ఉన్న 32 మంది నాయకుల్లో అచ్యుతానందన్ ఒకరని, అందరూ చనిపోగా ఆయనే చివరి వారని తెలిపారు. ఇప్పుడు పార్టీ బాధ్యత కొత్తతరంపై పడిందని, విఎస్ స్ఫూర్తితో ఆ బాధ్యతను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. 17 సం॥ల యువకుడిగా ఉన్న సమయంలో పున్నప్రాయలార్ పోరాటంలో పాల్గొని పోలీసు నిర్బంధాన్ని ఎదుర్కొన్నారని తెలిపారు. పోరాట నాయకుడిగా, ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనేతగా అన్ని రకాల బాధ్యతలను నీతి నిజాయితీతో నిర్వహించారని, నిరాడంబర జీవితం గడిపారని వివరించారు. యువతకు ఆయన స్ఫూర్తి అని అన్నారు. సిపిఎం పూర్వ రాష్ట్ర కార్యదర్శి పి.మధు మాట్లాడుతూ జమిందారీ వ్యతిరేక పోరాటాల్లో అచ్యుతానందన్ చురుగ్గా పాల్గొన్నారని అన్నారు. ప్రజలకోసం పరిపాలన చేసి చూపించారని చెప్పారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ అచ్యుతానందన్ రాజకీయాల్లో అత్యున్నత విలువలను నిలబెట్టారని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు కావాలని పోరాడిన వారిలో అగ్రగణ్యులని వివరించారు.

సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ దేశంలోనే కేరళను మోడల్‌గా తీర్చిదిద్దడంలో విఎస్ కీలక పాత్ర పోషించారన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు మాట్లాడుతూ ప్రజాజీవితంలో అచ్యుతానందన్ ఇఎంఎస్ నంబూద్రీపాద్ వారసత్వాన్ని కేరళలో నిలబెట్టారని తెలిపారు. సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు జె.జయరాం అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, బి.తులసీదాస్, కె.సుబ్బరావమ్మ, వి.వెంకటేశ్వర్లు, ఎ.వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలోని సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో అచ్యుతానందన్‌కు నివాళులర్పిస్తూ...

గరిష్టస్థాయికి చేరువలో శ్రీశైలం జలాశయం

- ఒక గేటు ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు , గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. మంగళవారం ఒక గేటు ఎత్తి దిగువ నాగార్జునసాగర్‌కు నీటిని విడుదల చేశారు. సాయంత్రం ఆరు గంటల సమయానికి ఎగువ జూరాల నుంచి 49,212 క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 39,411 కలిపి 88,623 క్యూసెక్కులు శ్రీశైలం జలశయానికి చేరుతున్నాయి. నీటి ప్రవాహం తక్కువగా ఉన్నా నీటి నిల్వను బట్టి గరిష్ట స్థాయి చేరువలో ఉండడంతో ఒక గేటును ఎత్తారు. శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి పోతిరెడ్డిపాడుకు 20,000 క్యూసెక్కులు, హంద్రీనీవా సుజల స్రవంతికి 1,013 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి 957 క్యూసెక్కులను విడుదల చేశారు. శ్రీశైలం జలాశ నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 883.70 అడుగులకు చేరింది. నీటి నిలువ సామర్థ్యం 201 టిఎంసిలకు 208.2841 టిఎంసిలుగా నమోదైంది. రెండు విద్యుత్తు కేంద్రాల నుంచి నాగార్జునసాగర్‌కు 67,185 క్యూసెక్కులు, ఒక గేటు ద్వారా 27,478 క్యూసెక్కులను కలిపి మొత్తం 94,663 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

శ్రీశైలం ఒక గేటు ద్వారా విడుదలవుతున్న నీరు

ప్రకాశం బ్యారేజీ 25 గేట్లు ఎత్తివేత

ప్రకాశం బ్యారేజీకి 22 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా.. దాదాపు మూడు వేల క్యూసెక్కులు పంట కాల్వలకు, 19 వేల క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. 25 గేట్లను అడుగు మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. పూర్తి స్థాయి నీటి నిల్వ 3.07 టిఎంసిలు దాటి ప్రవాహం వస్తుండడంతో వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయం గరిష్ట నీటి మట్టం 590 అడుగులు కాగా మంగళవారం రాత్రి ఎనిమిది గంటలకు 570 అడుగులకు చేరింది. గరిష్ట నీటి నిల్వ 312 టిఎంసిలు కాగా ప్రస్తుతం 255.31 టిఎంసిల నీటి నిల్వ ఉంది. పులిచింతలకు 23,340 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది.

వాటర్ సప్లై కార్పొరేషన్ ఏర్పాటు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జల్ జీవన్ మిషన్ (జెజెఎం) ఆధ్వర్యాన పూర్తి చేయాల్సిన తాగునీటి పనుల కోసం 'ఆంధ్రప్రదేశ్ జల్ జీవన్ వాటర్ సప్లయ్ కార్పొరేషన్' (ఎపిజెజెడబ్ల్యుఎస్‌సి)ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డుకు ఛైర్మన్‌గా పిఆర్అండ్ఆర్‌డి ముఖ్యకార్యదర్శి, వైస్ ఛైర్మన్‌గా, కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్లుగా ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఎన్‌సి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి, జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శి, పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి, అటవీశాఖ ముఖ్యకార్యదర్శి, రోడ్లు, భవనాలశాఖ ముఖ్యకార్యదర్శులు ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్పొరేషన్‌కు 23 పోస్టులను మంజూరు చేయగా, 10 పోస్టులు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన, ఇతర పోస్టుల్లో డిప్యూటేషన్‌లపై సిబ్బందిని భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. జెజెఎంలో పూర్తి చేయాల్సిన పనులు రూ.23,130.19 కోట్లు ఉండగా, కేంద్రం వాటా రూ.10,647.71 కోట్లు, రాష్ట్రం వాటా రూ.12,482.48 కోట్లుగా ఉందన్నారు. రాష్ట్రం అందించాల్సిన నిధులకు సంబంధించి బ్యాంకుల నుంచి రూ.10 వేలకోట్లు రుణాన్ని ఈ కార్పొరేషన్ ఆధ్వర్యాన సమీకరించనున్నారు. మిగిలిన రూ.2,500 కోట్లను బడ్జెట్ నుంచి కేటాయించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పరిశ్రమల పేరుతో మోసం చేయొద్దు

- భూములు ఇవ్వడానికి రైతులు సిద్ధంగా లేరు : కె ప్రభాకర్ రెడ్డి
- గుడ్లూరు, ఉలవపాడు మండలాల్లో పర్యటన

ప్రజాశక్తి- గుడ్లూరు రూరల్, ఉలవపాడు (నెల్లూరు జిల్లా)

పరిశ్రమల పేరుతో రైతులను, ప్రజలను మోసం చేయొద్దని, ఎవరూ తమ భూములు, ఇళ్లు ఇవ్వడానికి సిద్ధంగా లేరని ఎపి రైతు సంఘం నాయకులు తేల్చి చెప్పారు. బలవంతపు భూసేకరణను నిరసిస్తూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో గుడ్లూరు మండలం రావూరు, చేవూరు, ఉలవపాడు మండలం కరేడు ప్రాంతాల్లో మంగళవారం ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తదితరులు పర్యటించారు. ఈ సందర్భంగా రావూరు రామాలయం వద్ద జరిగిన సభలోనూ, విలేకర్ల సమావేశంలోనూ కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. అభివృద్ధి ముసుగులో రాష్ట్రంలో పెద్ద ఎత్తున భూ దోపిడీ జరుగుతోందని తెలిపారు. అందులో భాగంగానే రావూరులో కూడా భూములను లాక్కోవాలని చూస్తున్నారని వివరించారు. రైతుల భూములను కారు చౌకగా, బలవంతంగా లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడాన్ని తాము సహించబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమ భూములు ఇవ్వబోమని రావూరు గ్రామస్తులు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారని, అయినా, ప్రభుత్వం భూములు ఇవ్వాల్సిందేనంటూ వారిపై తీవ్ర ఒత్తిడి చేయడం తగదన్నారు. ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే కరేడు రైతులు, ప్రజలు జాతీయ రహదారిని దిగ్బంధం చేసిన రీతిలోనే రావూరు రైతులు కూడా పెద్ద ఎత్తున పోరాడుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రావూరు గ్రామంలో బలవంతపు భూసేకరణ వెంటనే ఆపేయాలని, ఇచ్చిన నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మా పంట భూములను, ఇళ్లను ఇవ్వబోమని కరేడు, రావూరు, చేవూరు రైతులు, ప్రజలు ఏకపక్షంగా చెప్తున్నారని తెలిపారు. ఈ దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే భూ సేకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భూ సేకరణ వ్యతిరేకంగా రైతులు న్యాయ పోరాటంతోపాటు ప్రజా పోరాటానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు పేరుతో నెల్లూరు జిల్లాలో 50 వేల ఎకరాలను ప్రభుత్వం తీసుకొని కార్పొరేట్లకు కట్టబెట్టిందని తెలిపారు. వీటిలో పది వేల ఎకరాల్లోపే పరిశ్రమలు వచ్చాయని, మిగతా 40 వేల ఎకరాలు కార్పొరేట్లు బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నారని, రుణాలను తీర్చకుండా ఎగ్గొట్టారని వివరించారు. రాష్ట్రంలో భూసేకరణ జరిగిన ప్రాంతాలను పరిశీలిస్తే, ఎక్కడా పరిశ్రమలు లేవని, ఎవరికీ ఉద్యోగాలు రాలేదని తెలిపారు. రావూరులో జరిగిన సభకు సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరి మాల్యాద్రి తదితరులు మాట్లాడారు.

రావూరులో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి

వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న సంచాలకులు భార్గవి, అభిప్రాయాన్ని తెలియజేస్తున్న అప్పలనర్స

వంద శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం

- ఆదివాసీ, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు స్పష్టీకరణ
- పాడేరులో జిఒ 3పై అభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి - పాడేరు టౌన్ (అల్లూరి జిల్లా)

షెడ్యూల్డ్ ఏరియాలో ఆదివాసీలకు శత శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాల్సిందేనని ఆదివాసీ గిరిజన సంఘం, జెఎసి, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు. జిఒ 3 రిజర్వేషన్‌పై అభిప్రాయాలు, సూచనలు, సలహాలపై మంగళవారం అల్లూరి జిల్లా పాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యాన వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆ శాఖ సంచాలకులు భార్గవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా జడ్‌పి ఛైర్‌పర్సన్ జె.సుభద్ర, ఎమ్మెల్సీ రవిబాబు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కిల్లో సురేంద్ర, పి.అప్పలనర్స, వివిధ సంఘాల నాయకులు చెండా ఏలియా, పలాసి కృష్ణారావు, రామారావుదొర, శ్రీనివాస్ పడాల్, శేషాద్రి, మాణిక్యం తదితరులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. సుప్రీంకోర్టు రద్దు చేసిన జిఒ 3కి ప్రత్యామ్నాయంగా శత శాతం రిజర్వేషన్ కోసం పలు సూచనలు చేశారు. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం జిఒ 3కి ప్రత్యామ్నాయంగా పార్లమెంటులో చట్టం చేసేందుకు ఒత్తిడి తేవాలన్నారు. జిఒ 3పై గత ప్రభుత్వం సుప్రీం కోర్టులో సరైన వాదన వినిపించకపోవడం వల్లే అది రద్దయిందని గిరిజన సంఘం నేతలు చెప్పారు. ఏజెన్సీలో గిరిజన హక్కులకు భంగం కలిగినప్పుడు న్యాయస్థానాల్లో ప్రభుత్వమే వారి తరపున పోరాడాలని కోరారు. ఆదివాసీలకు నూరు శాతం రిజర్వేషన్ అమలు సాధ్యమేనని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పి.అప్పలనర్స తెలిపారు. ఏజెన్సీలో విద్యనందించేందుకు ఆదివాసీ తెగల భాష తెలిసిన స్థానిక ఆదివాసీలతో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. నూరు శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు పోరాటం తప్పదని స్పష్టం చేశారు. ఐదో షెడ్యూల్ క్లాజ్ 2 ప్రకారం ఆదివాసీలకు వంద శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పనకు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు కోల్పోతే అసాంఘిక కార్యకలాపాలవైపు ఆకర్షితులయ్యే ప్రమాదం ఉందని, ఆగస్టు 9వ తేదీ నాటికి రిజర్వేషన్‌పై ప్రకటన చేయాలని, మెగా డిఎస్‌సిలో పేర్కొన్న ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులను మినహాయించి ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.

జిఒ 3పై అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తా : డైరెక్టర్ భార్గవి

జిఒ 3పై గిరిజనుల అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎస్.భార్గవి తెలిపారు. జిఒ 3ని సుప్రీం కోర్టు రద్దు చేసిన నేపథ్యంలో తిరిగి పునరుద్ధరణ చేయాలని ఇప్పటికే పలు దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. దీనికి స్పందించి గిరిజన ప్రాంతంలోని ఐటిడిఎల పరిధిలో వర్క్‌షాప్ ఏర్పాటు చేసి అభిప్రాయాలను స్వీకరిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ నెల 16న రంపచోడవరంలో, 17న పార్వతీపురంలో నిర్వహించామని చెప్పారు. స్వీకరించిన అభిప్రాయాల్లో ముఖ్యమైన వాటిని ప్రభుత్వానికి నివేదిస్తామని ఆమె తెలిపారు. వర్క్‌షాప్‌లో మాట్లాడేందుకు అవకాశం రాని సంఘాలు అభిప్రాయాలను నిర్దేశించిన ఫార్మాట్‌లో రాసి అందజేయాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖ న్యాయ సలహాదారు పి.త్రినాధరావు మాట్లాడుతూ జిఒ 3ని సుప్రీంకోర్టు రద్దు చేయడానికి దారితీసిన పరిస్థితులను వివరించారు. సమావేశంలో జెసి, ఐటిడిఎ ఇన్‌ఛార్జి పిఒ అభిషేక్ గౌడ, ఎపిఒ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మున్సిపల్ సమ్మె తాత్కాలిక వాయిదా

- పాక్షికంగా జీతాలు పెంచిన ప్రభుత్వం
- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల జీతాలను రాష్ట్ర ప్రభుత్వం పాక్షికంగా పెంచిన నేపథ్యంలో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వెల్లడించింది. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఇంజినీరింగ్ కార్మికులతో పాటు పారిశుధ్య కార్మికులు కూడా సమ్మెబాట పట్టడంతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు రూ.15 వేల నుంచి రూ.18,500, రూ.18,500 నుంచి రూ.21,500లకు, రూ.21,500 నుంచి రూ.24,500లకు మాత్రమే పెంచుతూ ప్రభుత్వం జిఒ 124ను జారీ చేసిందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ కార్మిక సంఘాలన్నీ చిత్తశుద్ధితో వ్యవహరించి ఉమ్మడిగా పోరాటం చేసి ఉంటే ప్రభుత్వాన్ని దారికి తెచ్చుకొని జిఒ 36ను సాధించడం సాధ్యమయ్యేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. కొన్ని అవకాశవాద సంఘాలు, సంస్థలు ప్రభుత్వానికి తొత్తులుగా మారి పోరాటాన్ని కొనసాగించలేదని పేర్కొన్నారు.

సమ్మెకాలపు ఒప్పందాలు, ప్రస్తుత కాలానికి జీతం చెల్లింపు, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు అంశాలపై మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ తన క్యాంపు కార్యాలయంలో తమ ఫెడరేషన్‌తో మంగళవారం చర్చలు జరిపారని తెలిపారు. సమ్మెకాలం జీతం చెల్లింపు, జిఒ 12 ప్రకారం తల్లికి వందనం అమలు చేసే అంశంపై ముఖ్యమంత్రితో చర్చించి కార్మికులకు న్యాయం చేసేందుకు మంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. 17 రోజుల సమ్మెకాలపు ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరిపి పరిష్కరిస్తానని తెలిపారని పేర్కొన్నారు. మిగిలిన డిమాండ్లను ఆగస్టు 4వ తేదీలోపు పరిష్కరించాలని ప్రభుత్వానికి గడువు ఇచ్చామని, లేదంటే ఆగస్టు 5వ తేదీ నుంచి రాష్ట్ర కేంద్రం విజయవాడలో రిలే నిరాహార దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. అప్పటికీ ప్రభుత్వం పరిష్కరించకపోతే నిరవధిక నిరాహార దీక్షలు నిర్వహిస్తామన్నారు. కలిసొచ్చే సంఘాలను కలుపుకుని హామీల కోసం ఎటువంటి పోరాటాలైనా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ కోశాధికారి ఎస్ జ్యోతిబసు, నాయకులు టి తిరుపతమ్మ, టి చిన్న, జె విజయలక్ష్మి, జె నాగరాజు, నల్లశ్రీను, కృష్ణవేణి, పద్మ, దుర్గాప్రసాద్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నిలిపివేసిన కార్మికులను విధుల్లోకి తీసుకోండి

- విశాఖ డెయిరీ కాంట్రాక్టు కార్మికుల పాదయాత్ర

ప్రజాశక్తి - గాజువాక (విశాఖపట్నం)

విశాఖ డెయిరీలో నిలుపుదల చేసిన 305 మంది కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు కార్మికులు మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. విశాఖలోని అక్కిరెడ్డిపాలెం నుంచి పాత గాజువాక వరకూ పాదయాత్ర చేశారు. అనంతరం పాత గాజువాక సెంటర్‌లో సభ నిర్వహించారు. వారినుద్దేశించి విశాఖ డెయిరీ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నాయకులు ఎం.రాంబాబు మాట్లాడుతూ డెయిరీలో పనిచేస్తున్న 305 మంది కాంటాక్ట్ కార్మికులను విధుల్లోకి రానివ్వకుండా యాజమాన్యం నిర్దాక్షిణ్యంగా నిలుపుదల చేయడం దారుణమన్నారు. విధుల నుంచి నిలుపుదల చేసి 42 రోజులు గడుస్తోందని, కార్మిక శాఖ అధికారులకు, మంత్రి అచ్చెన్నాయుడుకు సమస్యను విన్నవించినా పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. రానున్న కాలంలో కార్మికుల పోరాటం ఉధృతం కానుందని, డెయిరీ ఛైర్మన్ ఆనంద్‌కుమార్ ఆటలు సాగనివ్వబోమని స్పష్టం చేశారు. సిఐటియు నాయకులు ఎన్.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ డెయిరీ కాంట్రాక్టు కార్మికులను యాజమాన్యం కట్టుబానిసలుగా చూస్తోందన్నారు. వారిని కాదని బయటి నుంచి కార్మికులను తీసుకొచ్చి పని చేయిస్తుండటం తగదన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పి.మణి మాట్లాడుతూ డెయిరీలో పని చేస్తున్న మహిళలకు కనీస సౌకర్యాలు కరువయ్యాయని, పని ప్రదేశాల్లో కనీసం మరుగుదొడ్లు కూడా లేవని తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు కె.సంతోషం, విశాఖ డెయిరీ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి ఎస్.రమణ, సిఐటియు నాయకులు ఎల్.బంగారు నాయుడు, ఎ.లోకేశ్వరరావు, సినర్జీస్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి దాస్ పాల్గొన్నారు. కార్మికుల పోరాటానికి తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఎస్.అనంతలక్ష్మి మద్దతు తెలిపి మాట్లాడారు. డెయిరీ ఛైర్మన్ ఆనంద్‌కుమార్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు కష్టపడి సంపదను సృష్టిస్తే ఆయన మాత్రం లాభాలను జేబుల్లో వేసుకుని డెయిరీని నష్టాల్లో చూపిస్తున్నారని, చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే బిజెపిలో చేరారని విమర్శించారు.

పాదయాత్ర చేస్తున్న విశాఖ డెయిరీ కార్మికులు

ఉద్యోగులకు రక్షణ కరువు

- వైసిపి నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కరువైందని, వారిపై యథేచ్ఛగా దాడులు జరుగుతున్నాయని వైసిపి ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు నలమారు చంద్రశేఖరరెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించడం కూటమి నేతల పనిగా ఉందన్నారు. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ తీరు ఆక్షేపణీయమని, ఏకంగా ఎఎస్‌పినే బెదిరించడం అన్యాయమని తెలిపారు. జెసి ప్రభాకర్‌రెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా పంచాయతీ అధికారి నాగరాజనాయుడును జెసి ప్రభాకరరెడ్డి దుర్భాషలాడిన విషయం మరువక ముందే అడిషనల్ ఎస్‌పి రోహిత్‌కుమార్ చౌదరిపై నోరు పారేసుకున్నారని పేర్కొన్నారు. తాడిపత్రిలో ప్రత్యేక రాజ్యాంగం అమలు చేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. అనంతపురం, హిందూపురం నియోజకవర్గాల్లోనూ తీవ్ర వేధింపులు ఉన్నాయని తెలిపారు.

వ్యభిచార గృహాల కార్యకలాపాలపై తక్షణమే చర్యలు

- అత్యాచార వ్యతిరేక పోరాట ఐక్య వేదిక డిమాండ్
- పెద్దాపురం ఘటనపై దర్యాప్తునకు సిట్ వేయాలి
- అభియోగాలు ఎదుర్కొంటున్న భారతిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వ్యభిచార గృహాల కార్యకలాపాల నిలుపుదలకు తక్షణమే చర్యలు తీసుకోవాలని అత్యాచార వ్యతిరేక పోరాట ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఇందుకు సహకరిస్తున్న పోలీసులు, ఇతర వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. కాకినాడ జిల్లా పెద్దాపురంలో వ్యభిచార గృహం నడుపుతున్న భారతిని తక్షణమే అరెస్టు చేయాలని, ఆమె చేతిలో హింసకు గురైన శిరీషకు రక్షణ, పునరావాస చర్యలు చేపట్టాలని కోరింది. ఈ దారుణాలపై ప్రత్యేక విచారణ బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేసింది. భారతి చేతిలో వేధింపులకు గురైన బాధితురాలితో కలిసి విజయవాడ బందరు రోడ్డులోని బాలోత్సవ భవన్‌లో ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం నాడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బాధిత మహిళలకు రక్షణ, పునరావాసం, నష్టపరిహారం, నివాస గృహాలు, ఉద్యోగం లేదా ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని ఈ సమావేశానికి హాజరైన మహిళా నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్దాపురంలో విద్యార్థినులు, నిరాశ్రయులు, పేద మహిళలను లొంగదీసుకుని దారుణాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విచ్చలవిడిగా మహిళల శరీరాలతో విచ్చలవిడిగా వ్యాపారం జరుగుతోందని, ఫైనాన్స్ వ్యాపారం కూడా కలగలసి ఈ వ్యవహారం నడుస్తోందని, ఇందుకు కొందరు స్థానిక పోలీస్ అధికారుల ప్రమేయంతో సహకరిస్తున్నట్లు విమర్శలొస్తున్నాయని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. శిరీష అనే బాధిత మహిళ దుర్భర స్థితిని స్వతంత్ర జర్నలిస్టు, యూట్యూబర్ తులసి చందు వెలుగులోకి తీసుకొచ్చారని తెలిపారు. నిందితురాలైన భారతికి పోలీసులు సహకరించి ఆమె పారిపోవడానికి అవకాశం కల్పించారని, ఆమెను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడం వారి బాధ్యతారాహిత్యాన్ని సూచిస్తోందన్నారు. ఈ కేసులను ఆర్థిక తగాదాగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని బాధితురాలు మీడియా ముందు వాపోయారు. బాధితురాలిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించకుండా ఆమె దగ్గరకు వెళ్లి విచారణ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి, సామాజిక కార్యకర్త వసుంధర, పిఒడబ్ల్యు గంగా భవాని, పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాణి, కెవిపిఎస్ నాయకులు ఆంధ్ర మాల్యాద్రి, అడ్వకేట్ దివ్య, జమాత్ ఇస్లాం సయ్యద్ బేగం, హెల్ప్ సంస్థ నుంచి లక్ష్మీ ప్రసన్న, ఐద్వా నాయకులు స్వరూపరాణి, శ్రీదేవి పాల్గొన్నారు.

28న జస్టిస్ దేవానంద్ ప్రమాణం

ప్రజాశక్తి-అమరావతి

హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్ ఈ నెల 28న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇదే హైకోర్టు నుంచి గతంలో మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయిన ఆయనను ఇటీవల తిరిగి ఎపి హైకోర్టుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. జస్టిస్ దేవానంద్‌తో 28న మొదటి కోర్టు హాల్లో చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించనున్నారు.

జస్టిస్ బట్టుదేవానంద్ 2020 జనవరి 13న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2023 మార్చిలో మద్రాసు హైకోర్టుకు బదిలీ అయ్యారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ ఆధ్వర్యంలోని కొలీజియం గత మే 26న మద్రాస్ హైకోర్టు నుంచి రాష్ట్ర హైకోర్టుకు బదిలీ చేయాలని కేంద్రానికి సిఫార్సు చేసింది. ఇందుకు రాష్ట్రపతి కూడా ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ ఇటీవల నోటిఫికేషన్ వెలువరించింది.

ఐదుగురు జైలు అధికారులపై వేటు

ప్రజాశక్తి - కడప

నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించి, అవినీతి అక్రమాలకు పాల్పడిన వ్యవహారంలో కడప కేంద్ర కారాగారంలోని ఐదుగురు అధికారులను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్ కమలాకర్, జైలర్ గోవిందరావు, వార్డన్లు అప్పారావు, ఎఎస్‌పిఆర్ వర్మ, ఎం.నారాయణరావులను సస్పెండ్ చేస్తూ జైళ్ల శాఖ డిజి ఉత్తర్వులు జారీ చేశారు. కడప కేంద్ర కారాగారంలో ఖైదీల వద్ద సెల్‌ఫోన్లు పట్టుపడుతుండడంపై జైళ్ల శాఖ డిజి విచారణ కు ఆదేశించారు. ఆ మేరకు రాజమహేంద్ర వరం జైలు డిఐజి రవి కిరణ్ విచారణ చేపట్టారు. పీడీ యాక్ట్ కింద అరెస్టయి రిమాండ్ ఖైదీగా ఉన్న వ్యక్తి నుంచి పది సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు బాధ్యులైన ఐదుగురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

పెరిగిన గోదావరి నీటిమట్టం

ప్రజాశక్తి - పోలవరం

పోలవరంలో గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతూ వస్తోంది. పోలవరంలోకి వస్తున్న 1,33,288 క్యూసెక్కుల నీటిని 48 స్పిల్‌వే గేట్ల నుంచి దిగువకు విడుదల చేస్తున్నట్లు జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. స్పిల్‌వే ఎగువన 27.430 మీటర్లు, స్పిల్‌వే దిగువన 17.500 మీటర్లు, ఎగువ కాఫర్ డ్యాం వద్ద 27.500 మీటర్లు, దిగువ కాఫర్ డాం వద్ద 16.550 మీటర్లు, ఎగువ, దిగువ కాఫర్ డ్యాముల మధ్య 15.980 మీటర్లు నమోదైనట్లు చెప్పారు.

9లోపు ప్రభుత్వం స్పందించకపోతే

ఉద్యమం ఉధృతం

- ఏజెన్సీ పోస్టులను ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సితో భర్తీ చేయాలి
- 48 గంటల మహాధర్నా ముగింపులో గిరిజన నిరుద్యోగులు

ప్రజాశక్తి- పాడేరు టౌన్ (అల్లూరి జిల్లా)

మెగా డిఎస్‌సిలోని ఆదివాసీ ప్రాంత టీచర్ పోస్టులను మినహాయించి, వాటిని ఆదివాసీ ప్రత్యేక డిఎస్‌సితో భర్తీ చేయాలని ఆదివాసీ నిరుద్యోగులు డిమాండ్ చేశారు. ఆగస్టు 9వ తేదీలోపు ప్రభుత్వం ఆ విషయంలో స్పష్టమైన ప్రకటన చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. మెగా డిఎస్‌సిలో ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులను మినహాయించాలని, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేయాలని, జిఒ 3 రిజర్వేషన్‌ను కాపాడుతూ ప్రత్యామ్నాయ చర్యలు వేగవంతం చేయాలని కోరుతూ అల్లూరి జిల్లా పాడేరు ఐటిడిఎ గేటు ఎదుట ఆదివాసీ నిరుద్యోగుల సంఘం, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ ఆధ్వర్యాన 48 గంటలపాటు తలపెట్టిన మహా ధర్నా మంగళవారంతో ముగిసింది. పాడేరు ఏజెన్సీ నలుమూలల నుంచి ఆదివాసీ యువత, నిరుద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై తమ నిరసన తెలియజేశారు. ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహా ధర్నాను కొనసాగించారు. వారి పోరాటానికి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.ధర్మన్న పడాల్, పొద్దు బాలదేవ్ మద్దతు తెలిపి మాట్లాడారు.

రెండో రోజు మహాధర్నాలో పాల్గొన్న ఆదివాసీ నిరుద్యోగులు, విద్యార్థులు

తాము అధికారంలోకి వస్తే జిఒ 3కి ప్రత్యామ్నాయంగా మరో జిఒ తీసుకువస్తామని చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ అమలులో జాప్యంతో గిరిజనులు ఉద్యోగాలు కోల్పోతున్నారన్నారు. ఆదివాసీ ప్రాంత ఉద్యోగాలన్నీ ఆదివాసీలకే చెందేలా జిఒ 3కి ప్రత్యామ్నాయంగా మరో జిఒ జారీ చేసి గిరిజన నిరుద్యోగుల కోసం ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నిర్వహించాలని డిమాండ్ చేశారు.

గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ వాహనం అడ్డగింత

తొలుత... ఏజెన్సీ పర్యటనకు వచ్చిన గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్.భార్గవి వాహనాన్ని ఐటిడిఎ సమావేశ మందిరం బయట అడ్డుకొని నిరుద్యోగులు తమ గోడు వెలిబుచ్చారు. దీంతో, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్.సత్యనారాయణ, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ జిల్లా కో-కన్వీనర్ రాధాకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్, గిరిజన మహిళా సంఘం నాయకులు హైమావతి, స్వరూప పాల్గొన్నారు.

'సాంకేతిక' విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విద్యార్థి నాయకుల అరెస్టులను ఖండించిన ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖపట్నంలో సాంకేతిక ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. యాజమాన్యం పెంచిన ఫీజులను తగ్గించాలని విద్యార్థులు చేస్తున్న పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి రామ్మోహన్‌రావు, కె ప్రసన్నకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కళాశాల వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా నిలబడ్డ ఎస్ఎఫ్ఐ విశాఖపట్నం జిల్లా నాయకత్వంపై మేనేజ్‌మెంట్ ప్రోత్సాహంతో పోలీసులు అక్రమ అరెస్టులు చేశారని, వీటిని ఖండిస్తున్నట్లు తెలిపారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులపై విధించిన అదనపు ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేశారు. కాండోనేషన్ పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి రూ.12 వేలు వసూలు చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. కొత్తగా బస్సు ఫీజు రూ.20 వేలు పెంచడం ఏమిటని ప్రశ్నించారు. అధ్యాపకులను నియమించకుండా కళాశాల సీనియర్ విద్యార్థులతో తరగతులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. బిల్డింగ్ ఫీజు, వివిధ రకాల ఫైన్, ఫీజులను రద్దు చేయాలని, విద్యార్థులందరికీ అనువుగా కళాశాల టైమింగ్స్ మార్పు తదితర అంశాలపై విద్యార్థులు కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నారని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం పరిష్కరించకుండా నిరసన చేస్తున్న విద్యార్థులను, వారికి మద్దతుగా నిలబడ్డ ఎస్ఎఫ్ఐ నాయకత్వంపై పోలీసులతో దాడి చేయించిందని వివరించారు. ఉన్నత విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకుని సాంకేతిక కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

అనిల్ అంబానీ 'ఫ్రాడ్'

- సిబిఐకి ఫిర్యాదు చేయనున్న ఎస్‌బిఐ
- పార్లమెంట్‌లో మంత్రి పంకజ్ చౌదరి వెల్లడి

న్యూఢిల్లీ : రిలయన్స్ కమ్యూనికేషన్స్ ప్రమోటర్ అనిల్ అంబానీపై మోసగాడు (ఫ్రాడ్)గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ముద్ర వేసింది. ఈ విషయంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ)కి ఫిర్యాదు చేయడానికి ఎస్‌బిఐ సన్నద్ధం అవుతోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. జూన్ 13న అనిల్ అంబానీని ఫ్రాడ్‌గా గుర్తించిందని మంత్రి లోకసభకు తెలిపారు. ఇదే విషయాన్ని జూన్ 24న ఆర్‌బిఐకి నివేదించిందన్నారు. దీనిపై సిబిఐ వద్ద కేసు దాఖలు చేసే ప్రక్రియలో ఉందన్నారు. ఎస్‌బిఐ ఫ్రాడ్‌గా గుర్తించిన విషయాన్ని జులై 1న ఆర్‌కామ్ బిఎస్‌ఇకి సమాచారం ఇచ్చింది. ఆర్‌కామ్, దాని అనుబంధ సంస్థలు వివిధ బ్యాంకుల నుంచి రూ.31వేల కోట్లకు పైగా అప్పులు తీసుకున్నాయి. ఈ నిధులను ఆ సంస్థ అక్రమంగా వివిధ గ్రూప్ సంస్థలకు మళ్లించినట్లు గుర్తించామని ఎస్‌బిఐ వెల్లడించింది. ఆర్‌కామ్‌కు అత్యధికంగా ఎస్‌బిఐ రూ.3,000 కోట్ల పైగా రుణాలు ఇచ్చింది. ఇందులో 2016 ఆగస్టు నాటికి రూ. 2,227.64 కోట్ల ఫండ్ బేస్డ్ ప్రిన్సిపల్ బకాయిలు, రూ. 786.52 కోట్ల నాన్ ఫండ్ బేస్డ్ బ్యాంక్ గ్యారంటీ అప్పులున్నాయి. ఇంతక్రితం 2020లోనూ ఓ సారి ఈ సంస్థను ఎస్‌బిఐ ఫ్రాడ్‌గా గుర్తించింది. సుప్రీం తీర్పు ఉత్తర్వులతో 2023 మార్చిలో దీన్ని వెనక్కి తీసుకుంది. తాజాగా మళ్లీ ఈ ఖాతాను ఫ్రాడ్‌గా గుర్తించింది.

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

రజకులకు సామాజిక రక్షణ చట్టం తేవాలి

- కుల గణన పూర్తి చేసి, ప్రత్యేక నిధులు కేటాయించాలి
- మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు

రజకులకు సామాజిక రక్షణ చట్టం చేయాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. జనగణనతోపాటు, కులగణన పూర్తి చేసి, సామాజిక సేవా వృత్తిలో ఉన్న రజకులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఆ తరగతి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా గౌరవాధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం స్థానిక పాత గుంటూరు సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడారు. అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్లుగా రజకులు దాడులకు గురవుతున్నారని, వారి రక్షణకు చట్టం అవసరమని, మంత్రుల కమిటీతో కాలయాపన చేయకుండా తక్షణమే చట్టం చేయాలన్నారు. బ్యాంకు రుణాలు, వృత్తికి సంబంధించిన సాంకేతిక పరికరాలు అందజేయాలని, లాండ్రీ వృత్తిదారులకు తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా 250 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వాలని కోరారు. రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సర కాలం పూర్తయినప్పటికి, ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న వాగ్దానాలు అమలు జరపకుండా కేవలం మంత్రుల కమిటీ ఏర్పాటు చేసి కాలాయాపన చేస్తోందని విమర్శించారు. హామీలను గుర్తు చేయడానికి జిల్లాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించి, ఆగస్టు 25న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, రజక వృత్తిదారు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఘటననూ రాజకీయాలతో ముడిపెట్టొద్దు

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్/కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో మహిళలు, బాలికలపై ఎక్కడైనా సంఘటన జరిగితే దాన్ని రాజకీయాలకు ముడిపెట్టి చూడటం భావ్యంకాదని, మహిళల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. నంద్యాల, కర్నూలులో ఆమె మంగళవారం పర్యటించారు. మహిళల సంక్షేమం, రక్షణ, భద్రత, హక్కులు, మహిళా సాధికారత అంశాలపై నంద్యాల కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో, కర్నూలు శివారులోని ఆశోక ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన సదస్సులకు హాజరయ్యారు. కర్నూలు జిజిహెచ్ వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. గతేడాదితో పోలిస్తే పది శాతం నేరాల రేటు తగ్గిందన్నారు. కళాశాలలు, మహిళ పని ప్రదేశాల్లో వారిపై అవాంఛనీయ ఘటనలు జరగకుండా 96 అంతర్గత కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వన్‌స్టాప్ సెంటర్లతో మహిళలపై దురాగతాలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయని తెలిపారు.

హిందూయేతర ఉద్యోగులపై నిఘా

- నూతన పరిపాలనా భవనం నిర్మాణం
- టిటిడి పాలకమండలి నిర్ణయాలు వెల్లడించిన చైర్మన్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

హిందూయేతర ఉద్యోగులపై నిఘా పెట్టామని, ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. హిందూయేతర ఉద్యోగులపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ధర్మకర్తల మండలి సమావేశం మంగళవారం జరిగింది. 45 అంశాలపై చర్చించారు. ఆ అంశాలను ఇఒతో కలిసి మీడియాకు చైర్మన్ వెల్లడించారు. తిరుమలలో అన్ని విభాగాలూ ఒకేచోట కేంద్రీకృతమయ్యేలా నూతన పరిపాలనా భవన నిర్మాణానికి పాలకమండలి ఆమోదం తెలిపిందని, వైకుంఠం క్యూకాంప్లెక్స్ -3 నిర్మాణానికి కమిటీ ఏర్పాటు అయ్యిందని చెప్పారు. పాతబడిన హెచ్‌ఒడిసిలోని ఆరు బ్లాకులు, బాలాజీ విశ్రాంతి గృహం, ఆంప్రో గెస్ట్‌హౌస్, అన్నపూర్ణ

ధర్మకర్తల మండలి సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బిఆర్ నాయుడు,

క్యాంటీన్, కల్యాణి సత్రాలను ఐఐటి నిపుణుల సూచన మేరకు తొలగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో నిరంతరాయంగా అన్నప్రసాదాలు ఏర్పాటుకు రూ.4.35 కోట్లు కేటాయించామన్నారు. టిటిడి రవాణా శాఖలో 142 కాంట్రాక్టు డ్రైవర్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వానికి సిఫార్సులు పంపినట్లు చెప్పారు. వెనుకబడిన ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణ వ్యయాన్ని రూ.10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచేందుకు పాలకమండలిలో నిర్ణయించినట్లు చెప్పారు. అలిపిరి, శ్రీవారి మెట్టు నడకమార్గాల్లో యాత్రికులకు సౌకర్యవంతంగా ఉండేలా మౌలిక వసతులు, లైటింగ్, భద్రత, ఆధ్యాత్మిక ఆహ్లాదకర వాతావరణం పెంపొందించేలా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తిరుమలలోని శిలాతోరణం, చక్రతీర్థం ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేలా మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తామని చెప్పారు. శ్రీవారి సేవను మరింత విస్తృతపరచి యాత్రికులకు స్వచ్ఛంద సేవను మరింత పటిష్టంగా అమలు చేసేందుకు నాలుగు కో-ఆర్డినేటర్ పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. అన్నమయ్య జన్మించిన తాళ్లపాకలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం నిపుణులతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నిరుద్యోగులైన వేద పారాయణదారులకు దేవాదాయ శాఖ ద్వారా నిరుద్యోగ భృతిని చెల్లించేందుకు రూ.2.16 కోట్ల నిధుల మంజూరుకు, శ్రీవాణి ట్రస్టు ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి, వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించే శ్రీవారి ఆలయాలు, భజన మందిరాలకు నిధులను మూడు కేటగిరీలుగా విభజించి రూ.10 లక్షలు, రూ.15 లక్షలు, రూ.20 లక్షలు చొప్పున ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ధర్మకర్తల మండలి సమావేశంలో అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

అవినీతికి కేరాఫ్ ఎన్‌డిఎ

- మాజీ ఎంపి చింతామోహన్

ప్రజాశక్తి-కడప అర్బన్

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన 2జి స్పెక్ట్రమ్, కోల్ స్కామ్‌లపై బిజెపి మూడు దశాబ్దాలుగా అవినీతి ఆరోపణలు చేస్తూ వచ్చిందని, ప్రస్తుత ఎన్‌డిఎ పాలనలో చోటుచేసుకుంటున్న అవినీతితో పోలిస్తే అది గోరంత మాత్రమేనని కాంగ్రెస్ మాజీ ఎంపి చింతామోహన్ అన్నారు. కడప ప్రెస్‌క్లబ్‌లో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రయివేట్ బ్యాంకులను జాతీయం చేస్తే.. బిజెపి ప్రయివేటీకరణ చేస్తోందని విమర్శించారు. 11 సంవత్సరాల బిజెపి పాలనలో రూ.14.50 లక్షల కోట్ల ఎన్‌పిఎ రుణమాఫీ చేసిందని తెలిపారు. ప్రస్తుతం వంద ఎన్‌పిఎలు అయ్యాయని, ఇందులో మన రాష్ట్రంతోపాటు గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలలో ఎంత రుణమాఫీ చేశారో చెప్పాలని ప్రశ్నించారు. రుణమాఫీ చేసిన సొమ్మును ప్రతి ఒక్కరి దగ్గర నుంచి 10 శాతం డబ్బును తీసుకున్నారని, రూ.లక్షల కోట్ల అవినీతి చోటుచేసుకుందని ఆరోపించారు. గుజరాత్‌లోనే ఎక్కువ రుణాలు మాఫీలు చేశారని, దమ్ముంటే సిబిఐ, ఇడిలతో విచారణ చేయించాలని కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మల సీతారామన్‌కు సవాల్ విసిరారు. తప్పు చేసినవారు తప్పించుకునేందుకు వీల్లేదన్నారు. అరెస్టై జైలులో ఉన్నవారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని న్యాయస్థానాలు చెప్పడం సహేతుకం కాదన్నారు. కాగా, కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం సీనియర్ నాయకులు అచ్యుతానందన్ మృతికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి చింతా మోహన్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నోటీసులపై జక్కంపూడి నుంచి సంతకాలు తీసుకుంటున్న పోలీసులు

జక్కంపూడి రాజా దీక్ష భగ్నం

- హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఎపి పేపరు మిల్లు కార్మికులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తలపెట్టిన నిరవధిక దీక్షను పోలీసులు భగ్నం చేశారు. ముందుగా ప్రకటించినట్టు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ఆయన దీక్షను చేపట్టాల్సి ఉంది. ఇందులో భాగంగా పేపరు మిల్లు ఎదురుగా ఉన్న కృష్ణసాయి కల్యాణమండపంలో ఆయన సోమవారం రాత్రి బస చేశారు. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో సుమారు 150 మంది పోలీసులు ఈ కల్యాణ మండపాన్ని చుట్టుముట్టి ఆధీనంలోకి తీసుకున్నారు. అక్కడ నుంచి ఆయనను ప్రకాశం నగర్‌లో ఉన్న స్వగృహానికి తరలించి హౌస్ అరెస్ట్ చేశారు. ఆయనకు నోటీసులు అందించి సంతకాలు తీసుకున్నారు. పేపర్ మిల్లుకు 500 మీటర్ల దూరంలో ఎలాంటి ఆందోళనలు, నిరసనలు చేపట్టకూడదని ఆంక్షలు విధించారు. జక్కంపూడి రాజాతో పాటూ ఆయన అనుచరులు మరో 50 మందిని ముందస్తుగా అరెస్టు చేసి మూడో పట్టణ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఉదయం 7 గంటల సమయంలో ఇంటికి పంపించారు. విషయం తెలుసుకున్న వైసిపి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు జక్కంపూడి ఇంటికి వెళ్లి పరామర్శించారు.

నిర్బంధంతో పోరాటాలను ఆపలేరు : జక్కంపూడి

పోలీసులతో దీక్షను భగ్నం చేయించినంత మాత్రాన పోరాటాన్ని ఆపలేరని జక్కంపూడి రాజా అన్నారు. గృహనిర్బంధం నేపథ్యంలో ఆయన తన ఇంటి వద్ద మీడియాతో మాట్లాడారు. పేపరుమిల్లు కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

ఐదు రాష్ట్రాల్లోనే 50 శాతం జిఎస్‌టి చెల్లింపుదారులు

న్యూఢిల్లీ : వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) చెల్లింపుదారుల్లో దాదాపు 50 శాతం మంది వరకు ఐదు రాష్ట్రాల్లోనే ఉన్నారని ఎస్‌బిఐ రీసెర్చ్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. జిఎస్‌టి అమలులోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎస్‌బిఐ రీసెర్చ్ ఓ రిపోర్ట్‌ను విడుదల చేసింది. ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచే సుమారు 50 శాతం పన్ను చెల్లింపుదారులు ఉన్నారని తెలిపింది. యుపి 13.2 శాతం పన్ను చెల్లింపుదారులతో టాప్‌లో ఉంది. ఆ తర్వాత స్థానంలో మహారాష్ట్ర (12.1 శాతం), గుజరాత్ (8.4 శాతం), తమిళనాడు (7.7 శాతం), కర్నాటక (6.9 శాతం) ఉన్నాయి. బిహార్ పన్ను చెల్లింపుదారుల వాటా 4.3 శాతంగా ఉండగా.. జిఎస్‌టి వసూళ్లలో మాత్రం 2.8 శాతం వాటానే కలిగి ఉంది. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక వంటి రాష్ట్రాలు జిఎస్‌టి వసూళ్లలో ముందున్నప్పటికీ.. జిఎస్‌టి చెల్లింపుదారుల సంఖ్య తక్కువగా ఉంది. ఉత్తరాఖండ్, చత్తీస్‌ఘడ్, జమ్మూ అండ్ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు మొత్తం పన్ను చెల్లింపుదారుల సంఖ్యలో 1.4 శాతం లేదా అంతకంటే తక్కువ వాటాను కలిగి ఉన్నాయి.

తొలిసారి లాభాల్లోకి పేటియం

హైదరాబాద్ : ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటియం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ తొలి సారి లాభాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 122.5 కోట్ల నికర లాభాలు సాధించింది. 2024 సెప్టెంబర్ త్రైమాసికంలో పేటియం టికెటింగ్ బిజినెస్‌ను విక్రయించడం ద్వారా లాభాలను నమోదు చేసింది. కాగా.. 2024-25 క్యూ1లో రూ.840 కోట్ల నికర నష్టాలు చవి చూసింది. గడిచిన త్రైమాసికంలో పేటియం రెవెన్యూ 28 శాతం పెరిగి రూ.1,918 కోట్లకు చేరింది. వ్యయాలు 19 శాతం తగ్గి రూ.2,016 కోట్లుగా నమోదయ్యాయి.

ఐఎంఎఫ్ నుంచి వైదొలగనున్న గీతా గోపీనాథ్

వాషింగ్టన్ : అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్)లో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేస్తున్న గీతా గోపీనాథ్ ఆ పదవీ నుంచి వైదొలగనున్నారు. ఆగస్టులో గీతా గోపినాథ్ తన పదవీ నుంచి దిగిపోనున్నట్లు ఐఎంఎఫ్ అధికారికంగా ప్రకటించింది. అనంతరం గీతా గోపినాథ్ తిరిగి హార్వర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా చేరనున్నారు. 2019 అక్టోబర్ నుంచి ఐఎంఎఫ్ చీఫ్ ఎకనామిస్ట్‌గా పని చేస్తున్నారు. 2022 జనవరిలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. గీతా స్థానంలో ఆ పదవి చేపట్టే వ్యక్తి ఎవరన్నది త్వరలోనే ప్రకటిస్తామని ఐఎంఎఫ్ పేర్కొంది.

ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన - (2వ సారి)

శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి, శ్రీ ఎన్. అన్నారావు, శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ మరియు శ్రీమతి నన్నపనేని లీలా కమల కుమారి, బ్యాంక్రప్టస్ విషయంలో

(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారులు శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి, శ్రీ ఎన్. అన్నారావు, శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ మరియు శ్రీమతి నన్నపనేని లీలా కమల కుమారి మధ్య విషయంలో సిపి (ఐబి) నం.329/95/హెచ్‌డిబి/2022 లో ఐఎ(ఐబిసి) 2351/2024 మరియు సిపి(ఐబి) నం.331/95/హెచ్‌డిబి/2022లో ఐఎ(ఐబిసి) 2350/2024, సిపి(ఐబి) నం.337/95/హెచ్‌డిబి/2022లో ఐఎ(ఐబిసి) 2348/2024, సిపి(ఐబి) నం.333/95/హెచ్‌డిబి/2022 లో ఐఎ(ఐబిసి) 2349/2024 లో గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్-1చే జారీచేయబడిన ఆర్డర్).

ఇందుమూలంగా సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి, శ్రీ ఎన్. అన్నారావు, శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ మరియు శ్రీమతి నన్నపనేని లీలా కమల కుమారి (బ్యాంక్రప్ట్స్) యొక్క ఆస్తులును సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ https://bankeauctions.com వద్ద ఆన్‌లైన్ ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా ది ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటర్స్) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 27 క్రింద షెడ్యూలు-2 యొక్క పార్ట్-ఎ యొక్క నియమాలలో విక్రయించ ప్రతిపాదిస్తున్నారు.

క్ర.సం. అంశాలు	వివరాలు
1. ధరావత్తుతోపాటు బిడ్ పత్రాలు సమర్పించుటకు చివరి తేది	18-08-2025 up to 5.00 p.m.
4. సైటును పరిశీలించు తేది	13-08-2025 to 18-08-2025 between 10.00 a.m. to 5.00 p.m.
5. ఇ-వేలం తేది	20.08.2025 ఉ॥ 10.00గం.ల నుండి మ॥ 1.00గం.లు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
6. బ్యాంక్రప్టసీ ట్రస్టీ పేరు, చిరునామా& ఇమెయిల్	మలిగి మధుసుధన రెడ్డి, ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఇడెన్, క్రీమ్ స్టోన్ ప్రక్కన, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇమెయిల్: btprismack@gmail.com Mob No: 9848271555

ఇ-వేలం క్రింది ఆస్తుల వివరాలు:

క్ర. సం.	అంశాలు	విస్తీర్ణం	రిజర్వు ధర రూ.	ధరావత్తు రూ.	బిడ్ పెంపుదల విలువ రూ.
1	ఎ)ఎన్.ఎ.చౌదరి & ఎన్. అన్నారావుకు చెందిన గుంటూరు జిల్లా, పొన్నూర్ మండలం, ఆలూరు గ్రామం, సర్వే నం.610/6బి, 9బి, 614/2ఎ & 2బి వద్దగల ఎక.3.86సెంట్ల వ్యసాయ భూమి. బి) ఎన్. చిట్టెమ్మకు చెందిన గుంటూరు జిల్లా, పొన్నూర్ మండలం, ఆలూరు గ్రామం, సర్వే నం.610/7బి, 1బి, 2ఎ, 2బి & 613/1సి, 2ఇ, 4 వద్దగల ఎక.2.935సెంట్ల వ్యవసాయ ల్యాండ్. సి) ఎన్. లీలా కమల కుమారి& ఎన్. అన్నారావుకు చెందిన గుంటూరు జిల్లా, పొన్నూర్ మండలం, ఆలూరు గ్రామం, సర్వే నం.610/3బి, 4, 6బి, 7బి & 8బి వద్దగల ఎక.2.825సెంట్ల వ్యవసాయ భూమి. డి) ఎన్. చిట్టెమ్మకు చెందిన గుంటూరు జిల్లా, పొన్నూర్ మండలం, ఆలూరు గ్రామం, సర్వే నం.609/1 వద్దగల ఎక.1.86సెంట్ల వ్యవసాయ భూమి.	11.48	2,17,55,295	21,75,000	2,00,000
2	శ్రీ ఎన్.ఎ.చౌదరి & శ్రీ ఎన్. అన్నారావుకు చెందిన గుంటూరు జిల్లా, పొన్నూర్ మున్సిపాలిటీ, సర్వే నం.260/17, 263/8&9 వద్దగల ఎక.1.33సెంట్ల ఖాళీ ల్యాండ్.	1.33	1,17,00,675	11,70,000	1,50,000
3	శ్రీ ఎన్.ఎ.చౌదరి & శ్రీ ఎన్. అన్నారావుకు చెందిన గుంటూరు జిల్లా, పొన్నూర్ మున్సిపాలిటీ, సర్వే నం.275/2ఎ వద్దగల ఎక.1.24సెంట్ల ఖాళీ ల్యాండ్.	1.24	1,28,06,100	12,80,000	1,50,000
4	శ్రీ ఎన్.ఎ.చౌదరి & శ్రీ ఎన్. అన్నారావుకు చెందిన గుంటూరు జిల్లా, పొన్నూర్ మున్సిపాలిటీ, సర్వే నం.242/1 వద్దగల దానిపై నిర్మిణాలతోపాటు ఎక.0.28సెంట్ల ఖాళీ ల్యాండ్.	0.28	1,57,95,000	15,79,500	1,50,000
5	శ్రీ ఎన్.ఎ.చౌదరి & శ్రీ ఎన్. అన్నారావు& శ్రీమతి ఎన్. చిట్టెమ్మకు చెందిన గుంటూరు జిల్లా, పొన్నూర్ మున్సిపాలిటీ, సర్వే నం.33/1ఎ వద్దగల ఎక.0.19సెంట్ల ఖాళీ ల్యాండ్.	0.19	1,23,93,000	12,39,300	1,50,000
6	శ్రీ ఎన్.ఎ.చౌదరి & శ్రీ ఎన్. అన్నారావు& శ్రీమతి ఎన్. చిట్టెమ్మకు చెందిన గుంటూరు జిల్లా, పొన్నూర్ మున్సిపాలిటీ, సర్వే నం.31/4,5&7 వద్దగల ఎక.0.27సెంట్ల ఖాళీ ల్యాండ్.	0.27	1,70,10,000	17,01,000	1,50,000
7	శ్రీమతి ఎన్. చిట్టెమ్మకు చెందిన గుంటూరు జిల్లా, పొన్నూర్ మున్సిపాలిటీ, సర్వే నం.262/8బి వద్దగల ఎక.0.50సెంట్ల ఖాళీ ల్యాండ్.	0.5	59,73,750	5,98,000	1,00,000
8	శ్రీమతి ఎన్. చిట్టెమ్మకు చెందిన గుంటూరు జిల్లా, పొన్నూర్ మున్సిపాలిటీ, సర్వే నం.280/2 వద్దగల ఎక.0.64సెంట్ల ఖాళీ ల్యాండ్.	0.64	82,94,400	8,29,440	1,00,000
9	శ్రీమతి ఎన్. చిట్టెమ్మకు చెందిన గుంటూరు జిల్లా, పొన్నూర్ మున్సిపాలిటీ, అల్లూరు గ్రామం సర్వే నం.592/1ఎ&2 వద్దగల ఎక.2.57సెంట్ల ఖాళీ ల్యాండ్.	2.57	80,37,675	8,05,000	1,00,000
10	శ్రీమతి ఎన్. చిట్టెమ్మకు చెందిన గుంటూరు జిల్లా, పొన్నూర్ , నిడదవ్రోలు, సర్వే నం.261/1, 32/1 వద్దగల ఎక.1.49 సెంట్ల ఖాళీ ల్యాండ్.	1.49	1,53,87,975	15,40,000	1,50,000
11	శ్రీమతి ఎన్. చిట్టెమ్మకు చెందిన గుంటూరు జిల్లా, పొన్నూర్ , నిడదవ్రోలు, సర్వే నం.313/1, 314/2 వద్దగల ఎక.3.28 సెంట్ల ఖాళీ ల్యాండ్.	3.28	1,10,02,500	11,00,000	1,50,000
12	శ్రీమతి ఎన్. చిట్టెమ్మ, ఎన్. అన్నారావు కు చెందిన ఆం.ప్ర, గుంటూరు జిల్లా, పొన్నూర్ , నిడదవ్రోలు, వార్డు నం.11, డోర్ నం.9-1-12, ఎక.0.25సెంట్ల నివాసిత ఆస్తి (ఇల్లు).	0.25	1,45,80,000	14,58,000	1,50,000

గమనిక:

1. అమ్మకం నిర్వహణ అనునది ఏదేని వ్యారంటీస్& ఇండెమినిటీస్ ఆఫర్‌చేయకుండానే నిర్వహించబడును.
2. అమ్మకం అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" & "రికోర్స్‌లేకుండా" ప్రాతిపదికన నిర్వహించబడును.
3. బ్యాంక్రప్టసీ ఆస్తులకు ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, ప్రకటన& అండర్‌టేకింగ్, ఆన్‌లైన్ ఇ-వేలం యొక్క సాధారణ నియమాలు& షరతులుకు సంబంధించిన పూర్తి మరియు వివరణాత్మక సమాచారం, ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం"లో అందుబాటులో ఉంటాయి. అమ్మకపు ప్రకటను ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం"తోపాటు చదువగలరు, ఏదైతే సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ https://bankeauctions.com లేదా btprismack@gmail.com వద్ద అందుబాటులో ఉంటుంది.
4. ఆసక్తిగల బిడ్డరుదారులు "ఇ-వేలం సమాచార పత్రం" లో సిఫారసుచేసిన దానితోపాటు సంబంధిత నియమాలు& షరతులను అంగీకరించి మరియు తప్పక చదివిన తరువాత పాల్గొనవలెను.
5. ఈ ఆహ్వానం అనునది అమ్మకంకు వర్తించు బ్యాంక్రప్టసీ ట్రస్టీ లేదా బ్యాంక్రప్ట్" యొక్క భాగంపై ఏదేని విధంగా ఆబ్లిగేషన్స్‌కు నెలకొల్పబడదు. బ్యాంక్రప్టసీ ట్రస్టీ ఏదేని కారణం చూపకుండానే ఏ సమయమునైనా ఇ-వేలంను వాయిదావేయు లేదా నిలిపివేయు, వేలం ప్రక్రియ నుండి ఏదేని ఆస్తిని వైదొలగు/రద్దుచేయు అధికారాలు కలిగియుంటుంది.
6. అమ్మకం అనునది ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్ 2016 యొక్క నియమాలు మరియు దాని క్రింద రూపొందిన రూల్స్ ప్రాతిపదికన జరుగును.
7. ఏవేని సందేహాల విషయంలో, దయచేసి క్రింది సంతకందారున్ని సంప్రదించగలరు.

తేది: 23.07.2025,
ప్రదేశం: హైదరాబాద్

మలిగి మధుసుధన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
Regd No: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427

సంపాదకీయం

అస్తమించిన యోధుడు

కమ్యూనిస్టు ఉద్యమ పోరాట యోధుడు విఎస్ అచ్యుతానందన్ జన హృదయ నేతగా చరిత్రలో చిరకాలం నిలిచిపోతారు. 102 సంవత్సరాల నిండు జీవితంలో ఎనిమిదిన్నర దశాబ్దాల పాటు జనహితాన్నే ఆయన శ్వాసించారు. అణగారిన, దోపిడీకి గురైన నిస్సహాయులైన ప్రజలకు ఆయన విముక్తి మార్గం చూపించారు. వారిని సంఘటిత పరిచారు. పోరాట మార్గంలో నడిపించారు. సోమవారం సాయంత్రం ఆయన అస్తమించారన్న వార్త వెలువడిన కొన్ని నిమిషాల్లోనే నివాళులర్పించడానికి పోటెత్తిన జనసమూహం ప్రజాజీవితంతో ఆయన మమేకమైన తీరుకు నిదర్శనం. మంగళవారం నాడు కూడా అదే పరిస్థితి. ఆయన భౌతిక కాయాన్ని ఉంచిన తిరువనంతపురంలోని ఎకెజి భవన్ వద్ద కిలోమీటర్ల తరబడి ప్రజలు బారులు తీరారు. గంటలు గడిచే కొద్దీ వీరి సంఖ్య పెరుగుతూనే ఉంది. తమ ప్రియతమ కామ్రేడ్‌ను కడసారి చూసేందుకు, విప్లవ నివాళులు అర్పించేందుకు జనం వెల్లువలా కేరళ నలుమూలల నుండి కదులుతూనే ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లను చేయాల్సివచ్చింది. విఎస్‌గా కేరళ ప్రజానీకం ప్రేమగా పిలుచుకునే విఎస్ అచ్యుతానందన్ కమ్యూనిస్టు పార్టీలో సాధారణ కార్యకర్త నుండి సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుని వరకు వివిధ బాధ్యతలు నిర్వహించారు. వ్యవసాయ కార్మిక-కార్మిక ఉద్యమాల్లో జాతీయస్థాయిలో తనదైన గుర్తింపు పొందారు. కేరళ ముఖ్యమంత్రిగా ఆ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేశారు. ఇఎంఎస్ నంబూద్రిపాద్ హయాంలో ప్రారంభమైన ప్రజా ప్రణాళికను ఆచరణలోకి తీసుకువచ్చిన నేతగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిని పొందారు.

నిత్యం పోరాడక తప్పని స్థితిఉండే నిరుపేద కుటుంబంలో జన్మించిన అచ్యుతానందన్ చదువును మధ్యలోనే మానేసి పనికి వెళ్లాల్సివచ్చింది. అక్కడే తనతోటి వారు పడుతున్న వర్ణనాతీతమైన బాధలను ఆయన చూశారు. తాను స్వయంగా వాటిని అనుభవించారు. ఆ సమయంలోనే కేరళ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పి. కృష్ణ పిళ్ళైతో అయిన పరిచయం ఆయన జీవితాన్ని మలుపు తిప్పింది. కుట్టనాడ్ వ్యవసాయ కార్మికుల ఉద్యమం , స్వాతంత్ర్య పోరాటం, పున్నప్ర-వాయలార్ ఉద్యమం ఇలా ఎన్నో పోరాటాల్లో అలుపెరగని యోధునిగా, ఆధునిక కేరళ నిర్మాతగా ఆయనను నిలిపింది. తొలుత ఫ్యాక్టరీ కార్మికుడైన వి.ఎస్., కొబ్బరి కార్మికుల సంఘంలో చురుకుగా పాల్గొన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ సభ్యుడయ్యారు. 1943లో కోజికోడ్‌లో జరిగిన పార్టీ మొదటి రాష్ట్ర మహాసభకు ప్రతినిధిగా హాజరయ్యారు. 1944 నుండి వ్యవసాయ కార్మిక రంగంలో పనిచేశారు. ఒక పోరాటం తరువాత మరో పోరాటం, ఆ క్రమంలో భాగంగా సర్కారీ హింసకు గురయ్యారు. పోలీస్ దెబ్బల్లో ఆయన కాలిలోకి దిగిన లోతైన బాయ్‌నెట్ ఏర్పాటు చేసిన గాయపు మచ్చ పాలకవర్గపు హింసారీతికి నిదర్శనంగా చివరి వరకు మిగిలిపోయింది. ఈ క్రమంలోనే ఎనిమిది సంవత్సరాల అజ్ఞాత జీవితాన్ని విఎస్ గడిపారు. భారత -చైనా సరిహద్దు వివాదం నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన్ను సంవత్సరం పాటు జైలులో నిర్బంధించింది.

కమ్యూనిస్టులు పార్లమెంటరీ పని ఎలా నిర్వహించాలనడానికి ఆయన ఉదాహరణగా మారారు. ఎల్‌డిఎఫ్ కన్వీనర్‌గా,ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడుగా, ముఖ్యమంత్రిగా ఇలా అన్ని పదవుల్లోనూ ఇది స్పష్టంగా కనిపించింది. ప్రతిపక్ష నాయకుడిగా అవినీతికి వ్యతిరేకంగా ఆయన చేసిన అవిశ్రాంత పోరాటం ఆధునిక కేరళకు ముఖ్య లక్షణంగా మారింది. పెట్టుబడిదారులతో కలిసి కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ ప్రభుత్వం కేరళలోని వనరులను దోచుకోవడానికి చేసిన అన్ని ప్రయత్నాలను ఆయన తిప్పికొట్టారు. ఉవ్వెత్తున సాగిన పోరాటల ఫలితంగా 2006 నుండి-2011 వరకు ఆయన నాయకత్వంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఏర్పడింది. ఆదర్శంగా నిలిచింది. 1996 నుండి 2005 వరకు దేశాభిమాని పత్రికకు ఆయన ప్రధాన సంపాదకుడిగా కూడా వ్యవహరించారు. 1964లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించిన 32 మంది కౌన్సిల్ సభ్యుల్లో విఎస్ కూడా ఒకరు. విఎస్ మరణంతో ఆ తరం సంపూర్ణంగా నిష్క్రమించింది. అయినా, వారి ఆశయాలు బతికే ఉన్నాయి. వాటి సాధనకు కృషి చేయడమే పోరాట యోధులకు అర్పించే నివాళి!

స్మృతి

కెప్టెన్ లక్ష్మీ సెహగల్ జీవితం గొప్ప స్ఫూర్తిదాయకమైనది. ఆ రోజుల్లోనే వైద్య విద్యను అభ్యసించారు. సుభాష్ చంద్రబోస్ ఇండియన్ నేషనల్ ఆర్మీలో రాణి ఝాన్సీ రెజిమెంట్‌కు కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించారు. స్వాతంత్ర్యానంతరం కాన్పూర్‌లో స్థిరపడి పేదసాదలకు డాక్టర్‌గా వైద్య సేవలందించారు. వామపక్షాల అభ్యర్థిగా రాష్ట్రపతి పదవికి పోటీ పడ్డ తొలి మహిళ డాక్టర్ లక్ష్మీ సెహగల్.
జననం: 24.10.1914
మరణం: 23.7.2012

విశ్లేషణ

పాఠ్యాంశాలు మార్చుకున్నంత మాత్రాన సైన్సు, చరిత్ర మారవు!

డా॥ దేవరాజు మహారాజు

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పాఠశాల పాఠ్యగ్రంథాల నుంచి సైన్సు, చరిత్రకు సంబంధించి పలు అంశాలను తొలగించింది. నిజానికి అవి అత్యంత ముఖ్యమైన అంశాలు. జీవ పరిణామాన్ని విజ్ఞాన శాస్త్ర సిలబస్‌లో లేకుండా చేయడం-తాము నమ్మే సృష్టి సిద్ధాంతాన్ని రాబోయే తరాలు నమ్ముతూ ఉండాలనుకోవడం నేటి ఆరెస్సెస్-బిజెపి ప్రభుత్వ విధానం. అలాగే చరిత్ర పాఠ్య పుస్తకాల నుండి మొత్తానికి మొత్తంగా మొఘలుల పాలనా కాలాన్ని తొలగించడం ఆరెస్సెస్-బిజెపి విద్వేష విధానానికి అనుగుణంగా చేసిందే! టిప్పు సుల్తాన్ దేశ భక్తిని మరుగు పరచడం కూడా అలాంటిదే!! ముస్లింలు, మైనార్టీలు, దళితులంటే వారికున్న ద్వేష భావాన్ని ప్రత్యక్షంగా చూపించడమే! పాఠ్యగ్రంథాల సిలబస్‌లు మార్చుకున్నంత మాత్రాన అసలు చరిత్ర మారదు కదా? చారిత్రక ఆనవాళ్ళు తుడిచి పెట్టుకుపోవు కదా? ఆర్కియాలజీ విభాగం వారి రిపోర్టులూ, ప్రపంచ వ్యాప్తంగా వందల మంది చరిత్రకారులు రాసిన చరిత్ర గ్రంథాలు మాట్లాడుతూనే ఉంటాయి కదా? ఆయా విషయాల మీద వాస్తవికతకు అద్దం పడుతూ వెలువడిన సినిమాలు, నాటకాలు, ఇతర సృజనాత్మక రచనలు నేటి ప్రభుత్వపు వక్రీకరణ, ప్రచారాల్ని బట్టబయలు చేస్తూనే ఉంటాయి కదా?

మొఘలుల చరిత్ర ఏదో కొద్ది కాలానిది కాదు. ఈ నేల మీద పరిపాలన సాగిస్తూ, సుమారు నాలుగు శతాబ్దాల పాటు ఇక్కడే పాతుకుపోయింది. అంతే కాదు, ఈ దేశంలో అంతర్భాగమై పోయింది. మొఘలుల తర్వాత వచ్చిన బ్రిటీషు వారు ఈ దేశాన్ని దోచుకుపోయారు. దోచుకున్నది తీసుకుపోయి బ్రిటన్‌లో పెట్టుకున్నారు. ఉదాహరణకు మన ప్రాంతం నుండి తీసుకుపోయిన కోహినూర్ వజ్రం. బ్రిటిష్ రాణి కిరీటంలో ధగధగా మెరిసింది కదా? మరి మొఘలులు ఎత్తుకు పోయింది ఏమిటి? దోచుకుంటే అది వారెక్కడికి తీసుకుపోయారు?- అని భావి తరాల పౌరులు ప్రశ్నలు సంధించరా? మొట్టమొదట దేశంలోకి ప్రవేశించిన బాబర్ తప్ప, మిగిలిన మొఘల్ చక్రవర్తులందరూ ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి ఇక్కడే కన్నుమూశారు కదా? ఈ దేశపు మట్టిలో మట్టయి పోయారు. భారతీయ జన జీవితంలో కలసిపోయారు.

సాధారణ శకానికి పూర్వం ఎప్పుడో అశోక చక్రవర్తి పరిపాలించిన సువిశాలమైన భూభాగాన్ని మళ్ళీ మొఘలులు ఆక్రమించి సుస్థిరపరిచారు. ఇతర చొరబాటుదారులు దేశంలో చొరబడకుండా అడ్డుకుంటూ శత్రు దుర్భేద్యంగా నిలబడ్డారు. శతాబ్దాలు గడిచిపోతున్నా ప్రపంచ పర్యాటకులు మొఘలుల కట్టడాలను చూడడానికి విపరీతంగా వస్తున్నారు కదా? తాజ్‌మహల్, లాల్ ఖిల్లా, హుమాయూన్ సమాధి, ఆగ్రా కోట, బులంద్ దర్వాజు వంటివన్నీ యునెస్కో వరల్డ్ హెరిటేజ్ స్థాపాలుగా గుర్తింపు పొందాయి కదా? కాదంటారా? రోజూ వేల మంది సందర్శకులకు ఆ కట్టడాల నేపథ్యం తెలియనీయకుండా జాగ్రత్త పడతారా? అక్బరు, షాజహాన్ పేర్లు బయటికి రానీయకుండా బిజెపి పాలనలో మోడీ చక్రవర్తి అవి కట్టించాడని చెప్పుకుంటారా? చెప్పుకున్నా చెప్పుకుంటారు. ఆశ్చర్య పడాల్సింది ఏమీ లేదు. వారి అబద్ధపు ప్రచారాలు, ఆర్భాటాలు ఎంత దిగజారుడు స్థాయిలో ఉంటున్నాయో రోజూ చూస్తూనే ఉన్నాం కదా? ఇక, తామే ఎల్లకాలమూ అధికారంలో ఉంటామన్న భ్రమలో నేటి ప్రభుత్వ పెద్దలు ఉన్నట్టుంది. కాల ప్రవాహంలో మార్పు సహజం అని గ్రహించలేక పోతున్నారు. గతంలో హిట్లర్ కూడా ఇలాగే మార్పులు చేయించాడు. మరి ఎల్లకాలమూ అధికారంలో ఉండలేక పోయాడు కదా!

ఇక సైన్సు పాఠ్యగ్రంథాల నుండి జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడం గురించి చూద్దాం. మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరూ తప్పక తెలుసుకోవాల్సిన అంశం-జీవ పరిణామం. ఇది ఏ ఒక్క దేశానికో సంబంధించిన విషయం కాదు. కేవలం జీవశాస్త్రం అభ్యసించే విద్యార్థులు మాత్రమే చదువుకునేది కూడా కాదు. ప్రపంచ పౌరులందరూ అధ్యయనం చేయాల్సిన విషయం. అర్థం చేసుకోవాల్సిన విషయం. చదువు లేని వారు సైతం చదువుకున్న వారిని అడిగి, సారాంశం తెలుసుకోవాల్సిన విషయం. కొన్ని లక్షల ఏళ్ళ పాటు కొనసాగిన మానవుడి తొలి దశలు ఏవో, అవి ఎంతెంతగా సంఘర్షిస్తూ వచ్చాయో-వాతావరణ పరిస్థితులను ఎలా ఎదుర్కుంటూ వచ్చాయో-ఎప్పటికప్పుడు కొత్త విషయాలు అవగతం చేసుకుంటూ, ఎదుగుతూ, పరిణామం చెందుతూ ఇప్పటి ఈ స్థితికి ఎలా చేరుకున్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉంది! ఏక కణ జీవుల నుండి, బహు కణ జీవుల నుండి, వెన్నెముక లేని జంతువుల్లో జరిగిన జీవ పరిణామం-తొలి దశ అయితే...అందులో నుండి వెన్నెముక గల జీవులు-చేపలు, ఉభయచరాలు-సరీసృపాలు, పక్షులు-ఆ తర్వాత హెుమినిడికి చెందిన వానరాలు, అందులో నుండి తొలి మానవ దశలు రావడం మలి దశ.

ఒకానొక కాలంలో ఎన్నో తొలి మానవ దశలు కలిసి, ఏకకాలంలో ఈ నేల మీద సంచరించాయి. ఆహారం కోసం పోటీపడి కొట్లాడుకున్నాయి. అలా ఆ ఘర్షణల్లో తెలివైన జాతి-"హోమో సేపియన్" గెలుస్తూ, తన జాతిని కొనసాగించుకుంటూ వచ్చింది. మిగిలిన జాతులన్నీ క్రమంగా అంతరించిపోయాయి. "హోమో"-అనేది మానవ జాతికి సంబంధించిన "జీనస్". "సేపియన్"-అనేది స్పీసిస్. "సేపియన్" అంటే వివేకం గలది అని అర్థం. సేపియన్‌గా ఈ భూమి మీద బతకుతున్నందుకు ప్రతి ఒక్కరూ తమ వివేచనను ఉపయోగిస్తూ ఉండాలి! అందువల్ల ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడ ఏ మూలలో ఉన్న మానవుడైనా, అతను "హోమో సేపియనే"-అంటే, మనుషులంతా ఒక్కటే అని కదా అర్థం. ఆ రకంగా ప్రతి మనిషీ విశ్వ మానవుడే! అనాగరికతను వదిలేస్తూ మనిషి నాగరికుడిగా ఎలా తయారయ్యాడో, మనిషి కేంద్రంగా అతను ఆధునిక, అత్యాధునిక యుగాలను ఎలా నిర్మించుకుంటూ వచ్చాడో తెలుసుకోవాలంటే తప్పదు ప్రతి ఒక్కరూ జీవ పరిణామ శాస్త్రం చదువుకోవాల్సిందే!

దైవ విశ్వాసంలో నిండా మునిగి, ఆత్మ, పరమాత్మ, పునర్జన్మ లాంటి అంధ విశ్వాసాల్లోనే జీవన సత్యం ఉందనుకునే వారికి జీవ పరిణామం అక్కర లేదు-అసత్యాలను పూర్తిగా నమ్ముతూ, నిజాలకు రుజువులడిగే అతి తెలివిగాళ్ళకు జీవ పరిణామ శాస్త్రం అక్కర లేదు. ఆత్మ విశ్వాసాన్ని తొక్కిపెట్టి, మూఢ విశ్వాసానికి భజనలు చేసే వారికి అవును జీవపరిణామం అక్కర లేదు.

జీవపరిణామ శాస్త్రం హేతువాదానికి మూలం! మానవ వాదానికి మూలం! స్వేచ్ఛాలోచనకు మూలం! విశ్వదృష్టికి మూలం! జీవ పరిణామమంటే చీకటి లోంచి వెలుగులోకి చేసిన ప్రయాణం! అజ్ఞానం లోంచి జ్ఞానం లోకి చేసిన ప్రయాణం! మనిషి, మనిషి విలువను తెలుసుకోవడానికే మానవ జీవ పరిణామం గురించి తెలుసుకోవాలి!

మరి వీటిలో ఏ ఒక్కటి గుర్తించలేని వారు, భరించలేని వారు ప్రస్తుతం అధికారంలో ఉన్నారు కాబట్టి, వారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. రాబోయే తరాల్ని శాస్త్రీయ దృష్టి నుండి నిర్వీర్యం చేయడానికి పూనుకున్నారు.

ఏ ప్రభుత్వమైనా ముఖ్యంగా చేయాల్సినవి రెండు పనులు. 1. విద్య 2. వైద్యం-దేశ ప్రజలకు బాధ్యతతో అందించాలి! వైద్యం సమకాలీన సమాజంలో బతికి ఉన్న పౌరులకు మాత్రమే పనికొస్తుంది. కానీ, విద్య-రాగల భవిష్యత్ తరాలకు కూడా అందుతూ ఉండేది. సరైన విద్య అందించకుండా ఒక తరాన్ని తయారు చేస్తే, దాని ప్రభావం రాబోయే ఎన్నో తరాల మీద పడుతుంది. ఆలోచించి చూడండి-వైద్యం కన్నా విద్య ఎంత ముఖ్యమైందో.

వైద్యం చాలా అవసరమే. దేశ పౌరులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తరాలు ఆరోగ్యంగా పుడతాయి. నిజమే! కానీ, అధిక సంఖ్యలో అజ్ఞానులు పుట్టినందువల్ల దేశానికి ఏం లాభం? సమాజ గతిని మార్చే జ్ఞానులు కొంతమందైనా తయారు కావాలి కదా? అందుకే ప్రభుత్వాలు హేతుబద్ధమైన విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలి. మనకు నిత్య జీవితంలో అందుబాటులోకి వస్తున్న అనేకానేక వైజ్ఞానిక పరికరాలు ప్రజా జీవనం నుండి ఏ కొద్ది మంది శాస్త్రజ్ఞులో కనుగొన్నవి. మరి కొద్ది మంది సాంకేతిక నిపుణులు తయారు చేస్తున్నవీను! అత్యధిక ప్రపంచ జనాభా వాటిని సుఖంగా, సులభంగా వాడుకుంటోంది కదా?

సమాజ గతిని మార్చగల శక్తి సామర్థ్యాలు ఎప్పుడైనా సమాజంలో ఏ కొద్ది మందికో ఉంటాయి. ఆ కొద్ది మంది తయారు కావడానికి ప్రభుత్వాలు అన్ని అవకాశాలు కల్పించాలి. అంతేగాని, మెదళ్ళు కత్తిరించి, రెక్కలు కత్తిరించి మాటను కత్తిరించి, ఆలోచనను కత్తిరించి ప్రభుత్వం వివేకవంతుల్ని తయారు చేయలేదు. పాఠ్య పుస్తకాల్లోంచి అవసరమైన విషయాలు తొలగించడమంటే, నిజాల్ని తొక్కి పెట్టడమే. సమాజాన్ని నిస్సత్తుగా మార్చడమే. యువత జ్ఞాన సంపన్నులై ఎక్కడ ప్రశ్నలు సంధిస్తారోనని ఒక రకంగా ప్రస్తుత ప్రభుత్వం భయపడుతున్నట్టుగా ఉంది. నిజాల్ని దాచిపెట్టి తమ హిందుత్వ ఎజెండాను తెచ్చి, సృష్టి సిద్ధాంతాన్ని బాలబాలికల మెదళ్ళలో కూర్చి, రాజ్యాంగాన్ని పక్కకు తోసి, మను స్మృతిని వాడుకలోకి తేవాలన్నది ఆరెస్సెస్ బిజెపిల ఉద్దేశం. ఆ దిశలో వాళ్ళు మొదటి నుండి పని చేస్తున్నారు. సమస్యలు ఎదురైనప్పుడు కాళ్ళ బేరానికి రావడం వాళ్ళకు అలవాటు. బ్రిటీష్ వారికి క్షమాపణలు చెప్పి స్వాతంత్రోద్యమంలో ఆనాటి యువతీ యువకులు పాల్గొనకుండా అడ్డుకున్నది వీరే. నెహ్రూ ప్రభుత్వంలో హోం మంత్రి సర్దార్ పటేల్ ఆరెస్సెస్‌ను నిషేధిస్తే క్షమాపణలు చెప్పి బయట పడింది వీరే. తమ కార్యకర్తల్ని విడిపించుకోవడానికి ఇందిరా గాంధీ ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పి నాటి ఎమర్జెన్సీని బలపరిచింది వీరే. ఇప్పుడు మళ్ళీ వారే అప్పటి ఎమర్జెన్సీని విమర్శిస్తున్నారు-నిజాయితీ లేదు. నిబద్ధత లేదు. నిజాలు మాట్లాడరు. అక్రమ మార్గాల్లో ఎన్నికై వస్తారు. బలం లేకపోయినా, రెండు ఊతకర్రల్ని చంకనేసుకుని కుంటుతారు. పని శూన్యం. ప్రచారం అమోఘం!!

మొఘలులు ముస్లింలు గనక, ఈ దేశంలోని హిందువులంతా వారిని ద్వేషించాలన్నది అధికారంలో ఉన్న అతిపెద్ద రాజకీయ పార్టీ భావిస్తోంది. ఆ 'భావన' దేశ ప్రజల్లో కలగడానికి ఎన్ని మారణకాండలైనా జరిపిస్తుంది. మహిళల్ని నగ్నంగా వీధుల్లో తిప్పినా బాధపడదు. ఇ.డి, సి.బి.ఐ, కోర్టులు వంటి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసి వాటితో ఊడిగం చేయించుకుంటున్న విధంగానే, ఇప్పుడు ఎన్.సి.ఇ.ఆర్.టి ని కూడా మార్చుకుంటోందని ఈ దేశ పౌరులు ఆందోళన పడుతున్నారు. కార్యాచరణకు సిద్ధపడుతున్నారు.

/ వ్యాసకర్త కవిరాజు త్రిపురనేని జాతీయ పురస్కార తొలి గ్రహీత, బయాలజీ ప్రొఫెసర్ /



> **జీవ పరిణామాన్ని విజ్ఞాన శాస్త్ర సిలబస్‌లో లేకుండా చేయడం-తాము నమ్మే సృష్టి సిద్ధాంతాన్ని రాబోయే తరాలు నమ్ముతూ ఉండాలనుకోవడం నేటి ఆరెస్సెస్-బిజెపి ప్రభుత్వ విధానం. అలాగే చరిత్ర పాఠ్య పుస్తకాల నుండి మొత్తానికి మొత్తంగా మొఘలుల పాలనా కాలాన్ని తొలగించడం- ఆరెస్సెస్, బిజెపి విద్వేష విధానానికి అనుగుణంగా చేసిందే! టిప్పు సుల్తాన్ దేశ భక్తిని మరుగు పరచడం కూడా అలాంటిదే!! ముస్లింలు, మైనార్టీలు, దళితులంటే వారికున్న ద్వేష భావాన్ని ప్రత్యక్షంగా చూపించడమే! పాఠ్యగ్రంథాల సిలబస్‌లు మార్చుకున్నంత మాత్రాన అసలు చరిత్ర మారదు కదా? చారిత్రక ఆనవాళ్ళు తుడిచి పెట్టుకుపోవు కదా? ఆర్కియాలజీ విభాగం వారి రిపోర్టులూ, ప్రపంచ వ్యాప్తంగా వందల మంది చరిత్రకారులు రాసిన చరిత్ర గ్రంథాలు మాట్లాడుతూనే ఉంటాయి కదా? ఆయా విషయాల మీద వాస్తవికతకు అద్దం పడుతూ వెలువడిన సినిమాలు, నాటకాలు, ఇతర సృజనాత్మక రచనలు నేటి ప్రభుత్వపు వక్రీకరణ, ప్రచారాల్ని బట్టబయలు చేస్తూనే ఉంటాయి కదా?**

అభిప్రాయం

ఇదేనా మోడీ పాలనలో జరిగిన అభివృద్ధి?

ఎం. సూర్యారావు

కేంద్రంలో మోడీ అధికారం చేపట్టి పదకొండేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని...దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని, పేదరికం తగ్గిందని, జిడిపి పెరిగిందని... బిజెపి నేతలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. వాస్తవాలు మాత్రం మరోలా వున్నాయి.

బిజెపి చెబుతున్న అభివృద్ధి ఎలా ఉందో ప్రతి ఏడాది ఫోర్బ్స్ విడుదల చేస్తున్న నివేదిక చూస్తే తెలిసిపోతుంది. ఈ నివేదిక ప్రకారం మన దేశంలో 2014లో 70 మంది బిలియనీర్లు ఉంటే, 2025 నాటికి మూడు రెట్లు పెరిగి 205 మంది అయ్యారు. వీరి సంపద 206 బిలియన్ డాలర్ల నుండి 941 బిలియన్ డాలర్లకు (రూ.15.60 లక్షల కోట్ల నుండి రూ.78 లక్షల కోట్లు) పెరిగింది. దేశ జిడిపి రెండు రెట్లు పెరిగితే, వీరి సంపద నాలుగు రెట్లు పెరిగింది. మిలియనీర్లు 2.5 లక్షల మంది నుండి 7.96 లక్షలకు పెరిగారు. పన్నుల మినహాయింపు, బ్యాంకు రుణాల రద్దు తదితర రూపాలలో దోచిపెట్టడం మూలంగా వీరి సంపద ఒకేసారి పెరిగిపోయింది. దేశ సంపద ఒక్క శాతం మంది దగ్గర 51 శాతం పోగుబడి మిగిలిన 99 శాతం మంది దివాలా తీశారు. ఇదే బిజెపి ప్రభుత్వం చెబుతున్న అభివృద్ధి. ఇది కార్పొరేట్ల అభివృద్ధి. ప్రజల అభివృద్ధి కాదు.

పేదరికం తగ్గిందా?

నిన్నగాక మొన్న ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశంలో పేదరికం 5.3 శాతానికి తగ్గింది. మరోవైపు సరైన తిండి లేక 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో బాధ పడుతున్నారని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. పేదరికం తగ్గితే, తిండి లేనివారు ఎలా పెరిగారు? అత్యంత పేదరిక దేశాల్లో రోజుకు 2.15 డాలర్లు (రూ.179.30) లోపు ఆదాయం వచ్చిన వారు పేదలు. మనలాంటి దేశాల్లో రోజుకు 3.15 డాలర్లు (రూ.262) ఆదాయం లేనివారు పేదలు. ఇది ప్రపంచ బ్యాంకు లెక్క. భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు రూ.137, పట్టణాల్లో రూ.233 మాత్రమే సంపాదిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం చేసిన గృహ వినియోగదారుల సర్వే (హెచ్.సి.పి.ఎస్) తేల్చింది. అత్యంత పేద దేశాలలో కన్నా మన దేశంలో గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న వారి సంపాదన తక్కువ. ఈ లెక్కన గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న 61 శాతం మంది పేదలే. పట్టణాల్లో 3.15 డాలర్లు కన్నా తక్కువ సంపాదిస్తున్న వారందరూ పేదలే. కాబట్టి పేదరికం తగ్గిందని ప్రపంచ బ్యాంకు చెప్పిన లెక్క తప్పు.

పేదరికం మూలంగా 52.6 శాతం మంది బాలలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం వంటి ఏదో ఒక రకమైన సమస్యతో బాధపడుతున్నారని కుటుంబ ఆరోగ్య సర్వే చెప్పింది. 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో ఉన్నారని ఇప్పుడు గణాంక శాఖ చెప్పింది. అందుకే కేంద్ర ప్రభుత్వం పౌర సరఫరాల ద్వారా 81.30 కోట్ల మందికి 2028 వరకు ఉచితంగా ఐదు కేజీల బియ్యాన్ని ఇవ్వాలని నిర్ణయించింది. ఈ 11 ఏళ్లలో కార్మికుల వేతనాలు 0.1 నుండి 1.1 శాతం మధ్య పెరిగాయి. అది కూడా గ్రామీణ ప్రాంతాల్లోనే. నిత్యవసరాల ధరలు మాత్రం 63 శాతం, విద్య, వైద్యం, ఇతర ధరలు 180 శాతం పెరిగాయని వినియోగదారుల ధరల సూచిక చెప్పింది. ఈ పదకొండేళ్లలో కార్మికుల వేతనాలు పెరగలేదు. నిజవేతనాలు తగ్గాయి. ధరలు పెరిగాయి. మరి పేదరికం ఎలా తగ్గింది? ఈ వాస్తవాలను వదిలేసి నీతి ఆయోగ్ పేదరికం తగ్గిందని చెప్పింది. దానినే ప్రపంచబ్యాంకు వల్లె వేసింది. పై వాస్తవాలను పరిగణించకుండా పేదరికం తగ్గిందని ప్రచారం చేయడం మోడీ ప్రభుత్వం ఆడుతున్న మరో పెద్ద అబద్ధం.

నిరుద్యోగ యువతకు మోడీ ప్రభుత్వ ద్రోహం

2014 నుంచి 2022 మధ్య కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు 22.03 కోట్ల మంది నిరుద్యోగులు (యు.పి.ఎస్.సి, ఐ.బి.పి.ఎస్ వంటి సంస్థలు ప్రకటించిన ఖాళీ పోస్టులకు) దరఖాస్తు చేశారు. వారిలో 7,22,311 (కేవలం 0.3 శాతం) మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. 2023లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఖాళీ పోస్టులే 9.64 లక్షలు. అంటే 11 సంవత్సరాలలో ఇచ్చిన ఉద్యోగాల కన్నా నింపకుండా మిగుల్చుకున్న ఉద్యోగాలే ఎక్కువ. పహల్గాం సమయంలో అవసరమైన సైనికులు మన దగ్గర లేరని, లక్ష పోస్టులు ఖాళీగా ఉన్నాయని మాజీ సైనిక అధికారులు ఆందోళన చెందిన విషయం మనకు తెలుసు. రైల్వేలో 3.5 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఐఐటి, ఐఐఎం, ఐఐఐటి, ఎన్ఐటి వంటి ప్రసిద్ధ విద్యాసంస్థల్లో 56.18 శాతం బోధన, బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల్లో 2014లో 17.3 లక్షల ఉద్యోగులు ఉంటే 2024 నాటికి 14.6 లక్షలకు కుదించబడ్డారు. బ్యాంకుల్లో లక్ష ఉద్యోగాలు ఖాళీ. లక్షల్లో పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయకుండా యువతను మోడీ ప్రభుత్వం మోసం చేస్తున్నది.

వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే ....

ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఆర్ఎస్ఎస్-బిజెపిలు మతోన్మాదాన్ని, జాతి ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయి. ఈ కాలంలో 834 మత ఘర్షణలు జరిగితే అందులో 640 నిజమని నిరూపితం అయ్యాయి. గతంలో గో గూండాలు చేసిన దాడుల వలన 44 మంది హత్యకు గురయ్యారు. అందులో మైనారిటీలే 36 మంది. 280 మంది దాడులకు, అత్యాచారాలకు గురయ్యారని హ్యూమన్ రైట్స్ వాచ్ పేర్కొంది. 2014-2022 మధ్య 206 దాడులు జరిగితే 850 మంది బాధితులయ్యారని ఎ.సి.ఎల్.ఇ.డి అనే ఎన్.జి.ఒ తెలిపింది. వాస్తవాలు భయంకరంగా ఉండడం వలనే 2017 తర్వాత గో గూండాల దాడులు అధికారికంగా లెక్కించడమే ఆపివేసిందని 2021లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు తెలియజేసింది. మొత్తం లెక్కించి ఉంటే ఆ డేటా ఎంత భయంకరంగా ఉండేదో మోడీకే ఎరుక. ఇన్ని వైఫల్యాల మూలంగానే అంతర్జాతీయ వేదికల మీద, ర్యాంకులలో ఇండియా స్థానం నానాటికి పడిపోతున్నది. అయినా మోడీ ప్రభుత్వం అబద్ధాలు చెబుతూ కాలం వెళ్లదీస్తోంది. ఈ అబద్ధాలపై మత అసహనానికి బలైపోతున్న మైనారిటీలు, ఆకలితో అలమటించే ప్రజలు, నిరుద్యోగ యువత, కార్మిక, కర్షక వర్గం, బడుగు, బలహీన వర్గాలు, ఐక్యంగా పోరాడాల్సిన సమయమిది.

> **ఈ పదకొండేళ్లలో కార్మికుల వేతనాలు 0.1 నుండి 1.1 శాతం మధ్య పెరిగాయి. అది కూడా గ్రామీణ ప్రాంతాల్లోనే. నిత్యవసరాల ధరలు మాత్రం 63 శాతం, విద్య, వైద్యం, ఇతర ధరలు 180 శాతం పెరిగాయని వినియోగదారుల ధరల సూచిక చెప్పింది. ఈ పదకొండేళ్లలో కార్మికుల వేతనాలు పెరగలేదు. నిజవేతనాలు తగ్గాయి. మరి పేదరికం ఎలా తగ్గింది? ఈ వాస్తవాలను వదిలేసి నీతి ఆయోగ్ పేదరికం తగ్గిందని చెప్పింది. దానినే ప్రపంచబ్యాంకు వల్లె వేసింది.**



మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

కవిత్వం

వెనక బెంచ్

వెనక బెంచ్ ముద్రలకు
పలికింది కేరళ మంగళం
ఇది కదా...! శాస్త్రీయతకు
పెద్ద పీట వేయడం
శాస్త్రీయ ఆలోచన అంటేనే ... !
అదిరిపాటు కొందరికి
నవ్య భావాల పొందికను
చూస్తేనే సలపరం వారికి
శాస్త్రీయంగా ఆలోచించడం
అదేదో అర్థంకాని పండిత భాష
అనుకుంటారు కొందరు
శాస్త్రీయత అనగానే
అయోమయంగా భృకుటి
ముడేస్తారు మరికొందరు
సామాజ హితాన్ని కోరి
భౌతిక ఔన్నత్యానికి లోబడి
ఆచరణలో నిరూపితం కాబడిన
అభివృద్ధికర అంశాల ప్రాతిపదిక
సృజనశీల వికాస చంద్రికనే
శాస్త్రీయత.
శాస్త్ర సమ్మత భావల
నడుమ సాగే సంఘర్షణే శాస్త్రీయత
ఎక్కడ అభ్యుదయ ఆలోచనలు
పొందికగా పెనవేసుకు పోతాయో... !
ఎక్కడ ప్రగతి కోసం పెనుగులాట
అలుపెరుగక కొనసాగుతుందో...!
అక్కడ పురోగమి శక్తులు
పరవళ్లు తొక్కుతూ
వెనక బెంచ్ ఆలోచనలను
మెడ పట్టి వెనక్కి నెట్టి పారేస్తాయి.
సృజనశీల ఆలోచనల సారం
అది ఏదైనా... ! ఎక్కడున్నా...!
అనుసరించడమేగా...!
పురోగామి లక్షణం.

- వి. రాజగోపాల్,
విజయనగరం, సెల్: 9133084262
(కేరళలో వెనుక బెంచ్ క్లాస్‌రూమ్ అమరికను తొలగించివేసిన సృజనశీల యోచనను అభినందిస్తూ)

మత ఘర్షణల్లో పదేళ్ల క్రితం మరణించిన వారి పేర్లు!

మధ్యప్రదేశ్‌లో ఎఫ్‌ఐఆర్ నమోదుపై సర్వత్రా ఆగ్రహం

భోపాల్ : మధ్యప్రదేశ్‌లో ఇటీవల జరిగిన మతఘర్షణలపై నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్‌లో పదేళ్ల క్రితం మరణించిన ఇద్దరి పేర్లు ఉండటం సంచలనంగా మారింది. ఎఫ్‌ఐఆర్‌లో నమోదు చేసిన మిగిలిన నిందితుల్లో ఒకరు ఘర్షణ సమయంలో ఆ ప్రాంతంలోనే లేరు. ఎఫ్‌ఐఆర్ ప్రకారం రాష్ట్రంలోని విదిష జిల్లా జిసోడా సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే బరేత్ గ్రామంలో ఈ నెల 17న రెండు గ్రూపుల మధ్య మతఘర్షణలు చెలరేగాయి. రెండు గ్రూపులు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఎఫ్‌ఐఆర్‌లో పదేళ్ల క్రితం మరణించిన ఇద్దరి పేర్లు ఉన్నట్లు ఒక గ్రూపు గుర్తించి, ఈ నెల 21న జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై విచారణకు ఒక సబ్ డివిజనల్ పోలీస్ అధికారిని నియమించారు. ఈ వివాదంపై అదనపు పోలీస్ సూపరింటెండెంట్ ప్రశాంత్ చౌబే మీడియాతో మాట్లాడుతూ ఎఫ్‌ఐఆర్‌పై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. 'కొన్నిసార్లు ఎఫ్‌ఐఆర్‌లో పొరపాట్లు జరుగుతాయి. చనిపోయిన వ్యక్తుల పేర్లతో ఛార్జిషీట్ దాఖలు చేయడం తీవ్రమైన సమస్య. ఎఫ్‌ఐఆర్ దశలో ఏదైనా తప్పులు జరిగితే సరిదిద్దుతాం' అని చెప్పారు.

అణు కార్యక్రమాన్ని ఆపం : ఇరాన్

టెహ్రాన్ : అణు కార్యక్రమాన్ని ఆపేది లేదని ఇరాన్ స్పష్టం చేసింది. దానిపై చర్చలకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. అమెరికా, ఇజ్రాయిల్ దాడుల కారణంగా తమ అణు స్థావరాలకు నష్టం వాటిల్లడంతో ప్రస్తుతానికి ఆ కార్యక్రమం నిలిచిపోయిందని, కానీ దానిని వదులుకునే ప్రశ్నే లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తెలిపారు. అణు కార్యక్రమం తమ శాస్త్రవేత్తలు సాధించిన విజయమని, అన్నింటికంటే అది తమకు గర్వకారణమని ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు.

పరస్పర ప్రయోజనాలు కలిగేలా ఉంటే అణు కార్యక్రమంపై అమెరికాతో చర్చలకు సిద్ధమేనని అరాగ్చీ తెలిపారు. గతంలో ఒకసారి అణు కార్యక్రమంపై చర్చలు జరిపామని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు మరోసారి అందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అణు శుద్ధి కార్యక్రమంపై దాడుల ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని, ఆ పని పూర్తయిన తర్వాత అంతర్జాతీయ అణు శక్తి సంస్థ (ఐఎఇఎ)కు నివేదిక అందజేస్తామని అన్నారు. ఐఎఇఎ తమ సహకారం కొనసాగుతోందని అరాగ్చీ తెలిపారు. ఈ ఏడాది ప్రారంభంలో అణు కార్యక్రమంపై రెండు దేశాల మధ్య చర్చలు జరిగిన విషయం తెలిసిందే. తన అణు కార్యక్రమం ప్రజా ప్రయోజనాల కోసమేనని ఇరాన్ చాలా కాలంగా చెబుతోంది. అమెరికా, ఇరాన్ మధ్య మే ఒప్పందం కుదిరే అవకాశాలు కన్పించినప్పటికీ ఇజ్రాయిల్ ఆకస్మిక దాడుల కారణంగా చర్చలు ఆగిపోయాయి. ఆ తర్వాత అమెరికా కూడా ఇరాన్ అణు స్థావరాలపై బాంబు దాడులు జరిపింది.

నా ఆస్తులే జప్తు చేస్తారా?

- బ్రెజిల్ న్యాయమూర్తిపై బోల్సొనారో కుమారుడి చిందులు

బ్రసిలియా : బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జెయిర్ బోల్సొనారో మూడో కుమారుడు ఎడ్వర్డ్ బోల్సొనారో ఆస్తులను స్తంభింపజేస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి అలెగ్జాండర్ డి మొరాయెస్ ఆదేశాలు జారీ చేశారు. సామాజిక మాధ్యమాలలో ఎడ్వర్డ్ నిర్వహిస్తున్న కార్యకలాపాలు ఆయన అరెస్టుకు దారితీసే అవకాశాలు కూడా కన్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎడ్వర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై ఎదురుదాడికి దిగారు. న్యాయమూర్తి మొరాయెస్ నిర్ణయం అధికార దుర్వినియోగాన్ని సూచిస్తోందని ఎడ్వర్డ్ చెప్పారు. తండ్రిని రక్షించుకునేందుకు ఎడ్వర్డ్ వాషింగ్టన్ డిసిలో తిష్ట వేసి అమెరికా అధికారులతో మంతనాలు జరుపుతున్న విషయం తెలిసిందే. అమెరికాలో ఎడ్వర్డ్ కార్యకలాపాలపై జరుగుతున్న విచారణలో భాగంగా బ్రెజిల్ న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకున్నదని సిఎన్ఎన్ బ్రసిల్ తెలిపింది. మాజీ అధ్యక్షుడు బోల్సొనారోపై ఉన్న తిరుగుబాటు ఆరోపణలపై మొరాయెస్ విచారణ జరుపుతున్నారు.

27కి పెరిగిన 'బంగ్లా' విమాన మృతులు

- క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమం

ఢాకా : బంగ్లాదేశ్‌లో పాఠశాల భవనంపై కూలిన శిక్షణ విమానం ఘటనలో మృతుల సంఖ్య 27కి పెరిగింది. మరణించిన వారిలో 25 మంది చిన్నారులే ఉన్నట్టు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధి సైదుర్ రెహమాన్ మీడియా సమావేశంలో వెల్లడించారు. 170 మంది దాకా గాయపడ్డారని, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మంగళవారం సంతాపదినంగా పాటించామని తెలిపారు. ఈ ఘటనపై విచారణ కోసం ఉన్నతస్థాయి కమిటీని నియమించామని చెప్పారు.

ఢాకాలో సోమవారం మధ్యాహ్నం బంగ్లాదేశ్ వైమానిక దళానికి చెందిన శిక్షణ విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాలకే ఒక పాఠశాల భవనంపై కూలిపోయిన సంగతి తెలిసిందే. ప్రమాదం జరిగిన వెంటనే 20 మంది మరణించగా, రాత్రి సమయంలో గాయాలతో మరో ఏడుగురు మరణించారు. ఈ ప్రమాదంలో పైలెట్, విమాన లెఫ్టినెంట్ మొహమ్మద్ తౌకిర్ ఇస్లాం కూడా మరణించారు.

ధన్‌ఖర్ రాజీనామా వెనుక 'లోతైన కారణాలు'

- కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్

న్యూఢిల్లీ : ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ అనూహ్య రాజీనామా వెనుక ఆరోగ్య కారణాల కంటే 'చాలా లోతైన కారణాలు' ఉన్నాయని కాంగ్రెస్ పేర్కొంది. దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ మంగళవారం ఎక్స్‌లో సుదీర్ఘ పోస్ట్ చేశారు. "సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు ధన్‌ఖర్ రాజ్యసభలో బిజినెస్ అడ్వైజరీ కమిటీకి అధ్యక్షత వహించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రి కిరణ్ రిజిజుతో సహా చాలామంది ఈ సమావేశానికి హాజరయ్యారు. చర్చ అనంతరం సాయంత్రం 4.30గంటలకు మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. మరోసారి సమావేశానికి రిజిజు, నడ్డా ఉద్దేశపూర్వకంగానే హాజరుకాలేదు. ఇద్దరు సీనియర్ మంత్రులు హాజరుకావడం లేదని ధన్‌ఖర్‌కు వ్యక్తిగతంగా సమాచారం ఇవ్వలేదు. దీంతో ఆగ్రహించిన ధన్‌ఖర్ మంగళవారం మధ్యాహ్నానికి వాయిదావేశారు. సోమవారం మధ్యాహ్నం 1.00 గంట నుండి సాయంత్రం 4.30 గంటల మధ్య చాలా తీవ్రమైన విషయం జరిగిందని జైరాం రమేష్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

బంగ్లాదే సిరీస్

- రెండో టి20లో పాకిస్తాన్‌పై 8పరుగుల తేడాతో గెలుపు

ఢాకా: రెండో టి20లోనూ నెగ్గిన ఆతిథ్య బంగ్లాదేశ్ జట్టు సిరీస్‌ను కైవసం చేసుకుంది. మూడు టి20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం పాకిస్తాన్‌లో జరిగిన రెండో టి20లో బంగ్లాజట్టు 8పరుగుల తేడాతో విజయం సాధించింది. బంగ్లా నిర్దేశించిన 134పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పాకిస్తాన్ జట్టు 125పరుగులకే ఆలౌటైంది. తొలుత బంగ్లాదేశ్ మిడిలార్డర్ బ్యాటర్లు జాకెర్ అలీ(55), మెహిదీ హసన్(33) రాణించడంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 133పరుగులకు ఆలౌటైంది. పాకిస్తాన్ బౌలర్లు సాల్మన్, డానియేల్, అబ్బాస్ రెండేసి వికెట్లతో రాణించారు. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పాకిస్తాన్ టాపార్డర్ బ్యాటర్లు నిరాశపరిచారు. దీంతో ఆ జట్టు 47పరుగులే 7వికెట్లు కోల్పోయి ఓటమి అంచుల్లో నిలిచింది. ఆ దశలో ఫహీమ్(51), అబ్బాస్(19), డానియేల్(17) రాణించారు. చివరి ఫాహిమ్, డానియేల్ ఔటవ్వడంతో బంగ్లాదేశ్ విజయం సాధించింది. బంగ్లా బౌలర్లు షోరిఫుల్ ఇస్లామ్‌కు మూడు, మెహిదీ హసన్, తంజిమ్‌కు రెండేసి, ముస్తాఫిజుర్, రిషాద్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జాకెర్ అలీకి దక్కింది. మూడో, చివరి నామమాత్రపు టి20 గురువారం జరగనుంది.

బిల్లుల ఆమోదానికి 'గడువు'పై స్పందించండి

- కేంద్ర, రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు
- తదుపరి విచారణ 29కి వాయిదా

న్యూఢిల్లీ : రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలని న్యాయస్థానాలు నిర్దేశించవచ్చా అనే అంశంపై స్పందించాల్సిందిగా కేంద్రానికి, రాష్ట్రాలకు సుప్రీంకోర్టు మంగళవారం నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ నేతృత్వంలో న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్ నాథ్, పిఎస్ నరసింహ, ఎఎస్ చందూర్కర్‌తో కూడిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఇది ఏ ఒక్క రాష్ట్రానికో పరిమితమైన విషయం కాదని, మొత్తం దేశానికి సంబంధించిన విషయమని, సమాఖ్య నిర్మాణంపై విస్తృత ప్రభావం చూపుతుందని ధర్మాసనం తెలిపింది. ఈ అంశంపై స్పందించేందుకు కేంద్రానికి, రాష్ట్రాలకు వారం రోజులు గడువు ఇస్తూ తదుపరి విచారణను ఈ నెల 29వ తేదీకి వాయిదా వేసింది.

'రాజ్యాంగ నిబంధనలను అన్వయించుకునే విషయంలో కొన్ని అంశాలు ముందుకొచ్చాయి. ఈ విషయంలో మాకు సహకరించవలసిందిగా అటార్నీ జనరల్‌ను కోరాం. కేంద్రానికి, రాష్ట్రాలకు నోటీసులు జారీ చేస్తున్నాం. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఇ - మెయిల్స్ ద్వారా తమ అభిప్రాయాలు తెలపవచ్చు. వచ్చే మంగళవారం విచారణ జరుగుతుంది' అని న్యాయమూర్తులు తమ ఆదేశాలలో తెలియజేశారు. అంతకుముందు కొద్దిసేపు జరిగిన విచారణ సందర్భంగా కేరళ తరఫున కెకె వేణుగోపాల్, తమిళనాడు పక్షాన పి.విల్సన్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని రాష్ట్రపతి కోరడాన్ని వారు వ్యతిరేకించారు. దాని చెల్లుబాటును ప్రశ్నించారు. తర్వాతి దశలో అభ్యంతరాలు లేవనెత్తవచ్చునని ప్రధాన న్యాయమూర్తి గవాయ్ వారికి సూచించారు. రాష్ట్రపతి పంపిన నివేదనపై ఆగస్ట్ మధ్య నుంచి వాదనలు వింటామని న్యాయస్థానం తెలిపింది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 (1)ని ఉపయోగించుకోవడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మేలో సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరిన విషయం తెలిసిందే. రాష్ట్రాలు ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలపడంలో రాష్ట్రపతి, గవర్నర్లు నిర్వహించాల్సిన రాజ్యాంగపరమైన పాత్రపై చట్టపరమైన అభిప్రాయాన్ని కోరుతూ రాష్ట్రపతి 14 కీలక ప్రశ్నలు సంధించారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విషయాలలో రాష్ట్రపతి ఆర్టికల్ 143 (1) కింద సుప్రీంకోర్టును సంప్రదించవచ్చు. దాని అభిప్రాయాన్ని కోరవచ్చు. తమిళనాడు ప్రభుత్వానికి సంబంధించిన కేసులో ఏప్రిల్ 8వ తేదీన సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రాష్ట్రపతి అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయాన్ని కోరారు. తమిళనాడు శాసనసభ ఆమోదించిన పది బిల్లులను రాష్ట్రపతి పరిశీలన కోసం గవర్నర్ తన వద్ద అట్టే పెట్టుకోవడం చట్టవిరుద్ధమని సుప్రీం బెంచ్ ఆ తీర్పులో పేర్కొంది. ఆమోదం కోరుతూ గవర్నర్ల నుంచి బిల్లులు వచ్చినప్పుడు వాటిపై రాష్ట్రపతి మూడు నెలలలోగా చర్య తీసుకోవాలని సుప్రీంకోర్టు గతంలో సంచలన తీర్పు వెలువరించింది. రాజ్యాంగంలోని 200, 201 అధికరణలు నిర్వచించిన అధికారాలు, విధులను వేరు చేయడానికి సంబంధించి ఈ తీర్పు పలు రాజ్యాంగపరమైన అంశాలను లేవనెత్తింది. ఆర్టికల్ 200 ప్రకారం... శాసనసభ ఆమోదించిన బిల్లును గవర్నర్ ఆమోదించవచ్చు. ఆమోదం తెలపకుండా అట్టే పెట్టుకోవచ్చు. లేకుంటే రాష్ట్రపతి పరిశీలనకు పంపవచ్చు. సాధ్యమైనంత త్వరగా ఆమోదించాలి అని మాత్రమే ఉండటాన్ని గవర్నర్లు అవకాశంగా తీసుకుని... ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో బిల్లులను తొక్కిపెడుతున్నారు.

ఆర్టికల్ 201 ప్రకారం... ఏదైనా బిల్లు రాష్ట్రపతి పరిశీలనకు వచ్చినప్పుడు దానిపై చర్య తీసుకోవడానికి నిర్దిష్ట కాలపరిమితి అంటూ ఏదీ విధించలేదు. సాధ్యమైనంత త్వరగా ఆమోదించాలి అని ఉంది. ఆ స్ఫూర్తికి భిన్నంగా రాష్ట్రపతి, గవర్నర్లు వ్యవహరించడం తరచూ చర్చనీయాంశంగా మారుతోంది.

మానవ వ్యర్థాలను చేతితో తీసే పనివారే లేరు

లోక్‌సభలో కేంద్రం బుకాయింపు

న్యూఢిల్లీ : ఏ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం (యుటి)లోనూ మానవ వ్యర్థాలను చేతితో తీసే పనివారే లేరని కేంద్రం బుకాయించింది. ఏ రాష్ట్రం/యుటిల నుండి అటువంటి వారికి సంబంధించిన నివేదికలు అందలేదని కేంద్రమంత్రి రాందాస్ అథవాలే మంగళవారం పేర్కొన్నారు. లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా సమాధానమిచ్చారు. 2013 డిసెంబర్ 6 నుండి అమల్లోకి వచ్చిన మాన్యువల్ స్కావెంజర్స్ అండ్ రిహాబిలిటేషన్ యాక్ట్, 2013 మానవ వ్యర్థాలను చేతితో తీయడాన్ని నిషేధించిందని అన్నారు. మాన్యువల్ స్కావెంజింగ్ సంబంధిత మరణాలు కొనసాగుతున్న ఘటనలపై సామాజిక కార్యకర్తలు, స్వతంత్ర నిఘా సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ.. రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల నుండి వాటికి సంబంధించి ఎటువంటి నివేదికలు అందలేదని రాందాస్ అథవాలే పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికుల మరణాలను అధ్యయనం చేయడానికి మంత్రిత్వ శాఖ 2023 సెప్టెంబర్‌లో ఆడిట్‌ను నిర్వహించినట్లు మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు. మహారాష్ట్రలోని నాలుగు జిల్లాలు ముంబయి, పూణె, పర్భానీ, సతారా సహా ఎనిమిది రాష్ట్రాల్లోని 17 జిల్లాల్లో 2022-2023లో 54 మరణ కేసులను ఆడిట్ తెలిపింది. మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంకులను ప్రమాదకరంగా శుభ్రం చేయడం, 2013 చట్టం, సంబంధిత నియమాల ప్రకారం నిర్దేశించిన భద్రతా విధానాలను పాటించకపోవడం వల్ల ఈ మరణాలు సంభవించాయని నివేదిక పేర్కొంది. రాష్ట్రాలు/యుటి ప్రభుత్వాలను ఇటువంటి మరణాలపై దర్యాప్తు చేయాలని, నిషేధిత కార్యకలాపాల్లో నియమించిన బాధ్యులపై చట్టంలోని సెక్షన్ 7 కింద చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపింది.

ఫైనల్‌కు న్యూజిలాండ్

- ట్రయాంగులర్ టి20 సిరీస్

బులవాయో: జింబాబ్వే వేదకగా జరుగుతున్న ట్రయాంగులర్ టి20 సిరీస్ ఫైనల్లోకి న్యూజిలాండ్ జట్టు దూసుకెళ్లింది. దక్షిణాఫ్రికాతో జరిగిన లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. సఫారీ జట్టు నిర్దేశించిన 135పరుగుల లక్ష్యాన్ని కివీస్ జట్టు కేవలం 3వికెట్లు మాత్రమే కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ షెఫర్డ్(66నాటౌట్), మిఛెల్(20నాటౌట్), కాన్వే(19) బ్యాటింగ్‌లో రాణించారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాను న్యూజిలాండ్ బౌలర్లు కట్టడి చేశారు. డఫీ(2/33), మిల్నే(2/21), సాంట్నర్(2/26) రాణించారు. ఇక దక్షిణాఫ్రికా జట్టులో ఓపెనర్ హెండ్రిక్స్(41), లింగ్డే(23) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించగా.. కెప్టెన్ డుస్సెన్(14), హేమమ్(10), బ్రెవీస్(13), ప్రెటోరియస్(1), సిమెలానే(11), కోర్జ్(0) నిరాశపరిచారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షెఫర్డ్‌కు లభించగా.. నామమాత్రమే చివరి లీగ్ మ్యాచ్ న్యూజిలాండ్-జింబాబ్వే జట్ల మధ్య గురువారం జరగనుంది. దక్షిణాఫ్రికా జట్టు ట్రయాంగుర్ సిరీస్ ఫైనల్‌కు ఇప్పటికే చేరిన సంగతి తెలిసిందే.

రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురు మృతి

జైపూర్ : రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో బికనీర్ జిల్లాలోని సిఖ్వాల్ ప్రాంతంలో జాతీయ రహదారి - 11 పై ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. రాజస్థాన్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు రెండు కార్లలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖతుష్యం ఆలయ సందర్శనకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వీరు ప్రయాణిస్తున్న కార్లు ప్రమాదానికి గురయ్యాయి. నుజ్జునుజ్జు అయిన కార్లలో వారిని బయటకు తీసేందుకు విద్యుత్ కట్టర్లను ఉపయోగించాల్సి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మరణించారు. మరో వ్యక్తి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు.మృతులు అభిసింగ్‌పురా, బిగ్గా, శ్రీ దున్‌గర్‌ఘర్ వంటి ప్రాంతాలకు చెందినవారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

నెం.7/టి.ఓ/2025-26, తేది : 18.07.2025

ర.భ శాఖ, మైలవరం డివిజను పరిధిలో గల (5) పనులకు టెండర్లు ఆహ్వానించడమైనది. 5 పనులకు అంచనా విలువ రూ. 61.76 లక్షలు. టెండర్లు సీస్వీకరించు తేదిలు 24.07.2025 ఉ 10 గం.ల నుండి తదుపరి వివరాలను wwwapeprocurement.gov.in లో చూడగలరు ఫోన్ 9440818058

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను మైలవరం

DIPRNo.17062/CL/ADVT/1/1/2021-

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

UMFB గుడివాడ బ్రాంచి (01461)
10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ-521301, కృష్ణాజిల్లా, ఏ.పి.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీ దుద్దెంపూడి మల్లయ్య, డి.నెం: 6/ఎఫ్3 & 6/ఎఫ్1, మౌళి టవర్స్, లారీ ఓనర్స్ కళ్యాణ మండపం, చంద్రమౌళి పురం, బెంజ్ సర్కిల్, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010. **2. శ్రీ దుద్దెంపూడి మల్లయ్య,** డి.నెం: 11-162, శ్రీ శివ్ సాయి నిలయం ఎదురుగా, పోలీస్ స్టేషన్ లైన్ ఎదురుగా, జి.కొండూరు, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్- 521229. **3. శ్రీమతి యెనిగళ్ళ లత** (లేట్ శ్రీ యెనిగళ్ళ ఠాగూర్ సత్యనారాయణ చౌదరి యొక్క చట్టపరమైన వారసురాలు), డి.నెం: 40-24-14, గరికపాటివారి వీధి, పటమట లంక, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010. **4. శ్రీమతి యెనిగళ్ళ లత** (లేట్ శ్రీ యెనిగళ్ళ ఠాగూర్ సత్యనారాయణ చౌదరి యొక్క చట్టపరమైన వారసురాలైన కుమారి మంజు శ్రీకి సహజ సంరక్షకురాలు), డి.నెం: 40-24-14, గరికపాటివారి వీధి, పటమట లంక, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010. **5. శ్రీమతి యెనిగళ్ళ బాల నాగేశ్వరి** (లేట్ శ్రీ యెనిగళ్ళ ఠాగూర్ సత్యనారాయణ చౌదరి యొక్క చట్టపరమైన వారసురాలు), డి.నెం: 40-24-14, గరికపాటివారి వీధి, పటమట లంక, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010. **6. శ్రీ యెనిగళ్ళ రఘురామ్,** తండ్రి: లేట్ శ్రీ జానకిరామ చౌదరి, డి నెం: 40-24-14, గరికపాటివారి వీధి, పటమట లంక, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010. **7. శ్రీమతి యెనిగళ్ళ బాల నాగేశ్వరి** (లేట్ శ్రీమతి యెనిగళ్ళ దుర్గ భవాని యొక్క చట్టపరమైన వారసురాలు), డినెం: 40-24-14, గరికపాటివారి వీధి, పటమట లంక, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, యాక్ట్ 54 ఆఫ్ 2002 (ఇక నుండి SARFAESI చట్టం 8(6)-హెచ్చరిక నోటీసుగా పిలువబడును) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB గుడివాడ బ్రాంచి (01461) వారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 04-01-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 06-06-2025** న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB గుడివాడ బ్రాంచి (01461)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. క్రింద పేర్కొన్న ఆస్తి అమ్మకానికి నిర్ణయించిన **రిజర్వ్ ధర రూ.14,03,90,000/-** (అక్షరాలా పద్నాలుగు కోట్ల మూడు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే).

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 04-01-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

ఐటమ్ నెం.1: ఎన్.టి.ఆర్. జిల్లా, ఎస్.ఆర్.ఓ. పటమట, విజయవాడ, ఎం.జి. రోడ్డు, ఈనాడు కార్యాలయం దగ్గర, పటమట, ఆర్.ఎస్. నెం. 75/2లో, ప్లాట్ నెం. బి, డినెం. 65-3-31జి లో ఎకరా 0.10 సెంట్ల విస్తీర్ణంలో గల ఇంటి స్థలంకు **హద్దులు: ఉత్తరం:** యెనిగళ్ళ బాల నాగేశ్వరి గారికి చెందిన భూమి, **దక్షిణం:** ప్లాట్ సి, **తూర్పు:** 30 అడుగుల వెడల్పు ప్రైవేట్ భూమి, **పడమర:** పటమటలంక రోడ్డు. **ఐటమ్ నెం.2:** ఎన్.టి.ఆర్. జిల్లా, ఎస్.ఆర్.ఓ. పటమట, విజయవాడ, ఎం.జి. రోడ్డు, ఈనాడు కార్యాలయం దగ్గర, పటమట, ఆర్.ఎస్. నెం. 75/2, ప్లాట్ నెం. సి, డోర్ నెం. 65-3-31జి లో ఎకరా 0.25 సెంట్ల విస్తీర్ణంలో గల ఇంటి స్థలంకు **హద్దులు: ఉత్తరం:** ప్లాట్ బి, **దక్షిణం:** కనూరి బసవపున్నారావు గారికి చెందిన భూమి, **తూర్పు:** 30 అడుగుల వెడల్పు ప్రైవేట్ భూమి, **పడమర:** పటమటలంక రోడ్డు.

తేది: 15-07-2025 అధీకృత అధికారి
ప్రదేశము: గుడివాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ORIX
ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్
(గతంలో OAIS ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా పిలువబడింది) (ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క ఒక సహాయక సంస్థ)
నమోదిత కార్యాలయం: ప్లాట్ నం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అందేరి-కుర్ల రోడ్, అందేరి (ఇ), ముంబాయి-400 059 టెలిఫోన్: +91 22 2859 5093/6707 0100 ఫ్యాక్స్: +91 22 2852 8549
ఇమెయిల్ : info@orixindia.com/ www.orixindia.com/ సిఐఎన్ : U74900MH2006PLC163937

అనుబంధం-IV-A (రూల్ 8 (6)కు నిబంధన చూచుట)
స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ది సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయానికి అమ్మకం నోటీసు.
సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసు ఇవ్వడమేమనగా దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టుట/చార్జ్ చేయబడినాయి, ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనపరచుకొని క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతల నుండి దిగువ పేర్కొన్న మొత్తం రివకరీ కొరకు ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ "ఏది ఎక్కడ ఉందో" "ఉన్నది ఉన్నట్లు" మరియు "ఏమైనా ఉంది ప్రాతిపదికన" **08.08.2025**న బహిరంగ వేలం ద్వారా విక్రయించబడుతుంది. రిజర్వ్ ధర మరియు బయానా మొత్తం (ఇఎమ్‌డి) ఇక్కడ క్రింద ఇవ్వబడ్డాయి.

రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతల పేరు / బకాయి మొత్తం / డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు	రిజర్వు ధర (రూ.లో) / ఇఎమ్‌డి / బిడ్ పెరుగుదల మొత్తం
• కంద్రు సత్యనారాయణ • కంద్రు శంకర రావు • మెసెర్స్.నాగ సింధు స్పిన్నింగ్ అండ్ గిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ • వెంకట నాగ మల్లేశ్వర రావు కంద్రు • మెసెర్స్.నాగ సింధు స్పిన్నింగ్ అండ్ గిన్నింగ్ మిల్స్ ప్రైవేట్	రెసిడెన్షియల్ సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.195/బి1లో ఉన్న విస్తీర్ణం 243 చ.గ.లు. లేదా 204.12 చ.మీ.లు. తో కలిపి ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్, 1వ మరియు 2వ అంతస్తు, రెసిడెన్షియల్ భవనంతో అన్నీ సౌలభ్య హక్కులు, మంగళగిరి, మున్సిపల్ వార్డు నం.5, డో.నం.5-768, మంగళగిరి వద్ద ఉన్న మంగళగిరి మున్సిపల్ ఏరియా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503.	ఐఎన్‌ఆర్ 1,00,00,000/- (ఒక కోటి రూపాయలు మాత్రమే)
16.07.2025 నాటికి ఐఎన్‌ఆర్ : 1,77,41,328.23/- (ఒక కోటీ డెబ్బై ఏడు లక్షల నలభై ఒక్కవేల మూడు వందల ఇరవై ఎనిమిది రూపాయల ఇరవై మూడు పైసలు మాత్రమే)		బయానా మొత్తం 10 శాతం ఐఎన్‌ఆర్ 10,00,000/- (పది లక్షల రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది : 19-మార్చి-2024		బిడ్ పెంపెదల మొత్తం : 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)

విక్రయం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా... https://www.orixindia.com/sales-notice.php లో అందించిన లింక్ చూడవచ్చు.
సం/- అధీకృత అధికారి
తేది : 19.07.2025 ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

Chola Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
శాఖా కార్యాలయం : డో.నం.59-14-2ఎ, 1వ అంతస్తు, శాంతి ప్లాజా, గాయత్రి నగర్, విజయవాడ-520008.
సంప్రదించాల్సిన నెం.: శ్రీ. తియగరాజన్, మహమ్మద్ రహీస్ , మొబైల్ నం.- 8124000030 / 6374845616

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1) నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి సాధారణంగామరియు ప్రత్యేకంగా రుణగ్రహీతకు/సహ-రుణగ్రహీతకు/ తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్ దిగువ పేర్కొన్న తనఖాపెట్టబడిన స్థిరాస్తులను చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు. అవి ఇకమీదట చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా పేర్కొనబడను. సెక్యూర్డ్ ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే" మరియు "ఏదైతో ఎలా ఉందో అలాగే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా బహిరంగ ఇ-వేలాన్ని వెబ్‌సైట్: http://bankauctions.in ద్వారా నిర్వహించబడును.

క్ర. సం.	అకౌంట్ నం. మరియు ఋణగ్రహీత, సహ ఋణగ్రహీత, తనఖాదారుల పేరు	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం మరియు తేది	ఆస్తి/ఆస్తుల వివరణలు	రిజర్వు ధర / బయానా మొత్తం / బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం
1	**ఋణ ఖాతా నెం: HE01GUN00000055089** 1) రాధ కృష్ణమూర్తి యార్లగడ్డ, 2) యార్లగడ్డ వెంకటేశ్వరమ్మ, 3) మౌనిక యార్లగడ్డ, అందరి నివాసం: నెం.4-310, నందిరాజు తోట, బాపట్ల తూర్పు రూరల్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522101. 4) రాయల్ షూస్, 5545, శ్రీనివాస చిల్డ్రన్స్ హాస్పిటల్, ఎం.జి.రోడ్డు బాపట్ల వెస్ట్, యు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522101.	08-10-2024 & Rs.51,66,022/- as on 08-10-2024	నందిరాజు తోట, బాపట్ల తూర్పు రూరల్, బాపట్ల, బాపట్ల,ఆంధ్రప్రదేశ్ పిన్ కోడ్:- 522101, అసెస్‌మెంట్ నెం.390, గుంటూరు జిల్లా, నరసరావుపేట సబ్-జిల్లా ,బాపట్ల మండలం, తూర్పు బాపట్ల గ్రామం యొక్క హామ్లెట్, నందిరాజు తోట గ్రామ కంఠం, తూర్పు బాపట్ల గ్రామం డి.నెం.846, ఎక 3.14 సెంట్లలోని ఎక 0.17 సెంట్లకుగాను 411.4 చ.గ.ల విస్తీర్ణపు ఆర్‌సిసి బిల్డింగ్, 4-310 కలిగిన ఆస్తి మొత్తం భాగం.అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్స్‌తో, సరిహద్దులు: **సరిహద్దులు: ఉత్తరం:** యార్లగడ్డ రామారావు స్థలం, **తూర్పు:** సర్కార్ డొంక, **దక్షిణం:** కాసాని నాగతీశ్వరరావు స్థలం, **పడమర:** బజార్. (లాంఛనప్రాయ స్వాధీనత)	Rs.59,00,000/- Rs.5,90,000/- Rs.1,00,000/-
2	**ఋణ ఖాతా నెం: HE01GUN00000046327** 1) వెంకటేశ్వర్లు నాగండ్ల, 2) వెంకట రమణ నాగేండ్ల, ఇరువురి నివాసం: డోర్ నెం.1-149-4, రెంగర్ గారి బజార్, రెంటచింతల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522421. 3) శ్రీ లక్ష్మీ గణపతి సిమెంట్స్, డోర్ నెం.10-125, మాన్‌చింతల, మెయిన్‌రోడ్ ఆంధ్రప్రదేశ్-522421.	08-10-2024 & Rs.37,84,517/- as on 08-10-2024	నరసరావుపేట ఆర్.డి, గురజాల సబ్ జిల్లా, రెంటచింతల గ్రామపంచాయతీ, రెంటచింతల గ్రామం, సర్వే సర్వే నెం.357/ఏ/2బి, బ్లాక్:1 డోర్ నెం.1-149/4, విస్తీర్ణం: 142-9చ.గ.ల ఖాళీ స్థలంతో కూడిన ఆస్తి మొత్తం భాగం, అన్ని సులభ హక్కులతో. **సరిహద్దులు: తూర్పు:** బజార్ 16-09 అ.లు, **దక్షిణం:** దోరణాల అనంతరావమ్మ లోగిలి 70- 03 అ.లు, **పడమర:** కొమ్మారెడ్డి చలమారెడ్డి సైట్ 19-03 అ.లు, **ఉత్తరం:** చాపరపు శ్రీనివాసరెడ్డి లోగిలి 72-6 అ.లు. (లాంఛనప్రాయ స్వాధీనత)	Rs.38,00,000/- Rs.3,80,000/- Rs.50,000/-
3	**ఋణ ఖాతా నెం: HE01GUN00000050381** 1) హరి శంకర్ దీకొండ, 2) ఉమా దీకొండ, ఇరువురి నివాసం: డోర్ నెం-5-593-1, కృష్ణా రెడ్డి డొంక, చిలకలూరిపేట, పురుషోత్త పట్నం, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616. 3) భార్గవ్ సాయిబుక్స్ అండ్ ఫ్యాన్సీ స్టోర్, డోర్ నెం.2, లలిత కాంప్లెక్స్, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616.	16-01-2025 & Rs. 94,77,398/- as on 16-01-2025	**ఆస్తి శ్రీ దీకొండ హరి శంకర్ కు చెందినది:** నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ ప్రాంతం, బ్లాక్ నెం.5, పురుషోత్తపట్నం, సర్వే డి.నెం.104/ఏ, డోర్ నెం.5-595, అసెస్‌మెంట్ నెం.1020019379, విస్తీర్ణం 250 చ.గలు లేదా 1089 చ.అ.ల ఆర్‌సిసి ధాబా గల ఆస్తి మొత్తం, అన్ని సులభతర హక్కులతో **సరిహద్దులు: ఉత్తరం:** పెద్ది సుబ్బారావు, **తూర్పు:** 6 గజాల వెడల్పు గల మార్గం, **దక్షిణం:** షేక్ కరిముల్లా, **పడమర:** కళ్యాణమండపం స్థలం. (లాంఛనప్రాయ స్వాధీనత)	Rs.90,00,000/- Rs.9,00,000/- Rs.1,00,000/-
4	**ఋణ ఖాతా నెం: ML01VIJ00000017335** 1) ఫిన్నాస్ తలపతి, 2) మోహన రావు తలంపాటి, 3) తలపతి ఒనేసియం, 4) తలపతి అకౌంట్స్ కన్సల్టెన్సీ, అందరి నివాసం: 4-210, వేదాద్రి రోడ్, చిల్లకల్లు, జగ్గయ్యపేట, కృష్ణా ఆంధ్రప్రదేశ్-521178. 5) పగిళ్ల గ్లోరీ, 1-67, తడకమళ్ల, మిర్యాలగూడ మండలం, నల్గొండ, తెలంగాణ-508217.	18-12-2024 & Rs.20,65,027/- as on 18-12-2024	ఆస్తి శ్రీ మోహన్ రావు తాల పాటి, శ్రీ ఫిన్నాస్ తాల పాటి, శ్రీ ఒనేసియం తలంపాటి మరియు శ్రీమతి పగిల్లా గ్లోరీకి చెందినది: డి.నెం.4-210, అసిస్ట్ నెం.1193 పన్ను రసీదు మరియు ఆర్ఎస్ నెం.78/2, డి.నెం.4-210, వేదాద్రి రోడ్డు, చిల్లకల్లు గ్రామం, బైపాస్ దగ్గర, జగ్గయ్యపేట, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521178లోని గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు ఆర్‌సిసి బిల్డింగ్‌తో పాటుగా ప్లాట్ నెం.4 పార్ట్ యొక్క ఉత్తర వైపున సైట్ యొక్క ఎక 0.05 సెంట్లు లేదా 130 చ.లింకులు లేదా 248.3 చ.గ.ల విస్తీర్ణం కలిగియున్న ఆస్తి మొత్తం భాగం. అన్ని సౌకర్య హక్కులతో పాటు జగ్గయ్యపేట కృష్ణ జిల్లా, జగ్గయ్యపేట సబ్-రిజిస్ట్రీ, కృష్ణ జిల్లా పరిధిలోని అన్ని ఈస్‌మెంట్ హక్కులతోపాటుగా. **సరిహద్దులు: తూర్పు:** సుంకర కస్తూరి ప్లాట్ నెం.30, **దక్షిణం:** సుంకర కస్తూరి ప్లాట్ నెం.4భాగం, **పడమర:** ఆర్&బి రోడ్, **ఉత్తరం:** తూములూరి అంజనీ దేవి ప్లాట్ నెం.5. (లాంఛనప్రాయ స్వాధీనత)	Rs.72,00,000/- Rs.7,20,000/- Rs.1,00,000/-

ఇ వేలం తేది మరియు సమయం : 12.08.2025, ఉ.11.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు (ఒక్కొక్కటి 3 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
ఇఎమ్‌డి సమర్పణ చివరి తేది : 11.08.2025 (సా.5.30గం.ల వరకు) తనిఖీ తేది : 07.08.2025 మరియు 08.08.2025 (ఉ.10.00గం.ల నుండి మ. 1.00గం.ల వరకు)

1) ఔత్సాహిక పాల్గొనదారులు/ బిడ్డరుదారులను వెబ్‌సైట్: https://bankauctions.in/ & www.cholamandalam.com/news/auction-notices ను సందర్శించాలని సలహా ఇవ్వడమైనది. ఇ-వేలానికి సంబంధించిన వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ ట్రైనింగ్‌కు ఔత్సాహిక బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: **శ్రీ.మహమ్మద్ రహీస్-8124000030 / 6374845616, మెసెర్స్ 4 క్లోజర్: రేఖా, ఫోన్ నెం.8142000062,** ఇ-మెయిల్: ChołaAuctionLAP@chola.murugappa.com లో సంప్రదించాలి.
2) ఇ-వేలంలో పాల్గొనే క్రమానికి నియమ నిబంధనల తదుపరి వివరాలకు దయచేసి వెబ్‌సైట్‌ను దర్శించండి: https://bankauctions.in/ & www.cholamandalam.com/news/auction-notices
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ 9(1)ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటనగా కూడా దీనిని పరిగణించబడును.

తేది : 23.07.2025, ప్రదేశం : గుంటూరు & క్రిష్ణా జిల్లాలు సం /- అధీకృత అధికారి, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

భారత్‌పై అమెరికా విషం..!

- ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తాం
- రష్యా నుంచి చమురు కొంటే తీవ్ర చర్యలు
- 100 శాతం సుంకాలు వేస్తాం
- ఇతర దేశాలపైనా ఆగ్రహం
- యుఎస్ సెనేటర్ లిండ్సే గ్రాహం హెచ్చరిక

యుఎస్ సెనేటర్ లిండ్సే గ్రాహం

వాషింగ్టన్ : భారత ఆర్థిక వ్యవస్థపై అమెరికా విషం గక్కింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే తీవ్ర చర్యలు ఉంటాయని అమెరికా సెనేటర్ లిండ్సే గ్రాహం హెచ్చరించారు. "రష్యా నుంచి ఆయిల్ దిగుమతి చేసుకునే ఇండియా, చైనా, బ్రెజిల్ వంటి దేశాలతో ట్రంప్ విసిగిపోయారు. తక్కువ ధరకు దొరికే ఆయిల్ కొనుగోలు చేసి యుద్ధం కొనసాగించేందుకు సహకరిస్తున్న ఈ దేశాల ఆర్థిక వ్యవస్థను అమెరికా నాశనం చేస్తుంది. రష్యాతో వ్యాపారం చేస్తున్న దేశాలను యుఎస్ టార్గెట్ చేసింది. ఈ దేశాలపై భారీగా సుంకాలు విధిస్తాము." అని లిండ్సే ఓ ఇంటర్వ్యూలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై ట్రంప్ సుంకాలు విధించడం ఇతర దేశాలకు కూడా ప్రత్యక్ష హెచ్చరిక కాబోతుందన్నారు. యుఎస్ సెనేటర్ లిండ్సే గ్రాహం రిపబ్లికన్ పార్టీకి మద్దతు ఇచ్చే అమెరికన్ రాజకీయ నాయకుడు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు గట్టి మద్దతుదారుగా గుర్తింపు ఉంది.

రష్యాతో వ్యాపారం చేస్తున్న దేశాలపె 100 శాతం సుంకం కూడా విధిస్తామని లిండ్సే అన్నారు. ఇందులో ప్రధానంగా భారత్‌తో పాటు చైనా బ్రెజిల్ దేశాల పేర్లను కూడా చేర్చారు. ఈ దేశాలు రష్యా నుంచి వస్తువులు కొనుగోలు చేయడం ఆపకపోతే ఆదేశాల ఆర్థిక వ్యవస్థ పూర్తిగా నాశనం అవుతుందన్నారు. ఈ దేశాలు రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తూ ఉంటే యుద్ధం కూడా కొనసాగుతూనే ఉంటుంది కాబట్టి అలా జరగనివ్వం. రష్యా నుంచి చైనా, భారత్, బ్రెజిల్ అత్యధికంగా 80 శాతం చమురుని దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ దేశాలు రష్యా నుంచి ఇలా ఆయిల్ కొనుగోలు చేస్తే అది ఆ దేశం యుద్ధం కొనసాగించడానికి సహాయపడుతుందని లిండ్సే పేర్కొన్నారు.

నాటో దేశాలు కూడా భారత్, చైనా, బ్రెజిల్‌ను బెదిరించిన సంగతి తెలిసిందే. రష్యా అధ్యక్షున్ని ఆయా దేశాలు శాంతి ఒప్పందానికి అంగీకరించేలా ఒప్పించాలని కోరాయి. ట్రంప్ ఇచ్చిన 50 రోజుల గడువు కూడా 2025 సెప్టెంబర్ 2 నాటికి పూర్తవుతుంది. కాల్పుల విరమణ ఒప్పందం కుదరకపోతే 100 శాతం విధిస్తామని కూడా ట్రంపు హెచ్చరించారు. అదే విధంగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 100 శాతం సుంకం విధించబోతున్నారన్నారు. ఈ మూడు దేశాలు రష్యా లేక అమెరికాల్లో ఏదో ఒక దేశాన్ని మాత్రమే ఎంచుకోవాల్సి ఉంటుందని లిండ్సే పేర్కొన్నారు. తాము ఉక్రెయిన్‌కు ఆయుధాలను తరలిస్తున్నామని, అందువల్ల ఇకపై పుతిన్‌ను తిప్పికొట్టే ఆయుధాలు ఉక్రెయిన్ వద్ద ఉంటాయని అన్నారు.

పోలీస్ స్టేషన్లలో సిసి కెమెరాలపై అడ్వకేట్ కమిషన్ ఏర్పాటు

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామంటూ ఎస్‌పిలు (డిఎస్‌పిలు) ఇచ్చిన నివేదికపై అనుమానం వ్యక్తం చేసిన హైకోర్టు, నిజానిజాలు తేల్చేందుకు అడ్వకేట్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. క్షేత్రస్థాయిలో పర్యటించాలని న్యాయవాది ఎంఆర్‌కె చక్రవర్తిని అడ్వకేట్ కమిషనరుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 'పిటిషనర్ సూచించిన ఆరు స్టేషన్లలో పర్యటించాలి. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా అక్కడ సిసి కెమెరాలు ఏర్పాటు చేశారో లేదో పరిశీలించాలి. పోలీస్ స్టేషన్ మొత్తం కనబడేలా ఎన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేశారో కూడా పరిశీలన చేయాలి. ఉన్న సిసి కెమెరాలు పనిచేస్తున్నాయో లేదో తెలుసుకోవాలి. స్టోరేజ్ పరికరాలలో ఫుటేజ్ భద్రంగా రికార్డు అవుతుందో లేదో తేల్చాలి' అని కమిషనర్‌ను ఆదేశించింది. అడ్వకేట్ కమిషనర్‌కు సంబంధిత జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, డిఎస్‌పిలు, ఎస్‌హెచ్‌ఒలు సహకరించాలంది. ఖర్చుల కింద అడ్వకేట్ కమిషనరుకు రూ.50 వేలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్లు, జైళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా ఆదేశాలివ్వాలంటూ న్యాయవాది తాండవ యోగేష్ వేసిన పిల్‌పై తదుపరి విచారణను ఆగస్టు 12కు వాయిదా వేస్తూ జస్టిస్ ఆర్ రఘునందనరావు, జస్టిస్ జగడం సుమతితో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది.

ఎరువులకు కటకట

- కర్నూలు జిల్లా రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఖరీఫ్ సీజన్ ఆరంభంలోనే ఎరువు కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నా రు. కర్నూలు జిల్లా ఆదోని మండల కేంద్రానికి ఎరువులు వస్తున్నాయని తెలియడం ఆలస్యం.. వ్యవసాయ పనులు మానుకొని గంటల తరబడి క్యూలైన్‌లో వేచి ఉంటున్నారు. ఎరువుల కొరత నెలకొందనే సమాచారం రైతులను కలవర పెడుతోంది. ఖరీఫ్ సాగు సీజన్ ముంచుకొచ్చినా ఆశించిన స్థాయిలో నిల్వలు చేరలేదు. విత్తు మొలకెత్తాక డిఎపి, కాంప్లెక్స్, సింగిల్ సూపర్ పాస్పేట్ వంటి ఎరువులు వినియోగిస్తారు. ఇక పైరు ఎదుగుదలలో నత్రజని (యూరియా) ఎరువులను వాడతారు. సరిపడ ఎరువులు లేవనే సమాచారంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పెద్దతుంబలం, కుప్పగల్, గణేకల్, పెద్దహరి హణం, పాండవగల్, జాలమంచి, మండిగిరి రైతులు గాదలింగ, షేకన్న, చాంద్‌బాష, సిద్ధప్ప, చిన్న రెడ్డి, తిమ్మప్ప, వెంకోబాలు సిపిఎం మండల కార్యదర్శి లింగన్న ఆధ్వర్యంలో మంగళవారం యూరియా కోసం మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి లింగన్న మాట్లాడుతూ... రైతులకు, కౌలు రైతులకు యూరియా దొరకడం లేదని, రాజకీయ పలుకుబడి కలిగిన వారికే యూరియా ఇస్తున్నా రని తెలిపారు. సామాన్య రైతులకు, కౌలు రైతులకు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖాధికారులు కలుగ జేసుకొని రైతులకు యూరియా అందేలా చూడాలని కోరారు.

ఉద్యోగుల మనోభావాలు దెబ్బతినేలా జెసి వ్యాఖ్యలు

- ఎపిజెఎసి అమరావతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వాఖ్యలు ఉద్యోగుల మనోభావాలు దెబ్బతినేలా చేయడమే కాకుండా భయభ్రాంతులకు గురిచేసేలా ఉన్నాయని ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ ఛైర్మన్ టివి ఫణిపేర్రాజు, కోశాధికారి కనపర్తి సంగీతరావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విషయంలో సిఎం జోక్యం చేసుకుని ఉద్యోగులు, అధికారులకు భరోసా కల్పించాలన్నారు. జెసి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

ముందుకు సాగని పాపులేషన్ సర్వే

- పంద్రాగస్టు వరకు పొడిగింపు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

జనాభాను పెంచేందుకు ప్రజల నుంచి సేకరిస్తున్న అభిప్రాయాల కార్యక్రమం ఆశించిన వేగంగా సాగడం లేదు. జూన్ ఒకటి నుంచి ప్రారంభించిన ఈ సర్వేను నెల రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులు భావించారు. అయితే క్షేత్రస్థాయిలో ఇంకా వేగం కనిపించకపోవడంతో దీనిని మరికొన్ని రోజులపాటు పొడిగించాలని నిర్ణయించారు. ఇదే సమయంలో పి-4 (పబ్లిక్-ప్రయివేటు-పీపుల్స్ పార్టనర్‌షిప్)లో భాగంగా మార్గదర్శకుల గుర్తింపుపైనా ప్రజా ప్రతినిధులకు లక్ష్యాలను నిర్దేశించడం గమనార్హం.

జూన్ నెలంతా యోగా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల జనాభా పెంపుపై సర్వేకు క్షేత్రస్థాయి అధికారులు దూరంగా ఉండాల్సి వచ్చింది. అందుకే జూలైతోపాటు వచ్చే నెల 15వ తేదీ వరకు ఈ సర్వేను పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్యూఆర్ కోడ్ ద్వారా నిర్వహిస్తున్న ఈ సర్వేలో ఇప్పటికే కొన్ని కోణాల్లో అభిప్రాయాలు రాగా, ఇంకా మరికొన్ని సూచనలు, అభిప్రాయాలు రావాల్సి ఉందని, అవి కూడా వచ్చిన తరువాత పూర్తిస్థాయి క్రోఢీకరణ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కాగా, పి-4లో భాగంగా ఎమ్మెల్యేలు, మంత్రులకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో 15 లక్షల మంది మార్గదర్శకులను గుర్తించాలని తాజాగా సూచనలు చేశారు. ప్రతి మార్గదర్శకుడూ అట్టడుగున ఉన్న పేదలను దత్తత తీసుకోవడంతోపాటు గ్రామాలను, వార్డులను కూడా దత్తత తీసుకునేలా చూడాలని, ఇందుకు ప్రజా ప్రతినిధులు చొరవ చూపించాలని నిర్దేశించారు. ఇటీవల నిర్వహించిన ఒక వీడియో కాన్ఫరెన్స్‌లో ఇదే విషయాన్ని స్పష్టం చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ప్రక్రియను కూడా ఆగస్టు 15 నాటికి పూర్తయ్యేలా చూడాలన్నది లక్ష్యంగా నిర్దేశించారు.

విజయవాడలోని వాంబేకాలనీలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసేందుకు వచ్చిన ఎపిసిపిడిసిఎల్ సిబ్బందిని అడ్డుకుంటున్న స్థానికులు, సిపిఎం నేతలు

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు అడ్డగింత

ప్రజాశక్తి - విజయవాడ

గృహాలకు స్మార్ట్ విద్యుత్ మీటర్లు బిగించే ప్రక్రియను ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లోని వాంబే కాలనీ వాసులు అడ్డుకున్నారు. వాంబే కాలనీ డి బ్లాక్‌లో అదాని కంపెనీకి చెందిన స్మార్ట్ మీటర్లను బిగించేందుకు మంగళవారం ఉదయం ఆ కంపెనీ సిబ్బంది ప్రయత్నించారు. స్థానిక ఇళ్ల యజమానులు ఆ సిబ్బందిని అడ్డుకొని వెనక్కి పంపారు. సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ సభ్యుడు ఎస్‌కె.పీరు సాహెబ్ తదితరులు స్థానికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదాని కంపెనీ సిబ్బంది పాత మీటర్లను తొలగించి.. అడ్డదారిలో స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజల నెత్తిన భారాలు వేయడానికి ప్రయత్నిస్తోన్న టిడిపి కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల యజమానులతోపాటు స్థానిక సిపిఎం నాయకులు ఎస్.అప్పన్న, ప్రభు, ఇర్మియా తదితరులు పాల్గొన్నారు.

పేర్ని నానిపై కఠిన చర్యలొద్దు : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

మాజీ మంత్రులు పేర్నినాని, కైలే అనిల్ కుమార్‌పై గురువారం వరకు కఠిన చర్యలు తీసుకోరాదని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. వైసిపి కార్యకర్తల సమావేశంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ వారిపై మచిలీపట్నం టిడిపి పట్టణ అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిని ఆధారంగా చేసుకుని పామర్రు పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలని వారిద్దరూ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లను మంగళవారం హైకోర్టు విచారించింది. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్పించుకుని, ఈ కేసుల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపిస్తారని, అయితే, అనారోగ్య కారణాల వల్ల రాలేకపోయారని చెప్పారు. దీంతో విచారణ గురువారానికి వాయిదా వేసింది.

స్టీల్‌ప్లాంట్‌లోని యూనిట్లను పరిశీలిస్తున్న మంత్రి టిజి.భరత్

విశాఖ ఉక్కును లాభాల్లోకి తెచ్చేందుకు కృషి

- స్టీల్‌ప్లాంట్ సందర్శనలో మంత్రి టిజి.భరత్

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో గత ఏడాది సెప్టెంబర్ నుంచి ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, ఈ ఏడాది జులై నాటికి ఆపరేషన్‌లో ఉన్న మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లను నడిపించడం ద్వారా ప్లాంట్‌ను తిరిగి లాభాల్లోకి తెచ్చేందుకు అందరూ కృషి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి.భరత్ అన్నారు. ఆయన స్టీల్‌ప్లాంట్‌ను మంగళవారం సందర్శించారు. ఉక్కు డైరెక్టర్లు, సీనియర్ అధికారులతో పలు అంశాలపై చర్చలు జరిపారు. స్టీల్‌ప్లాంట్ అభివృద్ధి, పురోగతి, ఇటీవల జరుగుతున్న మార్పులు, భవిష్యత్తు రోడ్డు మ్యాప్ వంటి అంశాలపై మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ప్లాంట్ అభివృద్ధి కోసం ఉక్కు యాజమాన్యం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. సోలార్ పవర్‌ను వినియోగించుకొని, సాంకేతిక అడ్డంకులను తొలగించుకొని ఖర్చు ఆదా చేసుకోవాలని, దీని కోసం వ్యూహాలు రచించాలని సూచించారు. ప్లాంట్ విషయమై ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం మోడల్ రూమ్, కీలక ఉత్పత్తి యూనిట్లను సందర్శించారు. స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించిన సొంత గనుల అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతోనూ, కేంద్ర ప్రభుత్వంతోనూ చర్చిస్తామన్నారు. స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాన్ని అందిస్తామన్నారు.

చేపల చెరువులే ముద్దు.. వరి రైతులు వద్దు

- ఏలూరు జిల్లా ఉంగుటూరు ఘటనే నిదర్శనం
- ప్రజాప్రతినిధులు, అధికారులంతా చెరువుల యజమానులకే వత్తాసు
- వ్యవసాయ, ఇరిగేషన్ శాఖ అధికారుల తీరుపై రైతుల ఆవేదన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

'వరి పంటను దెబ్బతీస్తే.. చేపలు తిని బతుకుతారా' అంటూ గతంలో జిల్లా కలెక్టర్‌గా పని చేసిన కాటంనేని భాస్కర్ చేసిన వ్యాఖ్యలు ఇవి. చేపల యజమానులకు వత్తాసు పలుకుతూ వరి సాగును దెబ్బతీసే చర్యలకు దిగుతున్న అధికార యంత్రాంగం తీరుపై అప్పట్లో కలెక్టర్ భాస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉంగుటూరు మండలం రావులపర్రు ఘటన అందుకు ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పొచ్చు. చేపల చెరువుల యజమానులకు లాభం చేకూర్చేందుకు 150 ఎకరాలకు సంబంధించి వరి నారుమడులను ముంచేసిన పరిస్థితి నెలకొంది. రైతులు రోడ్డెక్కి ఆందోళనకు దిగితే తప్ప వ్యవసాయ, ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధుల్లో కదలిక లేకుండా పోయింది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో డెల్టా ఆయుకట్టు పరిధిలో దాదాపు మూడు లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా చేపల చెరువుల తవ్వకాలు సాగించిన యాజమానులకు ప్రజా ప్రతినిధుల నుంచి అధికార యంత్రాంగం వరకూ అంతా వత్తాసు పలుకుతూ వరి సాగు చేసే రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారు. ఉంగుటూరు మండలం రావులపర్రు లాకుల వద్ద నీరు పూర్తిస్థాయిలో మురుగుబోదెలోకి వెళ్లిపోతే చేపల చెరువులకు నష్టం వాటిల్లుతుందని చెక్కలు అడ్డుగా వేస్తున్న పరిస్థితి. దీంతో నీరు వెనక్కి ఎగదన్ని పెద్ద ఎత్తున నారుమడులు మునిగిపోయాయి. ఇప్పుడే ఇలా ఉంటే భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి ఏంటో చెప్పనక్కర్లేదు. నారుమడులు దెబ్బతిని రైతులు లబోదిబోమంటూ రోడ్డెక్కితే అధికారులు, ప్రజాప్రతినిధులు చేపల చెరువుల యాజమాన్యాలకు అండగా మాట్లాడుతున్న తీరు అత్యంత దారుణమని చెప్పొచ్చు. నారుమడులు మునిగి రైతులు తీవ్ర ఆవేదనలో ఉంటే నాలుగు రోజులు నీటిలో మునిగినా ఏమీ కాదంటూ అధికారులు చేస్తున్న వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గంగా ఉన్నాయి. నారుమడులు మునగడానికి దారి తీసిన పరిస్థితులపై మాట్లాడకుండా అందుకు విరుద్ధంగా వ్యాఖ్యలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. స్థానిక ఎంఎల్‌ఎ సైతం చేపల చెరువుల యజమానులకు అండగా నిలుస్తున్నారంటూ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇటువంటి పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. రావులపర్రు ఘటనే కాదు. ఉంగుటూరు నియోజవకర్గంలోని నిడమర్రు మండలంలోనూ చేపల చెరువుల కోసం వరి పంటలను సైతం ముంచేసిన ఘటనలు అనేకం జరుగుతూనే ఉన్నాయి. రైతులు రోడ్డెక్కినప్పుడు తాత్కాలిక చర్యలు తీసుకోవడం తప్ప వరి రైతులకు ఇబ్బంది లేకుండా శాశ్వత చర్యలు మాత్రం తీసుకోవడం లేదు.

నిడమర్రు మండలంలోనే అనేక ఘటనలు

నిడమర్రు మండలం అడవికొలనులోనూ చేపల చెరువుల కారణంగా వరి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉప్పునీటి రొయ్యల సాగు చేస్తూ ఆ నీటిని పంట పొలాల్లోకి వదిలేస్తున్నారు. దీంతో అడవికొలను గ్రామంలోని కలందాకోడు పాయ పంటలు పండని పరిస్థితి నెలకొంది. పంట పక్వానికి వచ్చే దశలో నీరు వదిలేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో దీనిపై తహశీల్దార్, జిల్లా కలెక్టరేట్ వద్ద రైతులు ఆందోళనలు చేసిన ఘటనలు ఉన్నాయి. ఉంగుటూరు నియోజకవర్గంతోపాటు, అనేక నియోజకవర్గాల్లో వరి రైతుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న పరిస్థితులు కొనసాగుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు చేపల చెరువుల యాజమాన్యాల నుంచి మామూళ్లు దండుకుని వరి రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేపల చెరువులు సాగు చేసుకుంటున్న యాజమానులు పంట కాలువలను బాగు చేసేందుకు ఏమాత్రమూ సహకరించడం లేదని రైతులు చెబుతున్నారు. పంట కాలువలను ఆక్రమించుకుని నీరు కిందకు దిగకుండా చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇరిగేషన్, వ్యవసాయ అధికారులు సరిగ్గా వ్యవహరించకపోవడం కారణంగా వరిసాగు ఇబ్బందుల్లో పడుతుందన్న చర్చ రైతుల్లో కొనసాగుతోంది. రావులపర్రు రైతుల పరిస్థితి మరెక్కడా రాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.

- నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని సదరం పెంటగూడేనికి చెందిన గిరిజన చెంచు యువకుడిపై పులిదాడిచేసిన ఘటన సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన పులిచెర్ల అంకన్న తన వరిపొలంలో పురుగుమందు పిచికారి చేసేందుకు అత్త మామతో కలిసివెళ్లాడు. మధ్యాహ్న సమయంలో బహిర్భూమికి వెళ్లిన సమయంలో పొదలచాటున ఉన్న పెద్దపులి హఠాత్తుగా దాడి చేసింది. దీంతో యువకుడు, అత్తమామలు కేకలు వేయడంతో పెద్దపులి పారిపోయింది. అప్పటికే పులి పంజాతో గాయపడిన అతన్ని ఆత్మకూర్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గవర్నర్‌పేట బ్రాంచి-01451
డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002.

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట బ్రాంచి (01451). అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9(1) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన తనఖా/ఆధీనంలో ఉన్న స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఈ-వేలం ద్వారా బ్యాంక్ వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తము **రూ. 14,92,299.92** (అక్షరాలా పద్నాలుగు లక్షల తొంభై రెండు వేల రెండు వందల తొంభై తొమ్మిది రూపాయల తొంభై రెండు పైసలు మాత్రమే) మరియు **ది. 29-01-2024** నుండి తదుపరి వడ్డీ, ఒప్పంద రేటు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **గవర్నర్‌పేట బ్రాంచి (01451)**, వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.14-08-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది:ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఇ వేలం తేది మరియు సమయం : 14-08-2025, ఉ॥ 11.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీతల వివరములు: శ్రీ కర్లపాలెం రవికిరణ్, తండ్రి: రామకృష్ణ, డి.నెం. 1-2-107-31, మారుతీనగర్, కొత్తపేట, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500036. **హామీదారు: లేరు.**

స్థిరాస్తి వివరములు

సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం.2879/2013, తేది: 07.11.2013: ఆంధ్రప్రదేశ్, విజయవాడ, నున్న, పవర్ గ్రిడ్ దగ్గర, గుణదల రోడ్డు, ఆర్.ఎస్.నెం. 722/2ఏ, మహేశ్వరి హైట్స్ అపార్ట్‌మెంట్, 2వ అంతస్తులో నివాస ఫ్లాట్ నెం. 302 శ్రీ కర్లపాలెం రవి కిరణ్ గారికి చెందినది. ఫ్లాట్‌కి హద్దులు: **తూర్పు:** ఫ్లాట్ నెం.301, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** శూన్యాకాశము. **అపార్ట్‌మెంట్ యొక్క హద్దులు: తూర్పు:** డొంక, **దక్షిణం:** గొల్లపూడి పంపింగ్ పథకం కాలువ, **పడమర:** అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి సీతారావమ్మ గారి ఆస్తి, **ఉత్తరం:** బదిస దుర్గ గారి ఆస్తి

రిజర్వు ధర (రూ.) : రూ. 17,36,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 1,73,600/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్‌కి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేది నందు మొబైల్ నెం.7306142248, మెయిల్ ఐడి: ubin0801453@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

తేది: 18.07.2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గవర్నర్‌పేట బ్రాంచి-01451
డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002.

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట బ్రాంచి (01451). అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9(1) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన తనఖా/ఆధీనంలో ఉన్న స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఈ-వేలం ద్వారా బ్యాంక్ వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తము **రూ. 16,54,759/-** (అక్షరాలా పదహారు లక్షల యాభై నాలుగు వేల ఏడు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు **ది. 25-07-2024** నుండి తదుపరి వడ్డీ, ఒప్పందం రేటు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **గవర్నర్‌పేట బ్రాంచి (01451)**, వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.14-08-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది:ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం : 14-08-2025, ఉ॥ 11.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీతల వివరములు: 1) శ్రీ అంజనివేలి రతీష్ కుమార్, డి.నెం.29-27-40/1, సూర్యనారాయణ వీధి, సూర్యారావుపేట, విజయవాడ, ఏపి-520002. **2) భవానీ అంజనవేలి,** డి.నెం.29-27-40/1, సూర్యనారాయణ వీధి, సూర్యారావుపేట, విజయవాడ, ఏపి-520002. **3) సుబ్బారావు పిల్లిబోయిన,** నెం 61-31/3-7, గీతానగర్, కృష్ణలంక, విజయవాడ, ఏపి-520002.

స్థిరాస్తి వివరములు

సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం.10954/2014, తేది: 25.11.2014: షెడ్యూల్-ఏ క్రింద చూపిన స్థలంలో నిర్మాణంలో ఉన్న "విజయసాయి ఎన్‌క్లేవ్" ఏ-బ్లాక్, నాల్గవ అంతస్తులో 756 చ.అ.ల ప్లింత్ ఏరియా మరియు 126 చ.అ.ల కామన్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.508 **ఫ్లాట్‌కి హద్దులు: తూర్పు:** ఖాళీ స్థలం, **దక్షిణం:** ఫ్లాట్ నెం.507, **పడమర:** కారిడార్, **ఉత్తరం:** ఖాళీ స్థలం. కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, ఈడుపుగల్లు, ఆర్.ఎస్.నెం. 101/2, దగ్గరి డోర్.నెం. 2-214, మొత్తం విస్తీర్ణం 13225.30 చ.గ.లలో 36 చ.గ.ల పేర్కొనబడని వాటా గల **ఆస్తికి హద్దులు: తూర్పు:** వేమూరి కృష్ణ కుమారి గారికి చెందిన భూమి, **దక్షిణం:** నీటిబోదే, **పడమర:** ఈడుపుగల్లు నుంచి ఉప్పులూరు ఆర్ అండ్ బి రోడ్డు, **ఉత్తరం:** పర్వతనేని నాగేశ్వరరావు గారికి చెందిన భూమి.

రిజర్వు ధర (రూ.) : రూ. 16,61,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 1,66,100/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్‌కి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేది నందు మొబైల్ నెం.7306142248, మెయిల్ ఐడి: ubin0801453@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

తేది: 18.07.2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

గౌరవనీయ జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ అమరావతి బెంచ్ వారి సమక్షములో
CP(IB) No. 67/9/AMR/2024
లక్ష్మీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ & డెవలప్‌మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో

దిగువ వారి మధ్య:
మెస్సర్స్ ఝుర్ఝూర్ ఇన్ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, శ్యామ్ టవర్, ఆవరణ నం. 03-319, డిహెచ్- 6/11, యాక్షన్ ఏరియా 1డి, స్ట్రీట్ నం. 319, న్యూ టౌన్ కల్‌కత్తా 700156. **....ఆపరేషనల్ క్రెడిటర్**

వర్సెస్

మెస్సర్స్ లక్ష్మీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ & డెవలప్‌మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డి.నం: 54-16-12/28, జి1, ఎ-బ్లాక్, వసంత్ అపార్ట్‌మెంట్స్ శ్రీ నగర్ కాలనీ, శ్రీకాకుళం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ భారతదేశం- 520010 ప్రతినిధిగా డైరెక్టర్/అధీకృత ప్రతినిధి ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతుంది. **...కార్పొరేట్ రుణగ్రహీత**

కార్పొరేట్ రుణగ్రహీతకు నోటీసు

మెస్సర్స్ ఝుర్ఝూర్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు CP(IB) No. 67/9/AMR/2024 ప్రకారం మీ పై గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి, అమరావతి బెంచ్ వారి సమక్షములో ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 9 క్రింద కంపెనీ పిటిషన్ దాఖలు చేయడమైనది. **02-05-2025, 16-06-2025 మరియు 19-06-2025 తేదీలలో** మీకు నోటీసును పంపగా తిరస్కరించారు. **01-07-2025న,** గౌరవనీయులైన ట్రిబ్యునల్ వారు మీరు హాజరు కాలేదని గుర్తించి ప్రత్యామ్నాయ సేవను అనుమతించినారు. ఈ విషయం **11-08-2025న** గౌరవనీయులైన ఎన్‌సిఎల్‌టి, అమరావతి సమక్షములో జాబితా చేయబడిందని మీకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. మీరు హాజరు కానట్లయితే, పిటిషన్‌ను ఎక్స్-పార్టీ విచారణకు తీసుకోవచ్చును.

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ వారి ఉత్తర్వు ద్వారా

సం/- అభిషేక్ దాష్
ఆఫీస్: 3-4-526/2, 1వ అంతస్తు, బర్కత్‌పురా మెయిన్ రోడ్, అమరావతి బెంచ్ బ్యాంక్ ఆఫ్ బరోడా ఎదురుగా, హైదరాబాద్ - 500027
ఫోన్: 9652348372
e: abhishekdashyd@gmail.com.

IN THE COURT OF THE CHAIRMAN M.A.C.T.CUM. I ADDL DISTRICT JUDGE AT ADILABAD. (Telangana State)
O.P.No. 290 OF 2022

BETWEEN
Shaik Khaja @ Khaja Qureshi & others ...Petitioners
And
Joji Kondaveeti and others ...Respondents

To
1. Joji Kondaveeti S/o. Ranganna, Age: Major, Occ: Driver of Lorry bearing No. AP-16-TG-9189, R/o. H.No.42-75-16 A, Block No.2, Near Luna Centre, Ajith Singh Nagar, Vijayawada Uban, Dist: Krishna. AP State.
2. Kona Sourilu W/o.Venkata Ramana, Age: Major, Occ: Owner of Lorry bearing No. AP-16-TG-9189, H.No.42-75-18 A, Block No.2, Near Luna Centre, Ajith Singh Nagar, Vijayawada Urban, Dist: Krishna. AP State. (Respondents No.1 & 2)

It is bring to your notice that a case was filed before the Hon'ble Chairman MACT cum I Addl District Judge At Adilabad under MV Act for compensation on account of death of wife of petitioner No.1 in a Motor vehicle accident occurred on 09/10/2021 at about 1430 hrs near Toll Plaza of Dilawarpur vg within the limits of PS Dilawarpur, Dist: Nirmal, due to rash and negligent driving of the driver of Lorry bearing No. AP-16-TG-9189 the Respondent No.1 and the Respondent No.2 is the owner of said Lorry and the matter is posted for appearance of Respondent No.1 & 2 on **06/08/2025**, Hence you are hereby directed to appear before the above said Hon'ble Court on the above mentioned date at **10-30** a.m. either in person or through an advocate, otherwise the said matter will be decided in your absence as per law.

(BY THE ORDER OF THE COURT)
G.CHANDRA MOHAN
ADVOCATE
ADILABAD
Cell : 9059117195

HINDUJA HOUSING FINANCE
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN U65922TN2015PLC10093
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 8(5) మరియు 9(1) క్రింద రుణగ్రహీతకు స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

తేది: 22.07.2025

దిగువవారికి: 1. శ్రీ నాగమల్లేశ్వర రావ్ బొమ్ము, నివాసం: డోర్ నెం. 12-287, రామనాగారం, చల్లపల్లి, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521126 (రుణగ్రహీత), **2. శ్రీమతి మహాలక్ష్మి బొమ్ము భర్త నాగమల్లేశ్వర రావ్,** నివాసం: వాసం: డోర్ నెం. 12-287, రామనాగారం, చల్లపల్లి, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521126 ...సహ-రుణగ్రహీత
విషయము: SARFAESI యాక్ట్, 2002 క్రింద HHFLద్వారా సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం
రెఫరెన్స్: రుణ ఖాతా నెం. AP/VWD/BENZ/A000000680
మేడమ్(లు)/సర్(లు),

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 8(5) మరియు 9(1) ద్వారా ఈ నోటీసు జారీ చేస్తూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 2(ఎ) క్రింద పొందుపరిచినట్లు మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ఇకముందు సెక్యూరిటైజేషన్ యాక్ట్ గా పిలువబడుతూ మెస్సర్స్ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, కార్పొరేట్ కార్యాలయము: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా మరియు బ్రాంచ్ కార్యాలయము డోర్ నెం. 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవెన్యూ కాలనీ, విద్యుత్ భవన్ ఎదురుగా, యూనియన్ బ్యాంక్ పైన, కర్నూల్ టౌన్ మరియు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518002, ఇకముందు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా పిలువబడుతూ అధీకృత అధికారిగా పొందుపరచిన మాచే ఈ నోటీసు జారీ చేయడమైనది. నోటీసు యొక్క వివరములు క్రింది విధముగా ఉన్నవి.

1. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద తేది: 14.11.2024 నాటి స్వాధీనతా ప్రకటనను రెఫర్ చేస్తూ స్థిరాస్తి (సెక్యూర్డ్ ఆస్తి)కి సంబంధించి క్రింద తెలిపిన షెడ్యూల్ ప్రకారం మీకు జారీ చేసి మరియు సెక్యూర్డ్ ఆస్తి ప్రదేశములో దానిని అనుసరించి మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్)లోని నిబంధనలను మరియు రూల్స్ క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్లకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) ద్వారా తేది: 17.11.2024న రెండు దినపత్రికలలో అనగా ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ & విశాలాంధ్ర లలో సదరు నోటీసును ప్రచురించడమైనది. తేది: 09.04.2025న కోర్టు ద్వారా నియమించిన అధికారి ద్వారా సదరు ఆస్తిని భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనది.
2. నేటి వరకు HHFLకు చెందిన బకాయిలు పూర్తిగా చెల్లించుటలో మీరు విఫలమైనందున SARFAESI యాక్ట్ మరియు రూల్స్‌లోని నిబంధనల ప్రకారం క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముటకు HHFL వారు ప్రతిపాదించినారు. HHFL వారు సదరు సెక్యూర్డ్ ఆస్తులను బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు ఉద్దేశించినారు. సదరు సెక్యూర్డ్ ఆస్తులను ఔత్సాహిక కొనుగోలుదారులకు నిర్ణయించిన రిజర్వు ధర అనగా **రూ. 5,50,000/- (రూపాయలు ఐదు లక్షల యాభై వేలు మాత్రమే)** తగ్గకుండా అత్యధిక బిడ్డు/కొనుగోలు ధరకు ఆఫరు చేసిన వారికి అమ్మబడును. సీలు వేసిన బిడ్డు/ఆఫర్ దాఖలు చేయుటకు ఆఖరి తేది: 13.08.2025 మరియు వేలము తేది: 14.08.2025. వేలము నోటీసును రెండు దినపత్రికలలో అనగా "ది న్యూ ఇండియా ఎక్స్‌ప్రెస్" మరియు "ప్రజా శక్తిల"లో తేది: 23.07.2025 ప్రచురించినారు.
3. మీ ద్వారా పొందిన రుణముకు సంబంధించి రుణ ఒప్పందము మరియు ఇతర పత్రములలో పొందుపరిచిన నియమ నిబంధనలు ప్రకారం రావలసిన రుణ బకాయి మొత్తం **తేది: 10.07.2025 నాటికి రూ. 7,18,277/- (రూపాయలు ఏడు లక్షల పద్దెనిమిది వేల రెండు వందల డెబ్బై ఏడు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, అపరాధ వడ్డీ, ధరలు మరియు చార్జీలతో ఈ నోటీసు తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించుటలో విఫలమైనచో ఈ క్రింది సంతకముదారు ద్వారా క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను ప్రైవేట్ ఒప్పందం/వేలము ద్వారా అమ్మబడునని ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయడమైనది. కానీ ఇంతకుపూర్వము కూడా వేలము నిర్వహించినప్పటికీ రిజర్వు ధరకు సామానమైన బిడ్డు అందుకొనలేదు. కావున మొత్తం బకాయిలు మీరు చెల్లించుటలో విఫలమైనచో ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా ప్రైవేట్ ఒప్పందం ద్వారా క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మబడును. అంతేకాక సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రొసీడింగ్స్‌లో సర్దుబాటు చేసిన తరువాత హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌కు మీరు చెల్లించవలసిన రుణ బకాయి మొత్తములో ఏదైన బ్యాలెన్స్ ఉన్నచో మీ నుండి వసూలు చేయబడిందని మీరు గమనించగలరు.

స్థిరాస్తి వివరణ (సెక్యూర్డ్ ఆస్తి): కృష్ణా జిల్లా, ఎస్ఆర్‌ఓ మొవ్వ, మొవ్వ మం॥, పెదననాగల్లు గ్రా॥, పెదననాగల్లు గ్రామ పంచాయతీ, అసెస్‌మెంట్ నెం. 983, డోర్ నెం. 7-83, ఆర్.ఎస్. నెం. 383లో 193.6 చ॥గ॥లు లేదా 162.624 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో కూడిన భూమి మరియు ఆర్.సి.సి. భవనము యావదాస్తి. అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్-41.6 అడుగులు, పడమర: బొమ్ము నాగి రెడ్డి కి చెందిన స్థలం -41.6 అడుగులు, ఉత్తరం: పేరం వెంకటేశ్వర రావ్ కు చెందిన స్థలం -42 అడుగులు, దక్షిణం: పోసిన పెద్ది రాజులు కు చెందిన స్థలం-42 అడుగులు.

రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 815/2021, తేది: 16.04.2021 ఎస్ఆర్‌ఓ మొవ్వ

ప్రదేశం: కృష్ణా, తేది: 23.07.2025 — **సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

అచ్యుతానందన్‌కు అశ్రునివాళి

- దారిపొడవునా పోటెత్తిన జనసంద్రం
- సొంత వూరు అలప్పూజకు భౌతికకాయం
- నేటి సాయంత్రం 4గంటలకు అంత్యక్రియలు

తిరువనంతపురం : కేరళ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్టు యోధుడు విఎస్ అచ్యుతానందన్ భౌతిక కాయాన్ని సందర్శించేందుకు జనసంద్రం పోటెత్తింది. కార్మికులు, మహిళలు, సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం అవిశ్రాంతంగా పోరాడిన తమ ప్రియతమ నేతను చివరిసారిగా చూసుకోవడానికి వచ్చిన అభిమానులతో తిరువనంతపురంలోని దర్బార్ హాల్ ప్రాంతమంతా జన సంద్రంగా మారింది. తన స్వస్థలం అలప్పూజకు 155 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో ఆరు దశాబ్దాలకుపైగా తన రాజకీయ జీవితాన్ని గడిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు బార్టన్ హిల్ సమీపంలోని ఆయన నివాసం నుంచి భౌతిక కాయాన్ని ఎకెజి స్టడీ రీసెర్చ్ సెంటర్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచారు. వేలాదిమంది ప్రజలు భారమైన హృదయాలతో తామెంతగానో ప్రేమించే నేతకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన అందించిన స్ఫూర్తిని ముందుకు తీసుకెళతామని ప్రతిన చేశారు. అచ్యుతానందన్‌కు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, గవర్నర్ ఆర్‌వి ఆర్లేకర్, మంత్రులు, మాజీ మంత్రులు, అసెంబ్లీ స్పీకర్ ఎఎన్ షంసీర్, వివిధ పార్టీల నాయకులు, అధికారులు నివాళులర్పించారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి, రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్, పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ విజయ రాఘవన్, అశోక్ ధావలే, విజూ కృష్ణన్, సీనియర్ నాయకులు ప్రకాశ్ కరత్, బృందాకరత్, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, అన్నీ రాజా, బినోయ్ విశ్వం, వివిధ మతాల, సాంస్కృతిక నాయకులు, సినీ ప్రముఖులు అచ్యుతానందన్‌కు ఘనంగా నివాళులర్పించారు.

అచ్యుతానందన్‌కు నివాళులర్పిస్తున్న కేరళ సిఎం పినరయి విజయన్, సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి తదితరులు

దారిపొడవునా ఘన నివాళి

ప్రజల సందర్శన అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రత్యేక వాహనంలో ఆయన భౌతిక కాయం 66వ జాతీయ రహదారి మీదుగా అలప్పూజ బయల్దేరింది. వేల మంది ప్రజానీకం పోటెత్తడంతో ఇక్కడికి రెండు కిలోమీటర్ల దూరంలోని పట్టోంకు వెళ్లడానికే రెండున్నర గంటల సమయం పట్టింది. తిరువనంతపురానికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న అట్టింగల్ చేరుకోవడానికే ఏడు గంటల సమయం పట్టింది. రాత్రి 9 గంటలకు ఆయన సొంత ప్రాంతమైన అలప్పూజ చేరుకోవాల్సి ఉండగా, అక్కడికి చేరేటప్పటికి తెల్లవారు జాము అవుతుందని భావిస్తున్నారు. పున్నప్ర–వాయలార్ పోరాటం నుంచి తమకు ఆయనతో గల అనుబంధం వరకూ తలచుకుంటూ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. రెడ్ సెల్యూట్ కామ్రేడ్ అంటూ నినాదాలు దారిపొడవునా మార్మోగాయి. అలప్పూజ వరకు సాగే అంతిమయాత్రలో దారిపొడవునా పలు జిల్లాల్లో పలు ప్రాంతాలను నిర్దేశించి, అక్కడ ప్రజలు సందర్శించుకుని, అఖరిసారిగా నివాళులు అర్పించడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు. తిరువనంతపురం జిల్లాలోనే ప్రజల సందర్శన కోసం 27చోట్ల ఏర్పాట్లు చేశారు. కొల్లాం, అలప్పూజ జిల్లాల్లోనూ పలు ప్రాంతాల్లో ఇదేవిధంగా ఏర్పాట్లు చేశారు. దారి పొడవునా కార్మికులు, ఆటో డ్రైవర్లు, దినసరి కూలీలు, ఇలా ఒక్కరేమిటి ప్రతి ఒక్కరూ తమ నాయకుని కడసారి సందర్శించుకుని కన్నీటి పర్యంతమవుతూ... అంతిమ వీడ్కోలు పలికారు. ఒకప్పుడు తమ కోసం, తమ ప్రయోజనాల కోసం నిలబడి, పోరాడిన ఆ మూర్తిని కన్నులారా చూసుకున్నారు. బుధవారం ఉదయం 9గంటలవరకు అక్కడ ప్రజల సందర్శనార్థం వుంచుతారు. ఆ తర్వాత పదిగంటలకు సిపిఎం జిల్లా కార్యాలయంలో కార్యకర్తలు, ప్రజలు చూసేందుకు వీలుగా వుంచుతారు. అలప్పూజ పట్టణంలోని బీచ్ రిక్రియేషన్ గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలవరకు వుంచుతారు. ప్రజలు చివరిసారిగా సందర్శించుకుని, నివాళులర్పించిన అనంతరం సాయంత్రం 4గంటల సమయంలో పున్నప్ర వాయిలార్ అమరుల అంత్యక్రియలు జరిగిన వాలియా చుడుకాడ్ క్రియేషన్ గ్రౌండ్ వద్ద పూర్తిస్థాయి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తారు. ప్రజలు కడసారి సందర్శించుకోవడానికి వీలుగా భారీగా ఏర్పాట్లు చేశారు.

నివాళులర్పిస్తున్న సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా తదితరులు

ఢిల్లీలో అచ్యుతానందన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ రాజధాని ఢిల్లీలోని కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్‌కు ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులు, జర్నలిస్టులు సహా అనేక మంది సిపిఎం కేంద్ర కమిటీ కార్యాలయం, కేరళ హౌస్ వద్ద మంగళవారం నివాళులర్పించారు. సిపిఎం కేంద్ర కమిటీ కార్యాలయంలో చైనా రాయబార కార్యాలయం ప్రతినిధి మంత్రి కౌన్సెలర్ షు గుహెూల్, విఎస్ చిత్రపటం వద్ద పూలతో నివాళులర్పించారు. పొలిట్‌బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు, తపన్ సేన్, ఆర్ అరుణ్ కుమార్, అమ్రా రామ్ (ఎంపి), కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు వి మురళీధరన్, కేంద్ర కమిటీ సభ్యులు మహ్మద్ యూసుఫ్ తరిగామి (ఎమ్మెల్యే), సిఐటియు జాతీయ కార్యదర్శి ఎఆర్ సింధు, ఐద్వా కోశాధికారి ఎస్ పుణ్యవతి, ఎఐఎడబ్ల్యుయు సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి అనురాగ్ సక్సేనా, కేంద్ర కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు హన్నన్ మొల్లా, ఎంపి ఆర్ సచ్చిదానందం, ఎస్ఎఫ్ఐ నేత విపి సాను, సీతారాం ఏచూరి సతీమణి, జర్నలిస్ట్ సీమా చిష్టి, కేరళ హౌస్‌లో యుడిఎఫ్ ఎంపిలు ఎన్‌కె ప్రేమచంద్రన్, డీన్ కురియాకోస్, బెన్నీ బెహన్నన్, షఫీ పరంబిల్, ఇతరులు పుష్పాంజలి ఘటించారు. సోపాన సంగీతకారుడు ఎన్ హరిగోవిందన్ సంగీత ప్రదర్శనలతో విఎస్‌కు నివాళులర్పించారు.

పిటిషన్‌ను ఉపసంహరించుకున్న వైవి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తిరుమల కల్తీ నెయ్యి కేసు దర్యాప్తుపై దాఖలు చేసిన పిటిషన్‌ను వైసిపి ఎంపి వైవి సుబ్బారెడ్డి ఉపసంహరించుకున్నారు. కల్తీ నెయ్యి కేసులో తనను అక్రమంగా ఇరికించాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందంటూ ఆయన గతంలో సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌ను మంగళవారం సిజెఐ బిఆర్ గవాయి నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. కల్తీ నెయ్యి కేసుపై నియమించిన సిట్ దర్యాప్తును సుప్రీంకోర్టే పర్యవేక్షించాలని కూడా పిటిషన్‌లో కోరారు. అయితే విచారణ సందర్భంగా ఈ అంశంపై ఇతర న్యాయ మార్గాలను పరిశీలిస్తున్నామని, పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నామని సుబ్బారెడ్డి తరపున న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. దీంతో ధర్మాసనం అనుమతినిచ్చింది.

క్రీడాకారిణిపై గ్యాంగ్‌రేప్ కేసులో ముగ్గురు హాకీ ట్రైనర్ల అరెస్టు

- ఒడిశాలో పెరిగిపోతున్న అత్యాచారాలు

భువనేశ్వర్ : బిజెపి పాలిత ఒడిశాలో అత్యాచారాలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మైనర్ హాకీ క్రీడాకారిణిపై అత్యాచారం కేసులో ముగ్గురు ట్రైనర్లను ఒడిషా పోలీసులు అరెస్టు చేశారు. ప్రాథమిక దర్యాప్తులో తగిన ఆధారాలు లభించడంతో జాజ్‌పూర్ టౌన్‌లోని ఒడిషా నావల్ టాటా హాకీ శిక్షణ కేంద్రంలో పనిచేస్తున్న ట్రైనర్స్ సార్థక మొహంతి, సందీప్ స్వైన్, సాగర్ నాయక్‌ను అదుపులోకి తీసుకున్నట్లు జాజ్‌పూర్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఇన్‌చార్జ్ శరత్‌పాత్ర తెలిపారు. రూర్కెలాలో మార్చిలో నిర్వహించిన శిక్షణా శిబిరంలో తనపై అత్యాచారం జరిగిందని బాలిక ఫిర్యాదు చేసింది.

ఆందోళనకరంగా అత్యాచార ఘటనలు

ఒడిషాలో మైనర్ బాలికలపై సామూహిక అత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నెల 21న జగత్సింగ్‌పూర్, మల్కాన్‌గిరి జిల్లాల్లో ఇలాంటి రెండు ఘటనలు జరిగాయి. జగత్సింగ్‌పూర్ జిల్లాలో ఒక బాలిక పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనడానికి వెళుతుండగా ఆమె గ్రామానికే చెందిన ముగ్గురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాలిక పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. మల్కాన్‌గిరి జిల్లాలో పుట్టిన రోజు వేడుకలకు వెళ్లిన బాలికపై ఆమె స్నేహితులే లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. బాలిక ఇంటికి తిరిగి వస్తుండగా ఒక ట్రక్ డ్రైవర్ లైంగిక దాడికి పాల్పడ్డాడు.

కూల్చివేతలు ఆపండి

- ఢిల్లీ సిఎం నివాసం వద్ద భారీ వర్షంలోనూ స్థానికుల ఆందోళన
- పునరావాసం కల్పించే వరకూ తొలగించవద్దని డిమాండ్

న్యూఢిల్లీ : సరైన పునరావాసం లేకుండా దేశ రాజధానిలోని ఇందిరా కాలనీలో తొలగింపులు, కూల్చివేతలు వద్దని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా నివాసం వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆవాస్ అధికార్ జన్ ఆందోళన్ ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాదిమంది ఇందిరా కాలనీ నివాసితులు, సిపిఎం, సిపిఐ (ఎంఎల్), సిపిఐ, డివైఎఫ్ఐ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, సిఐటియు, ఎఐసిటియు ప్రతినిధులు పాల్గొన్నారు. భారీ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా నిరసన కొనసాగింది. పంజాబీ బాగ్ ప్రాంతంలోని ఇందిరా కాలనీకి రైల్వే జారీ చేసిన అక్రమ నోటీసును ఖండించారు. ఢిల్లీ అర్బన్ షెల్టర్ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు (డియుఎస్ఐబి) నోటిఫైడ్ సెటిల్మెంట్ అయిన ఇందిరా కాలనీకి ఎలా నోటీసులు జారీ చేస్తారని ప్రశ్నించారు. ఈ నిరసనలో సిపిఎం ఢిల్లీ నాయకులు ఆశా శర్మ, సిద్ధేశ్వర్ శుక్లా, డివైఎఫ్ఐ ఢిల్లీ కార్యదర్శి అమన్ సైని, సిపిఎం నార్త్ వెస్ట్ సెక్రటరీ గోవింద్ జా, ఎస్ఎఫ్ఐ నాయకులు అంకిత్, సిపిఎం (ఎంఎల్) నాయకులు ఆర్‌పి సింగ్, శ్వేతా రాజ్, సిపిఐ నేతలు సంజీవ్ రానా, ఐద్వా నాయకులు మీనా, ఇందిరా కాలనీ నివాసితులు మనోజ్, అనిత తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ప్రభుత్వ బుల్డోజర్ విధానాలను ప్రశ్నించారు. తొలగింపుతో దశాబ్దాలుగా ఈ కాలనీలో నివాసం ఉంటున్న వేలాది కష్టజీవుల కుటుంబాలు నిరాశ్రయులవుతాయని విమర్శించారు. వారి పిల్లల విద్య, యువత భవిష్యత్ నాశనం అవుతుందని, జీవనోపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరువాత సిపిఎం నుంచి సిద్ధేశ్వర్ శుక్లా, ఆశాశర్మ, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి నుంచి రిక్తా, తుషార్, నివాసితులు శంభు ప్రసాద్, పూల్‌వతి, హిరా లాల్, ప్రమోద్‌లతో కూడిన ప్రతినిధి బృందం ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పించింది. అక్రమ కూల్చివేతలను ఆపడానికి, డియుఎస్ఐబి విధానాలకు అనుగుణంగా పునరావాసం కల్పించడానికి తక్షణమే జోక్యం చేసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. రైల్వే జారీ చేసిన నోటీసు ఆమోదయోగ్యం కాదని ప్రతినిధి బృందం తెలిపింది. ఈ సమస్యను ప్రస్తావిస్తూ రైల్వే శాఖకు లేఖ రాయాలని సిఎంను కోరింది. ఇందిరా కాలనీలో కూల్చివేత ఆపకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైల్వే యంత్రాంగం అందుకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించాయి.

ఇంధన స్విచ్ వ్యవస్థల్లో సమస్యల్లేవు !

- బోయింగ్ విమానాల తనిఖీలపై ఎయిర్ ఇండియా ప్రకటన
- ఢిల్లీలో ఎయిర్ ఇండియా విమానంలో మంటలు

ముంబయి : బోయింగ్ 787, బోయింగ్ 737 విమానాల్లో ఇంధన కంట్రోల్ స్విచ్ (ఎఫ్‌సిహెచ్)లకు సంబంధించిన లాకింగ్ వ్యవస్థను ముందు జాగ్రత్త చర్యగా సంపూర్ణంగా తనిఖీలు చేశామని, ఎక్కడా ఎలాంటి సమస్య కనిపించలేదని ఎయిర్ ఇండియా మంగళవారం పేర్కొంది. గత నెలలో అహ్మదాబాద్‌లో విమానం కూలిపోవడానికి ముందు ఇంధన స్విచ్‌లు ఆఫ్‌చేసి వున్నాయని ఆ విమాన ప్రమాదంపై ఇచ్చిన ప్రాథమిక నివేదిక పేర్కొన్న నేపథ్యంలో అన్ని బోయింగ్ విమానాల్లోనూ 21వ తేదీకల్లా తనిఖీలు పూర్తి చేయాలని గత వారం ఎయిర్ ఇండియాకు డిజిసిఎ ఆదేశాలు జారీ చేసింది. ఈ తనిఖీల్లో లాకింగ్ వ్యవస్థలకు సంబంధించి ఎలాంటి సమస్యలను కనుగొనలేదని టాటా గ్రూపు ఒక ప్రకటనలో పేర్కొంది. ఎయిర్ ఇండియాలో బోయింగ్ 787 విమానాలను నిర్వహిస్తుండగా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ భాగంగా బోయింగ్ 737 వున్నాయి. మొత్తంగాఇండియన్ ఎయిర్‌లైన్‌సలో 150కిపైగా బోయింగ్‌లు వున్నాయి.

విమానంలో మంటలు

హాంకాంగ్ నుండి ఢిల్లీకి వచ్చిన ఎయిర్ ఇండియా ఎఐ 315 విమానం తోక భాగానికి నిప్పంటుకుంది. విమానంలోని ఆగ్జిలరీ పవర్ యూనిట్ (ఎపియు)లో మంటలు రేగడంతో ఈ పరిస్థితి ఉత్పన్నమైంది. హాంకాంగ్ నుండి ఢిల్లీకి చేరుకున్న వెంటనే గేటు వద్ద పార్క్‌చేశారు. ఆ కాసేపటికే మంటలు తలెత్తాయని, ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షితంగానే వున్నారని ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రయాణికులందరూ కిందకు దిగుతున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఎపియు ఆటోమేటిక్‌గానే షట్‌డౌన్ అయ్యేలానే దాని వ్యవస్థ రూపొందిందని, కాబట్టి భయపడాల్సిన పనిలేదని ఆ ప్రకటన పేర్కొంది. విమానానికి కొంచెం నష్టం జరిగిందన్నారు. తదుపరి దర్యాప్తు చేపట్టాల్సిన అవసరం వుందని ఎయిర్‌లైన్స్ ప్రతినిధి తెలిపారు.

మిగ్-21 యుద్ధ విమానాలకు గుడ్‌బై

న్యూఢిల్లీ : భారత వైమానిక దళం కీలక నిర్ణయం తీసుకొంది. మిగ్-21 యుద్ధ విమానాలను ఈ ఏడాది సెప్టెంబరు నాటికి దశలవారీ ఫ్లీట్ నుంచి తొలగించనుంది. మిగ్-21 జెట్‌లను ప్రస్తుతం 23 స్క్వాడ్రాన్ నిర్వహిస్తోంది. వారిని పాంథర్స్‌గా పిలుస్తుంటారు. ప్రస్తుతం ఇవి రాజస్థాన్‌లోని నల్ ఎయిర్‌బేస్‌లో ఉన్నాయి. ఈ మిగ్-21 విమానాల స్థానంలో ఎల్‌సిఎ మార్క్-1ఎ విమానాలతో భర్తీ చేయనున్నట్లు ఎయిర్‌ఫోర్స్ అధికార వర్గాలు తెలిపాయి. మిగ్-21 భారత్ తొలి సూపర్‌సోనిక్ యుద్ధ విమానం. దీన్ని 1963లో భారత వైమానిక దళంలో ప్రవేశపెట్టారు.

ఈ విమానం 1960 నుంచి 70 సంవత్సరాల్లో సాంకేతికంగా అభివృద్ధి చేశారు. ప్రస్తుతం భారత వైమానిక దళం వద్ద మిగ్-21 అనేక మోడల్స్ ఉన్నాయి. 1965 ఇండో-పాక్ యుద్ధం, 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం, 1999 కార్గిల్ యుద్ధం, 2019లో బాలాకోట్ వైమానిక దాడుల్లో మిగ్-21 యుద్ధ విమానాలు కీలకపాత్ర పోషించాయి. బాలాకోట్ వైమానిక దాడుల సమయంలో అప్పటి వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ ఈ యుద్ధ విమానాన్నే నడిపిన విషయం తెలిసిందే. అదే సమయంలో ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ మిగ్-21 సేవలు అందించాయని అధికార వర్గాలు తెలిపాయి. మిగ్-21ని రష్యా నుంచి భారత్ తీసుకొచ్చింది. ప్రభుత్వం 874 మిగ్-21లను కొనుగోలు చేసింది. ప్రపంచంలోని దాదాపు అరవై దేశాలు తమ ఫ్లీట్‌లో మిగ్-21 యుద్ధ విమానాలను చేర్చుకున్నాయి. ఇటీవల కాలంలో మిగ్-21 విమానాలు కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ విమానాలను వెనక్కి తీసుకోవాలనే చర్చ మొదలైంది. భారత వైమానిక దళంలో మిగ్-21 చాలా సుదీర్ఘకాలం పాటు సేవలందించిందని, 1965 నుంచి ప్రతి సైనిక ఆపరేషన్‌లో పాల్గొందని ఎయిర్‌ఫోర్స్ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్‌లో ఛండీగఢ్‌లో జరిగే కార్యక్రమంలో వైమానిక దళం బైసన్ మిగ్-21 విమానాలకు వీడ్కోలు పలుకనున్నది. ఈ కార్యక్రమానికి సీనియర్ వైమానిక దళ అధికారులు హాజరవుతారని సంబంధిత వర్గాలు వివరించాయి.

సోషలిజంపై అమెరికా యువత ఆసక్తి

- 62% యువత సానుకూలం
- 'కాటో- యుగోవ్' సర్వే వెల్లడి

వాషింగ్టన్ : ప్రపంచ పెట్టుబడిదారుల స్వర్గధామం అమెరికాలో కొత్త రాజకీయ ఆలోచనలు రేకెత్తుతున్నాయి. ఇటీవల కాటో - యుగోవ్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఆసక్తికరమైన విషయాలు వెలుగుచూశాయి. 30 ఏళ్లలోపు అమెరికన్లు 62 శాతంమంది సోషలిజంపై, 34 శాతం మంది కమ్యూనిజంపై సానుకూలత వ్యక్తం చేశారని ఆ సంస్థ ప్రకటించింది.

కొత్త ఆలోచనల వైపు కొత్త తరం (జన్ జడ్) :

అమెరికా సమాజంలో దశాబ్దాలుగా సోషలిజంపై విషప్రచారం కొనసాగించినా యువతలో సామ్యవాద భావనలు ముందుకు రావడం విశేషం. సామ్రాజ్యవాద అనుకూల కాటో - యుగోవ్ సంస్థల సర్వేలో సోషలిజంపై, కమ్యూనిజంపై మీ దృక్పథం ఏమిటి? అని ప్రశ్నించగా సోషలిజంపై 46% మంది, కమ్యూనిజంపై 14% మంది సానుకూలంగా స్పందించారు. 30 ఏళ్లలోపువారైతే 34% మంది కమ్యూనిజంపై సానుకూల దృక్పథంతో ఉన్నామని తెలిపారు. అమెరికాలో 1997 - 2012 మధ్య జన్మించిన " జనరేషన్ జడ్ " పెట్టుబడిదారీ వ్యవస్థ తాలూకా వినాశకర ఫలితాలు అనుభవిస్తున్నవారే. 2008 సబ్ ప్రైమ్ సంక్షోభం, పర్యావరణ విధ్వంసం, ఉక్రెయిన్, మధ్యప్రాచ్యంలో యుద్ధాలు, ముఖ్యంగా నిరుద్యోగం, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అమెరికన్ యువతలో పెట్టుబడిదారీ వ్యవస్థ పట్ల వ్యతిరేకతను పెంచాయని విశ్లేషకులు భావిస్తున్నారు. బైడెన్, ట్రంప్ ప్రజావ్యతిరేక విధానాలను చూసిన తరం వారి వైఖరిని బహిరంగంగా వ్యతిరేకిస్తోంది. ఇటీవల "నో కింగ్స్, గుడ్ ట్రబుల్ " ఉద్యమాల్లో గణనీయమైన సంఖ్యలో యువత పాల్గొన్నారు. వాషింగ్టన్ పోస్ట్ కథనం ప్రకారం జనరేషన్ జడ్ (జన్ జడ్) గతం కన్నా గృహనిర్మాణానికి 31 శాతం, ఆరోగ్య బీమాకి 46 శాతం, ఇతర బీమాలకు 100 శాతం అధికంగా చెల్లిస్తున్నారని, వారి ఆదాయాలు 26 శాతమే పెరిగాయని తెలిపింది. హార్వర్డ్ యూత్ పోల్ సంస్థ నిర్వహించిన సర్వేలో 30 ఏళ్లలోపువారిలో 16 శాతం మందే తమ ఆర్థిక పరిస్థితి బాగుందన్నారని తెలిపింది. ఇటీవలే న్యూయార్క్ మేయర్ స్థానానికి డెమొక్రటిక్ అభ్యర్థిగా ఎన్నికైన జొహ్రాన్ మమ్దానికి యువతే ఎక్కువ మంది ఓట్లు వేశారు.

నేడు రష్యా, ఉక్రెయిన్ శాంతి చర్చలు

కీవ్ : రష్యా, ఉక్రెయిన్ బుధవారం తాజాగా శాంతి చర్చలు జరపనున్నాయి. ఇస్తాంబుల్‌లో రెండు దఫాలుగా జరిగిన చర్చలకు కొనసాగింపుగా ఇవి జరగనున్నాయి. యుద్ధాన్ని ముగించడంపై గతంలో జరిగిన ఈ చర్చల్లో ఎలాంటి పురోగతి సాధించలేదు. అందుకే మరోసారి చర్చలు జరుపుతున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ ప్రకటించారు. చర్చలు జరిపేందుకు సంబంధించిన సన్నాహాలు, ఏర్పాట్ల గురించి ఉక్రెయిన్ భద్రతా కౌన్సిల్ చీఫ్ రుస్తుం ఉమ్‌రోవ్‌తో సోమవారం చర్చించినట్లు జెలెన్స్కీ సోమవారం తెలిపారు. మే 16న ఒకసారి, జూన్ 2న మరోసారి ఉభయపక్షాలు ఇస్తాంబుల్‌లో భేటీ అయ్యాయి. కాల్పుల విరమణ కుదుర్చుకోవాలని అమెరికా ఒత్తిడి తెస్తున్న నేపథ్యంలో ఈ చర్చలు జరిగాయి. కేవలం ఖైదీల మార్పిడికి మాత్రమే ఇంతవరకు ఉభయ పక్షాలు అంగీకరించాయి. నాలుగు ప్రాంతాలను ఉక్రెయిన్ వదులుకోవాలని రష్యా డిమాండ్ చేస్తోంది. వీటిల్లో అన్నింటికంటే ముందుగా 2014లో తాము స్వాధీనం చేసుకున్న క్రిమియాను వదులుకోవాలని కోరుతోంది. నాటో కూటమిలో చేరే ఆలోచనను ఉక్రెయిన్ విరమించుకోవాలని పట్టుబడుతోంది. 50 రోజుల్లో ఒప్పందం కుదుర్చుకోకపోతే రష్యాపై భారీగా ఆంక్షలు తప్పవని గత వారం ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

ముంబయి పేలుళ్ల కేసును తిరిగి దర్యాప్తు చేయాలి

- నిర్దోషిగా విడుదలైన అబ్దుల్ షేక్ డిమాండ్
- అమాయకులైన ఆ 12మందికి నష్టపరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి

ముంబయి : ముంబయి పేలుళ్ల కేసును పూర్తిగా తిరిగి దర్యాప్తు చేయాలని ఈ కేసులో 2015లోనే నిర్దోషిగా విడుదలైన అబ్దుల్ వహిద్ షేక్ డిమాండ్ చేశారు. హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేసి కేసును విచారించాలని కోరారు. ఈ కేసులో గతంలో దోషులుగా పేర్కొన్న 12మంది నిందితులను నిర్దోషులుగా బాంబే హైకోర్టు ఈ నెల 21న విడిచిపెట్టింది. ఆ నేపథ్యంలో షేక్ పై డిమాండ్ చేశారు. ప్రాసిక్యూషన్ ఈ కేసులో ఘోరంగా విఫలమైందని, నిందితులు ఆ నేరానికి పాల్పడ్డారంటే నమ్మలేకపోతున్నామని, బలమైన సాక్ష్యాధారాలు కూడా లేవని హైకోర్టు పేర్కొంది. దీనిపై షేక్ స్పందిస్తూ ఈ పేలుళ్లకు సంబంధించిన అసలు కుట్రదారులను కనుగొనడానికి మళ్లీ దర్యాప్తు చేపట్టాలని కోరారు. ఇంత లోపభూయిష్టమైన దర్యాప్తు చేపట్టిన ఎటిఎస్ క్షమాపణలు చెప్పాలని కోరారు. 19 ఏళ్లపాటు కారాగారంలో మగ్గిపోయిన ఆ 12మందికి 19కోట్ల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. చాలా ఆలస్యంగానైనా వారికి న్యాయం జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు. 2006 జులై 11న ముంబయి లోకల్ రైళ్లలో జరిగిన పేలుళ్లలో మరణించిన 180మంది కుటుంబ సభ్యులకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. స్వతహాగా టీచర్ అయిన షేక్ జైల్లో వున్నపుడు దీనిపై ఆయన ఒక పుస్తకం కూడా రాశారు.

రచయిత, జర్నలిస్ట్ రామచంద్రరావు మృతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

రామచంద్రరావు

రచయిత, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సుంకర రామచంద్రరావు (75) మంగళవారం తుదిశ్వాస విడిచారు. 1951 ఆగస్టు 5న విజయవాడలో జన్మించిన ఆయన హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. కొన్నేళ్లుగా మధుమేహం, గుండె, కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. కొన్ని నెలలుగా డయాలసిస్ చేయించుకుంటున్నారు. తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆయనను సోమవారం రాత్రి కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. రామచంద్రరావు తండ్రి శివరామయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కాలం నుండి విజయవాడలో కమ్యూనిస్టు ఉద్యమంలో ఉన్నారు. ఆ తర్వాత సిపిఎంలో పని చేశారు. ఆయన పెద్ద కుమారుడైన రామచంద్రరావు ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతిలో జర్నలిస్టుగా 17 ఏళ్ల పని చేశారు. 'మార్క్స్, ఫ్రాయిడ్ తులనాత్మక అధ్యయనం' అనే అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. ఐసిఎఫ్ఎఐ విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ మెంబర్‌గా నాలుగేళ్ల పనిచేశారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రచురించిన ఎ.ఎస్.నీల్ రచనలు 'పిల్లల సంపూర్ణ వికాసానికి పెద్దలతో, సమాజంతో వచ్చే సమస్యలు, పిల్లలు నేర్చుకోవడంలో ఉపాధ్యాయులతో వచ్చే సమస్యలు, పిల్లలు నేర్చుకోవడంలో తల్లిదండ్రులతో వచ్చే సమస్యలు, సమ్మర్ హిల్... పిల్లల పెంపకంలో సంచలనం తదితర పుస్తకాలను అనువదించారు. వీటితోపాటు 'మీ గురించి మీకు తెలుసా!', 'కమ్యూనిస్టు ఉద్యమం – సుభాష్ చంద్రబోస్', జర్మన్ మార్క్సిస్టు సైకాలజిస్ట్ 'వినవోయి అల్పజీవి (విల్‌హెల్మ్ రైక్)', గ్రంథాలనూ అనువదించారు. విజయవాడ మార్క్సిస్టు అధ్యయన వేదిక, సోషల్ సైన్స్ ట్రస్ట్ వారు నిర్వహించిన సెమినార్లలో ప్రసంగించారు.

ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్, జిఎం సంతాపం

రామచంద్రరావు మృతికి ప్రజాశక్తి బుక్‌హౌస్ సంపాదకులు ఎం.వి.ఎస్.శర్మ, జనరల్ మేనేజర్ కె.లక్ష్మయ్య సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

కరేడు భూ సేకరణ చట్టవిరుద్ధం

- తక్షణమే నిలిపివేయండి
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇఎఎస్ శర్మ లేఖ

ప్రజాశక్తి - విశాఖపట్నం

నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలో 8348 ఎకరాలకుపైగా సస్యశ్యామలమైన వ్యవసాయ భూములు, చెరువులు, ఖనిజ వనరులను వేలాది కోట్ల రాయితీలతో ఇండోసోల్ కంపెనీకి ధారాదత్తం చేసి, వ్యవసాయ భూముల మీద ఆధారపడే వేలాది కుటుంబాల ఉపాధికి నష్టం కలిగించే ప్రతిపాదికను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ పూర్వ కార్యదర్శి ఇఎఎస్.శర్మ కోరారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయన మంగళవారం లేఖ రాశారు. కరేడు పంచాయతీలోని గ్రామాల్లోని భూములే కాకుండా ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ, బింగినిపల్లి గ్రామాల్లో అదనంగా వ్యవసాయ భూములను ఇండోసోల్ కంపెనీ కోసం తీసుకోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. 30 గిగావాట్ల సోలార్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్టు కోసం ప్రజల వద్ద నుంచి వారి ముందస్తు సమ్మతి తీసుకోకుండా బలవంతంగా సేకరించే ప్రాదిపదికన చేపట్టడం బాధాకరమని పేర్కొన్నారు. కరేడు ప్రాంతంలో భూగర్భ జలాలు తక్కువ లోతులోనే పుష్కలంగా లభ్యమవుతాయని, రైతులు వరి, కూరగాయలు, వేరుశనగ వంటి పంటలు విస్తృతంగా పండిస్తున్నారని, ఉలవపాడు మామిడి జాతీయ స్థాయిలో ప్రసిద్ధి గడించిందని గుర్తు చేశారు. ఆ ప్రాంతంలో వేలాది మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి ఉన్నారని తెలిపారు. వందలాది మంది సంప్రదాయ మత్స్యకారులు అక్కడ మత్స్య వనరుల మీద ఆధారపడిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ ప్రాంతంలో మంచి పశుసంపద ఉందని, ఇండోసోల్ కంపెనీ వారి ప్రాజెక్టు వస్తే అవన్నీ పూర్తిగా నాశనమయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. ఆయా చోట్ల ఉన్న ఎన్నో చెరువులు కంపెనీకి ధారాదత్తం కానున్నాయని పేర్కొన్నారు. చేవూరు, చెన్నపాలయం, కరేడు, రావూరు చెరువులకు కనిగిరి, సంగం, సోమశిల రిజర్వాయర్‌ల నుంచి రోజూ వచ్చే 115 మిలియన్ల లీటర్ల నీటిని, దగ్గరలోనే ఉన్న ఖనిజ వనరులను కూడా సదరు కంపెనీకి రాయితీలతో సహా సమర్పించడం దారుణమైన దోపిడీ అని పేర్కొన్నారు. అమెరికాలో వాక్కెర్ కంపెనీ పది గిగావాట్ల సోలార్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్టును టెన్నెసీ రాష్ట్రం చార్లిస్టన్‌లో కేవలం 550 ఎకరాల్లో ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక్కడైతే కేవలం 1600 ఎకరాలు సరిపోతుందని, అది కూడా పంటల పండే సారవంతమైన భూములు కాకుండా ప్రత్యామ్నాయ భూముల్లో ఏర్పాటు చేయాలని కోరారు.

గాజాలోకి విదేశీ మీడియాను అనుమతించాలి : ఫ్రాన్స్

పారిస్ : దిగ్బంధించబడిన గాజా ప్రాంతంలోకి విదేశీ మీడియాను అనుమతించాల్సిందిగా ఫ్రాన్స్ మంగళవారం ఇజ్రాయిల్‌ను కోరింది. 21నెలలుగా సాగుతున్న యుద్ధం నేపథ్యంలో గాజా దుర్భిక్షం ముంగిట వుందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్ నోయల్ బారట్ ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. గాజాలో ఏం జరుగుతోందో తెలుసుకోవడానికి ఇండిపెండెంట్ ప్రెస్‌ను అనుమతించాలని అన్నారు. గాజాలో పనిచేస్తున్న ఫ్రీలాన్స్ పాలస్తీనా జర్నలిస్టుల ప్రాణాలు ప్రమాదంలో వున్నాయని, వారిని, వారి కుటుంబాలను తక్షణమే గాజా వదిలి వెళ్లేందుకు అనుమతించాలని ఆయన ఫ్రాన్స్ ఇంటర్ రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కోరారు.

'నెల్లూరు కుబేర'లో బ్యాంకు సిబ్బంది హస్తం?

(మొదటిపేజీ తరువాయి)

పాల్పడినట్లు పోలీసులు ఇప్పటికే గుర్తించినట్లు సమాచారం. దీనికోసం ఆయన ఒక ప్రయివేటు బ్యాంకింగ్ వ్యవస్థనే ఏర్పాటు చేసుకున్నారు. నెల్లూరు నగరంలోని వనంతోపు సెంటర్, బొల్లినేని ఆసుపత్రి సమీపంలో కార్యాలయాలు ప్రారంభించారు. ఇక్కడ సిబ్బందిని నియమించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆర్థిక అవసరాలున్న వ్యక్తులు, అమాయకులను గుర్తించడానికి ఆయా ప్రాంతాల్లో ఏజెంట్లను నియమించారు. ఈ ఏజెంట్ల నెట్‌వర్క్ నెల్లూరు జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాలో ఉన్నట్లు భావిస్తున్నారు.

వెలుగులోకి మరికొందరు బాధితులు

నగరంలోని వనంతోపు సెంటర్‌లో ఇంటింట పాచిపనిచేసుకునే చెంబేటి లక్ష్మీ నిరక్షరాస్యులు. ఆమెను తమ ఆఫీసుకు తీసుకువెళ్లి ఆధార్ కార్డు ఇచ్చారు. ఆమె చేత ఇంగ్లీష్‌లో సంతకం పెట్టించారు. తరువాత రూ. 20 లక్షలు డ్రా చేసుకున్నారు. ఒక్క రూపాయి ఆమెకు ఇవ్వలేదు. భక్తవత్సల నగర్‌కు చెందిన సుమతి వీరి వద్దకు వచ్చి రూ. 5 లక్షలు బ్యాంక్ అప్పు అడిగారు. ఆమె వద్ద సంతకాలు, ఆధార్, బ్యాంక్ బుక్స్ తీసుకొని రూ. 5 లక్షలు అప్పుగా ఇచ్చారు. వడ్డీ, అసలు కలిపి ప్రతినెలా వసూళ్ల చేశారు. ఆమె రికార్డులు యాక్సెస్ బ్యాంక్‌లో పెట్టి రూ. 15 లక్షలు కొట్టేశారు.. కిసాన్ నగర్‌కు చెందిన సిహెచ్ శ్రీనివాసులు ప్రింటింగ్ ప్రెస్ నడుపుకుంటున్నారు. ఆయన భార్య హైమవతి పేరుతో వారిని అప్పు అడిగారు. రికార్డులన్నీ తీసుకొని రూ. 3 లక్షలు బ్యాంక్ నుంచి ఇస్తున్నామని చెప్పారు. ఆ రికార్డు బ్యాంక్‌లో పెట్టి రూ. 9.60లక్షలు తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు కోకొల్లలుగా బయట కొస్తున్నాయి..

జీవన సౌరభం

తన మీద పడే రాళ్లకు భయపడి పారిపోయేవాడు పిరికివాడు. ఆ రాళ్లను తప్పించుకుని ఎదురు తిరిగేవాడు ధైర్యవంతుడు. ఆ రాళ్లతోనే కోటను కట్టుకునేవాడు మేధావి.

మీ కోసం

వాటర్ బాటిళ్ల మూతలు వదులుగా మారి నీళ్లు కారిపోతుంటే బాటిల్‌కి రబ్బరు బ్యాండ్లు తొడిగితే మూత బిగుసుకుంటుంది.

తరగని సిరులు

విమానం రాకెట్లు చూడగా,
కనిపించు ఒక్క మాదిరిగా
విమానం కంటె దూసుకొని పోవు
రాకెట్ల వేగము గమనించు

కాన్వెంట్ల చదివే బాలల రూపం
ప్రభుత్వ బడులలో పిల్లల వేషం
యెటులున్ననేమి బయటి ఆకారం
శ్రమించిన చదువే విద్యకు మూలం

నలుపు కాకి అరుపు వింటే జనం
కోపంగ కసరి కొడతారు నిజం
కోకిల గొంతు ప్రీతిగా వింటారు,
రంగులో లేదు మాటల కలదు

మంచి మాటలే పెట్టని కోటలు
బంగారు బాటలే మేటి పనులు

సరి మిత్రులతో ఆటలు చదువులు
పసిడి భవితకు తరగని సిరులు!

– డా.బెహరా ఉమామహేశ్వరరావు,
92900 61336.

లెక్క తేల్చండి



పిల్లలూ, ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని అంకెలుగా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా మీరు జవాబు రాబట్టండి.

జవాబు : 150

నేను గీసిన బొమ్మ



జి. నవనీత్
3వ, తరగతి,
వివేకనంద హైస్కూలు,
మైలవరం,
ఎన్‌టిఆర్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వర్షాకాలంలో దంత సంరక్షణ కీలకం

మనం ఆరోగ్యంగా ఉన్నామా? లేదా అనారోగ్యంతో ఉన్నామా? అనేది మన దంతాల ఆరోగ్యాన్ని బట్టి చెప్పేయొచ్చు. శరీరం మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన దంత సంరక్షణ కూడా అవసరం. నోటి పరిశుభ్రత పాటించకపోతే దంత క్షయం, చిగుళ్ల వ్యాధులు వస్తాయి. దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా ఎక్కువ పోషకాలు ఉండే ఆహారాన్ని తినాలి. కొన్ని సాధారణ అలవాట్లు, దంతవైద్యుల సూచనలు పాటించటం ద్వారా చిగుళ్ళు, దంతాల ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపర్చుకోవచ్చు.

ప్రస్తుత వర్షాకాలంలో మన శరీరం ఒక రకమైన ఆహ్లాదానికి గురౌతూ ఉంటుంది. తొలకరి చినుకులు, మట్టి వాసనలు శరీరానికి హాయి నిస్తాయి. వీటిని ఆస్వాదించే లోపుగానే వ్యాధులు కూడా చుట్టుముట్టేస్తుంటాయి. వీటిలో ముఖ్యంగా నోటికి, చిగుళ్ళు, దంతాలకు సంబంధించిన వ్యాధులు మరీ ఎక్కువగా మనల్ని బాధిస్తుంటాయి. వాతావరణంలోని అధిక తేమ, చల్లదనం, తరచూ నోటి సమస్యలకు దారితీస్తుంటాయి. వీటిని విస్మరిస్తే పూర్తి శరీర ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో వచ్చే దంత ఆరోగ్య సమస్యలు– వాటికి పరిష్కార మార్గాలు గురించి తెలుసుకుందాం..

సాధారణ సమస్యలివే...

వాతావరణంలో తేమ కారణంగా బ్యాక్టీరియా, ఫంగై మన నోట్లో అధికంగా పెరిగే అవకాశం ఉంది. చిగుళ్ళు, పంటి ఎముక సమస్యలు పెరిగే అవకాశం ఉంది. ఈ క్రిములు చిగుళ్ల వాపు, చిగుళ్ల నుంచి రక్తస్రావం వంటి సమస్యలు, పళ్లు శుభ్రం చేసుకునే సమయంలో తరచూ గమనించొచ్చు. వీటిని అశ్రద్ధ చేస్తే చిగుళ్ల క్రింది భాగానికి వ్యాపించి పంటి ఎముకను బలహీనపర్చి పన్ను పటుత్వాన్ని క్షీణింప జేసే అవకాశం ఉంది.

చిగుళ్ల వ్యాధులు : వాతావరణంలో తేమ కారణంగా నోట్లో బ్యాక్టీరియా అధికంగా వృద్ధి చెందుతాయి. ఆ క్రిములు చిగుళ్ల నుంచి లోపలి భాగాలకు తేలికగా వ్యాపిస్తాయి. అదే సమయంలో పంటిపై ఈ క్రిములు శాశ్వత నివాసం ఏర్పర్చుకునే ప్రయత్నం చేస్తాయి. ఇవి గణనీయంగా పెరిగితే ఒక్కోసారి తొలగించటం కష్టతరంగా మారుతుంది. ఈ సమస్య నివారించడానికి పళ్ల మధ్యలో (రెండు పళ్ల మధ్యలో) శుభ్రం చేసుకో వటానికి డెంటల్ ఫ్లాస్‌ను వినియోగించాలి. తద్వారా బ్రష్ చేయలేని ప్రాంతాల్లో కూడా శుభ్రం చేసు కోవచ్చు. అవసరమైతే మౌత్‌వాష్‌ను వాడాల్సి రావొచ్చు.

నోటి దుర్వాసన : ఈ కాలంలో వచ్చే మరో సమస్య. నోరు ఎండిపోవడం, లాలాజలం ఉత్పత్తి తగ్గిపోవటం, నీరు తాగడం (వాతావరణ ప్రభావం వల్ల) తగ్గడం వల్ల, పళ్లలో ఆహార పదార్థాలు ఇరుక్కుపోయి అక్కడే ఉండిపోవటం వల్ల నోటి దుర్వాసన సమస్య మొదలవుతుంది. కాఫీ, టీ మొదలైన పానీయాలు తాగటం పెరగటం వల్ల నోరు ఎండిపోయి నోటి దుర్వాసన ఎక్కువవుతూ ఉంటుంది. తీపి, కారపు పదార్థాలు తిన్నప్పుడు ఈ సమస్యలు ఎక్కువగా వస్తాయి. ఆహారంలో మసాలాలు, ఘాటుగా ఉండే పదార్థాలు, ధూమ పానం, కాఫీ వంటి పానీయాలు తగ్గిస్తే కొంతమేర ఫలితం ఉంటుంది.

పళ్ల తీపులు (జివ్వుమని లాగడం) : ఈ కాలంలోనే పళ్లు జివ్వుమని లాగడం ఎక్కువగా గమనిస్తుంటాం. బయట వాతావరణం చల్లగా మారటం, ఇళ్లలో వాతావరణం వేడిగానే ఉండటం వల్ల మననోటిలోని పళ్ళు కూడా విస్తరణ–సంకోచానికి గురై తద్వారా జివ్వుమని లాగుతాయి. వేడి, శీతల పానీయాలు తీసుకున్నప్పుడు కూడా గమనించొచ్చు. పంటి పొర ఎనామిల్ దెబ్బతినటం వల్ల రెండో పొర డెంటిన్ పొర బయటపడుతుంది.

ఈ జాగ్రత్తలు మేలు

- రోజుకు రెండుసార్లు పళ్లు, నాలుకను శుభ్రం చేసుకోవాలి
- తగిన మోతాదులో రక్షిత మంచినీటిని తాగాలి
- అతి వేడి, అతి శీతల పానీయాలు ఆపేయాలి
- తీపి, పులుపు పదార్థాలను మితంగా తీసుకోవాలి.
- వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోవాలి.
- తాజా పండ్లు, మంచి ఆహారాన్ని తినాలి
- నెలకొకసారైనా దంత పరీక్షలు చేయించాలి.

ఈ డెంటిన్ పొర ఉష్ణోగ్రత మార్పులకు అను గుణంగా మార్పు చెందుతుంది. పంటి లోపలి నరాలు ఈ మార్పులకు స్పందించి జివ్వుమనే ఒక షాక్ వంటి పరిస్థితికి మన పళ్లను గురి చేస్తాయి.అల్ట్రా సాఫ్ట్ బ్రష్‌తో పళ్లను శుభ్రం చేయటం, ఫ్లోరైడ్ వార్నిష్, లేజర్ డీ సెన్సిటైజేషన్ వంటి పద్ధతుల ద్వారా ఈ సమస్యను అరికట్టొచ్చు.

పిప్పిపళ్లు : అధికంగా తీపి, వేయించిన పదార్థాలు తినటంతో పిప్పిపళ్లు తయారయ్యే ప్రమాదముంది. నోట్లో హానికారకమైన క్రిములు వృద్ధి చెందుతాయి. అవి పంటిపై యాసిడ్ దాడిచేసి గట్టి దనాన్ని తగ్గిస్తాయి. తద్వారా పన్ను మెత్తపడి పిప్పిగా మారుతుంది. తీయగా, జిగురుగా ఉండే ఆహార పదార్థాలను తినటం తగ్గించాలి. తీపి తిన్న తర్వాత పళ్లను శుభ్రం చేసుకోవాలి. టూత్‌పేస్ట్‌లో ఫ్లోరైడ్ ఉండే విధంగా జాగ్రత్త పడాలి.

నోట్లో అల్సర్లు : సరైన పోషణ లేమి, ఒత్తిడి, తరచూ జలుబు, ఫ్లూ మొదలైన వ్యాధులు బారిన పడటంతో మనలో వ్యాధి నిరోధక శక్తి క్షీణించి నోట్లో పలు రకాల అల్సర్లు వస్తుంటాయి. వీటివల్ల ఆహారం తీసుకోవటం కూడా ఇబ్బందికరంగా ఉంటుంది. వీటికి కారణమేమంటే వ్యాధి నిరోధక శక్తి, శరీరంలోని నీటిశాతం తగ్గటం, అధికంగా పులుపు వస్తువులు తినడం, తగిన వేడి పానీయాలను తాగటం వల్ల నోట్లో అల్సర్లు ముదురుతాయి. వీటి నివారణకు మంచి పోషక విలువలున్న ఆహారాలైన విటమిన్ సి, బి 12లను తీసుకోవాలి. తగిన మోతాదులో నీరు తాగాలి. అధికంగా కారం, పులుపు వస్తువులు తీసుకోకూడదు. దంత వైద్య పరీక్షలు చేయించుకుని వాటికి తగిన మందులు వాడాలి

కలుషిత నీటితో ఇన్ఫెక్షన్లు : తాగేనీరు కలుషితమైతే అనేక రకాల క్రిములు నోటి ద్వారా శరీరంలోకి ప్రవేశించి అనేక రకాలైన వ్యాధులకు గురిచేస్తాయి. ఈ క్రిములతో చిగుళ్ల సమస్యలు అధికంగా వస్తాయి.

ఫంగల్ ఇన్ఫెక్షన్లు : తేమశాతం అధికమవ్వటం వల్ల నోట్లో క్యాండియాసిస్ అనే ఫంగల్ ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉంది. ఇది వ్యాధి నిరోధక శక్తి క్షీణించిన వారిలో అధికంగా కనిపిస్తుంటుంది. నోట్లో తెల్లని మచ్చలు, పొక్కులు కన్పిస్తాయి. దీనివల్ల నోరు మంట, నొప్పి, మింగడం కష్టంగా మారటం వంటి లక్షణాలుంటాయి. రోజుకు రెండుసార్లు పళ్లను శుభ్రం చేసుకోవటం, నోట్లో ఎవ్వరికైనా పళ్ల సెట్టు ఉంటే వాటిని రాత్రి వేళల్లో తీసేసి ఉదయం శుభ్రపర్చుకుని మళ్లీ ధరించటం ద్వారా మెరుగైన ఫలితాలు పొందొచ్చు.

పళ్లపై మచ్చలు, మరకలు : రోజుకు పలుమార్లు టీ, కాఫీ, ఇతర పానీయాలు సేవించే వారి పళ్లు అందవిహీనంగా తయారవుతాయి. పళ్లు పచ్చ, గోధుమరంగులో మారిపోతుంటాయి. ఈ టీ, కాఫీ, ఇతర పానీయాల్లో టానిన్లు అనేక రకమైన పిగ్మెంట్లు ఉండటంతో అవి మన పంటి పై పొరకు అతుక్కుపోయి మరకలుగా కనిపిస్తాయి. క్రమంగా అవి గట్టిపడి తొలగించటానికి కష్టంగా తయారవు తాయి. కాఫీ, టీ ఇతర పానీయాల వాడకాన్ని తగ్గించాలి. సేవించిన వెంటనే నోటిని పుక్కిలించాలి. రోజుకు రెండుసార్లు శుభ్రం చేసుకోవాలి. పళ్లు తెల్లబడే టూత్‌పేస్టులు వాడాలి.

– డాక్టర్ దుర్గా క్షితీష్ కొత్తూరు, ఎండిఎస్,

లలిత స్మైల్ క్లినిక్,
పెరియోడాంటిస్ట్
ఇంప్లాంటాలజిస్ట్,
ఓరో ఫేషియల్ పెయిన్ స్పెషలిస్ట్,
విజయవాడ.

సినిమా కంటే రాజకీయాలకే ప్రాధాన్యత

జనసేనను క్షేత్రస్థాయిలో పటిష్టం చేస్తా
డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

సినిమానా? రాజకీయాలా? అంటే తన ప్రాధాన్యత రాజకీయాలకే అని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తెలిపారు. కూటమి ఎమ్మెల్యేలు కోరితే స్పెషల్ షో వేస్తామని, హరిహర వీరమల్లుకు రెమ్యునరేషన్ తీసుకోలేదన్నారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో హరిహర వీరమల్లుకు ప్రమోషన్‌లో భాగంగా మంగళవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఈ సినిమా హిట్ అయితేనే రెమ్యునరేషన్ తీసుకుంటానన్నారు. ఈ సినిమాలో తనది ఔరంగజేబు అరాచకాలను ఎదిరించే పాత్ర అని, కోహినూరు వజ్రం చుట్టూ ఈ సినిమా కథ నడుస్తుందన్నారు. సినిమాలో రాజకీయ అంశాలు లేవని, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని పేర్కొన్నారు. ఒక సినిమా పూర్తి చేయాలంటే అందరినీ మెప్పించడానికి ఒక చిన్నపాటి యుద్ధమే చేయాలని, నిర్మాత ఒక సినిమా పూర్తి చేయడానికి ఎన్ని ఇబ్బందులు పడతారో తనకు తెలుసన్నారు. సినిమా మంచిగా ఉంటే ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఎవరూ ఆపలేరని గతంలో బీమ్లానాయక్ సినిమాతో ఇది రుజువైందన్నారు. తన సినిమా అయినప్పటికీ టిక్కెట్ రేట్ల అంశానికి సంబంధించిన ఫైల్‌ను సిఎం వద్దకు పంపానన్నారు. మంచి కథ వస్తే నిర్మాతగా వ్యవహరిస్తానన్నారు. మీడియాతో వన్‌టువన్‌లో పలు ఛానెల్స్‌తో ఆయన విడివిడిగా మాట్లాడుతూ.. నాగబాబుకు మంత్రి పదవిపై ఇప్పటి వరకు చర్చ జరగలేదని, దానిపై సిఎం చంద్రబాబు నిర్ణయం తీసుకుంటారని, ఈ విషయంపై తానే ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. జనసేనను క్షేత్రస్థాయిలో పటిష్టం చేసి ఆగస్టు తర్వాత పదవుల విస్తరణ అనే దానిపై తుది నిర్ణయం తీసుకుంటానన్నారు. రాజధాని అమరావతి రెండో విడత భూ సమీకరణపై తన నిర్ణయాన్ని సిఎం చంద్రబాబుకు ఇప్పటికే చెప్పానని, తన నిర్ణయంతో ఆయన కూడా ఏకీభవించారన్నారు. రైతులను ఒప్పించిన తర్వాతే భూ సమీకరణ ఉంటుందన్నారు.

'ఉస్తాద్ భగత్ సింగ్' శ్లోక

హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తున్నారు. మరో కథానాయికగా రాశీ ఖన్నా ఎంపికైనట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమాలో శ్లోక అనే పాత్రలో రాశీ కనిపించబోతున్నారు. ఈ సందర్భంగా రాశీ ఫొటోను చిత్రయూనిట్ షేర్ చేసింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

త్వరలో 'చౌదరి గారి అమ్మాయి' షూటింగ్

సరికొత్త కథతో 'చౌదరి గారి అమ్మాయి' సినిమాను తెరకెక్కిస్తున్నామనీ, త్వరలోనే షూటింగ్ కూడా ప్రారంభిస్తామని దర్శకుడు సిద్ధు వర్మ కాకాని తెలిపారు. గతంలో తాను తీసిన 'ఓ దేవద' సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుందన్నారు. గత 12 సంవత్సరాలుగా షార్ట్ ఫిలిమ్స్ రంగంలో అనేక ప్రయోగాలు చేశానన్నారు. తన దర్శకత్వంలో వచ్చిన 50 షార్ట్‌ఫిలిమ్స్ మంచి ప్రేక్షకాదరణ పొందాయన్నారు. సమాజానికి మంచి సందేశాన్ని అందించే కథతో 'చౌదరి గారి అమ్మాయి' సినిమాను తెరకెక్కించబోతున్నామన్నారు.

'దక్ష'లో మోహన్‌బాబు ఫస్ట్‌లుక్ విడుదల

తెలుగు సినిమా సీనియర్ నటుడు మంచు మోహన్‌బాబు 'దక్ష' అనే కొత్త సినిమాలో నటించబోతున్నారు. మంగళవారంనాడు ఆయన పుట్టిన రోజు కావడంతో ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాన్ని నిర్మాత మంచు లక్ష్మి వెల్లడించారు. మెడికల్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా సాగే ఈ సినిమాలో మోహన్‌బాబు ప్రత్యేక పాత్రలో నటించబోతున్నారు. వంశీ కృష్ణ మల్లా దర్శకత్వం వహిస్తున్నారు. మంచు ఎంటర్‌టైన్మెంట్, శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ బ్యానర్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి మోహన్‌బాబు, మంచు లక్ష్మీ ప్రసన్న నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో మంచు లక్ష్మీ ప్రసన్న, మార్కో స్టార్ సిద్ధిక్, సముద్రఖని, విశ్వంత్, చిత్రా శుక్లా, మహేష్, వీరేన్ తంబిదొరై ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఈ వేసవి కానుకగా థియేటర్లలో విడుదల కానుంది.

టాక్‌షో విత్ 'కాజోల్ అండ్ ట్వింకిల్'..

బాలీవుడ్ నటి కాజోల్ తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో తానొక న్యూ టాక్ షోను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇది అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇందులో కాజోల్‌తో పాటు మరో బాలీవుడ్ నటి ట్వింకిల్ ఖన్నా కూడా భాగం కాబోతున్నారు. వీరిద్దరు హోస్ట్ చేస్తున్న ఈ న్యూ టాక్ షో 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' అనే పేరుతో రాబోతోంది. 'మన దగ్గరి టీ ఉంది. దానిని మిస్ చేసుకోవడం చాలా కష్టం. 'టూమచ్ ఆన్ ప్రైమ్' త్వరలో వస్తుంది' అంటూ కాజోల్ సోషల్ మీడియాలో ఓ పోస్టర్ రిలీజ్ చేయగా.. అందులో కాజోల్ అండ్ ట్వింకిల్ ఖన్నా కనిపిస్తున్నారు.

25న 'అవతార్ 3' ట్రైలర్

అవతార్ 3 మూవీ ఈ ఏడాది డిసెంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజా సమాచారం ప్రకారం, ఈ శుక్రవారం హాలీవుడ్ చిత్రం 'మార్వెల్ ఫెంటాస్టిక్ ఫోర్' ప్రదర్శిస్తున్న థియేటర్లలో ఈ ట్రైలర్ ప్రదర్శించనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. జేమ్స్ కెమెరూన్ దర్శకత్వంలో మొదటి అవతార్‌లో 'భూమి', రెండో భాగంలో 'నీరు' (వాటర్) నేపథ్యంలో తెరకెక్కించగా, ఇప్పుడు మూడో పార్ట్‌లో 'నిప్పు' (ఫైర్) నేపథ్యంలో కథ సాగనుందని తెలుస్తోంది. డిసెంబర్ 19న అవతార్ 3 రిలీజ్ కానుంది.

హడలెత్తించిన హర్మన్

శతకంతో మెరిసిన కెప్టెన్
క్రాంతి గాడ్‌కు ఆరు వికెట్లు
చివరి వన్డేలో ఇంగ్లండ్‌పై 13 పరుగుల తేడాతో గెలుపు
వన్డే సిరీస్ 2–1తో టీమిండియా కైవసం

ఛెస్టర్–లీ–స్ట్రీట్: నిర్ణయాత్మక వన్డేలో భారత మహిళలజట్టు సమిష్టిగా రాణించి ఇంగ్లండ్‌ను చిత్తుచేసింది. మంగళవారం జరిగిన మూడో, చివరి వన్డేలో హర్మన్‌ప్రీత్ సేన 13 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత కెప్టెన్ హర్మన్ ప్రీత్ సెంచరీకి తోడు, రోడ్రిగ్స్ అర్ధసెంచరీతో రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 318పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. అనంతరం ఇంగ్లండ్‌ను 49.5 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌట్ చేసి విజయం సాధించింది. పేసర్ క్రాంతి గాడ్(6/52) బెస్ట్ బౌలింగ్‌తో రాణించగా.. ఇంగ్లండ్ జట్టు కెప్టెన్ స్కీవర్ బ్రంట్(98) తృటిలో సెంచరీని మిస్ చేసుకుంది. మూడో వన్డేలో నెగ్గిన భారత్ వన్డే సిరీస్‌ను 2–1తో చేజిక్కించుకుంది. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా టి20 సిరీస్‌ను 3–2, వన్డే సిరీస్‌ను చేజిక్కించుకొని హర్మన్‌ప్రీత్ సేన రికార్డు పుటల్లోకెక్కింది.

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ ఆకాశమే హద్దుగా చెలరేగింది. కేవలం 82బంతుల్లోనే శతకంతో మెరిసింది. మరోవైపు జెమీమా రోడ్రిగ్స్(50) అర్ధసెంచరీకి తోడు మంధాన(45), రీచా(38నాటౌట్) రాణించడంతో భారతజట్టు నిర్ణీత 50 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 318పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. హర్మన్ కేవలం 82 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, భారత్ తరఫున వన్డేల్లో రెండో వేగవంతమైన సెంచరీని నమోదు చేసింది. ఓవరాల్‌గా 84 బంతులు ఎదుర్కొన్న హర్మన్ 14 ఫోర్ల సాయంతో 102 పరుగులు చేసి ఔటైంది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారత బ్యాటర్ల ధాటికి ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ బౌలర్లు బెంబేలెత్తిపోయారు. సోఫీ ఎక్లెస్టోన్ మినహా మిగతా బౌలర్లంతా ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. టీమిండియా ఓపెనర్లు ప్రతికా రావల్(26), మంధాన(45) కలిసి తొలి వికెట్‌కు 64పరుగులు జతచేశారు. ఆ తర్వాత హర్లీన్(45) కూడా రాణించడంతో భారతజట్టు స్కోర్‌బోర్డు పరుగెత్తింది. క్రీజ్‌లోకి దిగిన ప్రతి బ్యాటర్ ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. రీచా(38నాటౌట్; 18బంతుల్లో 3ఫోర్లు, 2 సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగింది. దీంతో భారతజట్టు భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ బెల్, ఫిలెర్, డీన్, ఎక్లేస్టోన్, స్మిత్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హర్మన్‌ప్రీత్ కౌర్, సిరీస్ క్రాంతి గాడ్‌కు దక్కాయి.

తక్కువ బంతుల్లో సెంచరీ కొట్టిన ప్లేయర్లు..

- **70 : స్మృతి మంధన (ఐర్లాండ్‌పై, రాజ్‌కోట్ 2025)**
- **82 : హర్మన్‌ప్రీత్ కౌర్ (ఇంగ్లాండ్‌పై, చెస్టర్–లీ–స్ట్రీట్ 2025)**
- **85 : హర్మన్‌ప్రీత్ కౌర్ (దక్షిణాఫ్రికాపై, బెంగళూరు 2024)**
- **89 : జెమిమా రోడ్రిగ్స్ (దక్షిణాఫ్రికాపై, కొలంబో 2025)**

బ్యాటర్లపైనే భారం

నేటినుంచి ఇంగ్లండ్‌తో నాల్గో టెస్ట్
మ. 3.30గం॥ల నుంచి

మాంచెస్టర్: ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత పురుషుల జట్టు గెలుపే లక్ష్యంగా నాల్గో టెస్టుకు సిద్ధమైంది. ఒకవైపు ఆటగాళ్లు గాయాల బారిన పడుతున్నా.. ఏమాత్రం చెక్కుచెదరని విశ్వాసంతో నెట్ ప్రాక్టీస్ బ్యాటర్లు కఠోర శ్రమతో ఈ టెస్ట్‌కు సన్నద్ధమయ్యారు. నితీశ్‌కుమార్ రెడ్డి, అర్ష్‌దీప్, రిషబ్ పంత్ గాయాల బారిన పడడంతో బ్యాటర్లపైనే ఆశలు పెట్టుకుంది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా బుధవారం నుంచి నాల్గో టెస్ట్ ప్రారంభం కానుంది. శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, జైస్వాల్ టాప్ ఫామ్‌లో ఉండడం.. రిషబ్ పంత్ ఫిట్‌నెస్‌పై ఎలాంటి ప్రకటన వెలువడకున్నా.. జడేజా మూడో టెస్ట్‌లో అద్భుతంగా రాణించాడు. ఈ క్రమంలో బౌలింగ్ విభాగం కంటే బ్యాటింగ్ విభాగం పటిష్టంగా ఉంది.

బషీర్ స్థానంలో డాసన్‌కు చోటు

ఈ మ్యాచ్ కోసం ఇంగ్లండ్ తమ జట్టులో ఒక మార్పును ప్రకటించింది. గాయం కారణంగా షోయబ్ బషీర్ ఈ సిరీస్‌కు దూరమవడంతో, హాంప్‌షైర్ స్పిన్నర్ లియామ్ డాసన్ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. లియామ్ డాసన్ చివరిసారిగా 2017 జులైలో సౌతాఫ్రికాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆడాడు. ఇప్పుడు, దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత, అతను మళ్లీ టెస్ట్ జట్టులో అడుగుపెడుతున్నాడు. ఇంగ్లండ్ బౌలింగ్ లైనప్‌లో జోఫ్రా ఆర్చర్, క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్సె, లియామ్ డాసన్, కెప్టెన్ బెన్ స్టోక్స్ ఉన్నారు. అట్కిన్సన్‌కు ఈ మ్యాచ్‌లో చోటు దక్కలేదు. డాసన్ స్పిన్ బౌలింగ్‌తో భారత బ్యాట్స్‌మెన్‌లను కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ 2–1తో ఆధిక్యంలో ఉంది. మూడో టెస్ట్‌లో 22 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించిన ఇంగ్లండ్, ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. ఇక భారత్ ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేయాలని చూస్తోంది.

జట్లు(అంచనా)..

ఇండియా: గిల్(కెప్టెన్), జైస్వాల్, కెఎల్ రాహుల్, కరణ్ నాయర్, జడేజా, సుందర్, పంత్/జురెల్(వికెట్ కీపర్లు), బుమ్రా, సిరాజ్, కుల్దీప్, సాయి సుదర్శన్.

ఇంగ్లండ్: బెన్ స్టోక్స్(కెప్టెన్), క్రాలే, డకెట్, స్మిత్(వికెట్ కీపర్), పోప్, బ్రూక్, రూట్, కర్సే, ఆర్చర్, వోక్స్, డాసన్.

రెండోరౌండ్‌కు ప్రణయ్

- చైనా ఓపెన్

హాంగ్జౌ: చైనా ఓపెన్ సూపర్–1000 బ్యాడ్మింటన్ టోర్నీలో హెచ్‌ఎస్ ప్రణయ్ అద్భుతంగా రాణించాడు. ఏకంగా ఐదు మ్యాచ్ పాయింట్లను ఎదుర్కొంటూ మరీ విజయాన్ని నమోదు చేసుకొని రెండోరౌండ్‌కు చేరాడు. మంగళవారం నుంచి ప్రారంభమైన చైనా ఓపెన్‌లో భారత షట్లర్లకు మిశ్రమ ఫలితాలు దక్కాయి. హెచ్‌ఎస్ ప్రణయ్ రెండోరౌండ్‌కు చేరగా.. లక్ష్యసేన్ తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 35వ స్థానంలో ఉన్న ప్రణయ్ తొలిరౌండ్‌లో 8–21, 21–16, 23–21తో 18వ ర్యాంకర్ వాటాంబేను చిత్తుచేశాడు. ముఖ్యంగా మూడో గేమ్‌లో 19–20తో వెనుకబడ్డ లక్ష్యసేన్ ఆ సెట్‌ను 23–21తో మ్యాచ్‌ను గెలిచిన తీరు వర్ణనాతీతం. ఇక లక్ష్యసేన్ 21–14, 22–24, 11–21తో చైనాకు చెందిన 5వ సీడ్ లి–షి–ఫెంగ్ చేతిలో ఓటమిపాలయ్యాడు. ఇక మహిళల సింగిల్స్‌లో అనుపమ ఉపాధ్యాయ హోరాహోరీ పోరులో ఓటమిపాలైంది. తొలిరౌండ్‌లో అనుపమ 23–21, 11–21, 10–21తో చైనీస్ తైపీకి చెందిన లిన్–హింగ్–టి చేతిలో, మిక్స్‌డ్ డబుల్స్‌లో సూర్య–ప్రముథేశ్, రోహన్ కపూర్–గద్దె రిత్విక జంటలో తొలిరౌండ్‌లోనే ఓటమిపాలయ్యాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68